ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 55 పేజీలు: 8+16 వెల: 6.50



ఖలిస్థాన్ వాదులనుంచి ఆప్‌కు 100 కోట్లపైగా నిధులు 3లో

బిజెపిలో చేరిన గాలి జనార్దన్‌రెడ్డి 5లో


# రుసరుసలు.. విసవిసలు

టిక్కెట్ల పంపిణీ చివరిదశకు చేరుతున్న వేళ.. కాంగ్రెస్, బిజెపిలో అసమ్మతి స్వరాలు అధికమయ్యాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన కొత్తవారికి టిక్కెట్లు వెంటనే ఇస్తూ, అనేక యేళ్లుగా పార్టీ జెండా మోస్తున్న తమకు మొండి చేయి చూపిస్తున్నారని రెండు పార్టీలలోని సీనియర్లు ఆరోపిస్తున్నారు. అసంతృప్తిని తగ్గించేందుకు అధిష్ఠాన వర్గాలు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి.

## కాంగ్రెస్‌లో కొత్తవారు నలుగురు

### పదేళ్లుగా పార్టీ జెండా మోసినా టిక్కెట్టివ్వలేదంటూ సీనియర్ల నిరసనలు

### తమకు అన్యాయం జరిగిందంటూ ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీలో పెరుగుతున్న అసంతృప్తి స్వరంను క్రమశిక్షణ అస్త్రంలో కట్టడి చేయడానికి టిపిసిసి సమాయత్తమైంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిన 111 రోజులలోనే అసంతృప్తిరాగం వినపడుతోంది. లోక్‌సభ ఎన్నికలలో ఇతరపార్టీల నుంచి వస్తున్నవారికి ఎర్రతివాచి పరిచి టికెట్లు ఇవ్వడంతో ప్రతికూలపరిస్థితిని అదిగమించి గత

>>2




## బిజెపిలో కొత్తవారు 9 మంది

### మండిపడుతున్న సీనియర్లు

### వలస నేతలకిస్తున్న ప్రాధాన్యం అసలు వారికి లేదంటూ నిరసనలు

**హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:**బిజెపిలో లోకసభటికెట్ల ముసలం మొదలైంది. కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారంటూ సీనియర్ నేతలు మండిపడుతున్నారు. గత కొంత కాలంగా తమకు ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల మొదలు ప్రస్తుత లోకసభ ఎన్నికల వరకు ఇదే తంతు కొనసాగుతుందని వాపోతున్నారు. ఇతర

>>2



# తెరపైకి రవిపాల్

### ఫోన్ ట్యాపింగ్‌లో కీలక పాత్ర

### అతడికి కోట్లలో చెల్లించిన ఎస్ఐబి!

### అత్యాధునిక ట్యాపింగ్ డివైజ్‌ల దిగుమతి

### బిఆర్ఎస్‌కు భారీగా ఎలక్టోరల్ బాండ్లు!

### భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్‌ల కస్టడీ కోసం నేడు పిటిషన్

### ప్రభాకర్‌రావు, రాధాకిషన్, శ్రవణ్‌లకు లుకౌట్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి25:** తెలంగాణలో ట్యాపింగ్ వ్యవహారంలో విస్తుపోయే విషయాలు బయటకు వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ అరాచక పద్దతిలో జరిగిందని తెలుస్తోంది. సామాన్యులనుంచి సెలబ్రేటీ వరకు అందరి ఫోన్లూ ట్యాపింగ్ అయినట్లు సమాచారం. రాష్ట్ర ప్రజల భద్రతను పణంగా పెట్టినట్లు తెలుస్తోంది. ప్రైవేట్ వ్యక్తులే కథ

>>2

# 'పాంచ్ న్యాయ్'తో ఢీ

### కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మోడల్‌తో లోక్‌సభ బరిలోకి కాంగ్రెస్

### బిజెపిని ఎదుర్కొనేందుకు సరికొత్త వ్యూహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి25:** దేశంలో అధికార బిజెపిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ 'పాంచ్ న్యాయ్' గ్యారంటీల ఎజెండాతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగితోంది. మహిళలు,రైతులు, యువత ఓట్లను ఆకట్టుకునేలా ఐదు న్యాయాల మేనిఫెస్టోను ముందుకు తీసుకెళ్తోంది. తాజా రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఇటీవల రెండు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్యారంటీలను ఓటర్లు ఆకర్శితులైనట్లు జాతీయ స్థాయిలో సిడబ్ల్యుసీ సమావేశంలో చర్చకు వచ్చింది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు, తెలంగాణలో ఆరు గ్యారంటీలు ఇవ్వడం ద్వారా ఓటర్లను ఆకట్టుకున్నారని,వాటిని విశ్వసించి కాంగ్రెస్‌కే ఓట్లు వేసి అధికారాన్ని కట్టబెట్టారని అంచనాకు వచ్చింది. తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలను మోడల్‌గా తీసుకుని ఏఐసిసి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ చిదంబరం నేతృత్వంలో మరింత లోతైన అధ్యయనం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజల నాడిని పట్టుకోడానికి 'పాంచ్ న్యాయ్' గ్యారంటీలు దోహదం చేస్తాయని భావించారు. రెండు రాష్ట్రాల్లో విజయవంతమైన గ్యారంటీ హామీలతో దేశమంతటా ఐదు న్యాయాల అజెండాతో కాంగ్రెస్ ఈ ఎన్నికల బరిలోకి దిగింది. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించిన కాంగ్రెస్,ప్రధానంగా మహిళలు,రైతులు,యువత ఓట్లను ఆకట్టుకునేలా ఈ 'పాంచ్ న్యాయ్' గ్యారంటీలను మేనిఫెస్టోలో చేర్చింది. తెలంగాణలో



ఇప్పటికే గ్యారంటీలను అమలులోకి తీసుకురావడం,100 రోజుల ప్రజా పాలనతో ప్రజలు మరింత ఆకట్టుకోవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపై రాష్ట్ర నాయకత్వానికి ధీమా వచ్చింది. అదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ దేశమంతటికీ మేనిఫెస్టోను రూపొందించడం ఈ ఎన్నికల్లో ఆసక్తి రేపుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన మహాలక్ష్మి పథకం మహిళల సాధికారతకు కొత్త బాటలు వేసిందని,మహిళా సంఘాలు ఆర్థిక స్వావలంబనకు కొత్త ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఇంటింటికి ఆర్థికంగా తోడ్పడుతున్నాయని అధిష్ఠానం భావిస్తోంది. ఇదే స్ఫూర్తితో దేశంలోని ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ఏడాదికి రూ.లక్ష కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించే హామీ వారిని విశేషంగా ఆకట్టుకుంటోంది. వాళ్ల కాంగ్రెస్‌కు దగ్గరైతే ఓట్ల రూపంలో లబ్ది చేకూరుతుందని అంచనా వేస్తున్నారు.

రాష్ట్రంలో బీసీల కులగణనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీ కులాల జనాభాకు దశా దిశను నిర్దేశించనుందని పార్టీవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే తరహాలో దేశమంతటా కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రంగా ఎంచుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కుమురం భీం 'జల్ జంగల్ జమీన్'

>>2



సోమవారం తన నివాసంలో మనవడితో హోలీ ఆడుతున్న సిఎం రేవంత్


# 'టెట్' ఫీజు తగ్గింపు!

### నేడు ప్రకటించే అవకాశం

### రేపటి నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) దరఖాస్తు ఫీజును తగ్గించే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. మే 13కు రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలిం గ్ ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం టెట్ ఫీజుపై పునరాలోచన చేస్తు న్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎంవో అధికారులు మంతనాలు జరిపినట్టు సమాచారం. ఫీజును పెద్దమొత్తంలో ఎందుకు పెంచాల్సి వచ్చింది.. ఒకవేళ తగ్గిస్తే ఎంత మేరకు తగ్గించొచ్చు అనే విషయాన్ని కూడా అధికారులను అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లోన కాంగ్రెస్ గెలుపుకి

>>2



# 'హోలీ' విషాదం

### వేర్వేరు ఘటనల్లో 9 మంది మృతి

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త నెట్‌వర్క్:** రంగులతో ఆనందాలు నింపే హోలీ పండుగ కొందరి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తెలంగాణలో వేర్వేరు ప్రాంతాల్లో హోలీ వేడుకల సందర్భంగా 9 మంది మృత్యువాత పడ్డారు. హోలీ వేడుకలను స్నేహితులతో కలిసి ఆడి స్నానానికి చెరువుల వద్దకు వెళ్లి ఈత రాక నీటమునిగి ప్రాణాలు వదిలారు. కొమరంభీమ్ జిల్లాలో వార్ధానదికి వెళ్లిన నలుగురు స్నేహితులు నీటమునిగి చనిపోయారు. కౌటాల మండలం తాటిపల్లిలో హోలీ వేడుకల అనంతరం స్నానానికి వార్ధా నదికి స్నానానికి వెళ్లారు. నీటి లోతు ఎంత ఉందో తెలియక ముందుకు వెళ్లడంతో ఒక్కసారిగా నీటిలో మునిగిపోయారు. ఒడ్డున ఉన్న కొందరు గుర్తించి యువకులు నీట మునిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్లను రప్పించిన పోలీసులు సుమారు నాలుగు గంటల పాటు గాలించిన తరువాత మృతదేహాలు లభ్యం అయ్యాయి. వీరు కౌటాల మండలం నదిమాబాద్ గ్రామానికి చెందిన సంతోష్, ప్రవీణ్, కమలాకర్, సాయిగా గుర్తించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని గోపాల్‌పేట వీధిలో నివాసం ఉంటూ ఏడవ తరగతి చదువుకున్న లక్ష్మి ప్రణతి హోలీ పండగ సందర్భంగా స్నేహితురాళ్లతో రంగులతో ఆడుకుంది. రంగు బాటిళ్లలో నీరునింపుకోవడానికి స్నేహితులతో కలిసి వాటర్ ట్యాంకు వద్దకు వెళ్లింది. అయితే అదే సమయంలో ఒక్కసారిగా వాటర్ ట్యాంకర్ కూలిపోయింది. శిథిలాలు మీద పడటంతో లక్ష్మి

>>2

# లక్షలాది రైతులతో సచివాలయం ముట్టడి



### సాగునీరు లేదు... కరెంట్ ఎప్పుడొస్తుందో తెలీదు

### ఎకరాకు రూ.25వేల ఆర్థిక సాయం చేయాలి

### రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఎండిపోయిన పంటలు

### రైతుల పట్ల రజాకార్ల తరహాలో బ్యాంకర్ల తీరు

### మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి25:** రాష్ట్రంలో పంట నష్టం అంచనా వేసి ప్రతి ఎకరానికి రూ.25వేల చొప్పున ఆర్థిక సాయం చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంటలను కాపాడి, రైతులకు భరసా ఇవ్వాలని ఆయన అన్నారు. సోమవారంనాడు తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లాలో పర్యటన చేసినప్పుడు రైతుల కళ్లలో ఆవేదన... కన్నీళ్లు చూశామని తెలిపారు. సత్తమ్మ అనే మహిళ నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదని, పైగా నాలుగు లక్షల రూపాయల అప్పు అయినట్లుగా ఆమె చెప్పిందని వెల్లడించారు. ఇప్పటి వరకు 180 రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కెసిఆర్ హయాంలో అయితే ఒక్క గంట కూడా ఎండలేదని గుర్తు చేశారు. ఇప్పుడు కనీసం పట్టించుకునే నాథుడే

>>2

## పార్లమెంట్ ఎన్నికలకు కెసిఆర్ కుటుంబం దూరం

### హైదరాబాద్ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థి ఖరారు

17 స్థానాల్లో ఒసి 6, బిసి-6, ఎస్సీ-3, ఎస్టీ-2 టిక్కెట్లు 7లో



సోమవారం థానేలో పోలీసు అధికారులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్న మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే

## మనవడితో సిఎం రేవంత్‌రెడ్డి హోలీ సంబరాలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి25: తెలంగాణలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నా,పెద్దా రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో మనవడు రేయాన్ష్‌తో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. భార్య గీతారెడ్డితో కలిసి మనవడిపై రంగులు చల్లుతూ ఉత్సాహంగా కనిపించారు. తాత ఒళ్లో కూర్చుని రేయాన్ష్ చిరునవ్వులు చిందించాడు. దీనికి సంబంధించిన ఫోటోలను సిఎం రేవంత్ 'ఎక్స్' వేదికగా ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. 'పరిపాలన,రాజకీయం, విజ్ఞప్తులు,పరిష్కారాలు, సమావేశాలు,తీరిక లేని షెడ్యూల్ అన్నింటికీ కొంచెం విరామం... హోలీ నాడు... మనవడితో ఆటవిడుపు' అంటూ రాసుకొచ్చారు.

# రైతులతో సచివాలయం ముట్టడి

>> లేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆందోళనలో ఉన్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారికి ధైర్యం ఇవ్వాలని కెసిఆర్ ఆదేశాలు ఇచ్చారనిపేర్కొన్నారు. ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో పాటు పార్టీ శ్రేణులందరూ పంట పొలాల్లోకి వెళ్లాలని కెసిఆర్ పిలుపునిచ్చారు... గ్రామాల్లో మీ నియోజకవర్గాల్లో పంట నష్టం వివరాలు సేకరించి బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి పంపాలని కోరారు.ఆ వివరాలు క్రోడీకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆర్థిక సాయం అందించే విధంగా ఒత్తిడితేవాలని పార్టీనిర్ణయం తీసుకుందన్నారు. పంటపొలాల్లోకి వెళ్లినప్పుడు రైతులకు అండదండగా ఉంటామని బిఆర్ఎస్ తరఫున ధైర్యాన్ని కల్పించాలని హరీశ్‌రావు సూచించారు. మరోవైపు రైతుబంధు రాకపోవడం, కరెంట్ సరిగ్గా లేక మోటార్లు కాలిపోయిందని కూడా పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఇంకోవైపు వడగండ్ల వానతో తీవ్రమైన పంట నష్టం జరిగిందని తెలిపారు. దాదాపు 20 లక్షల ఎకరాలు పంట నష్టం జరిగినట్లు తెలుస్తోందన్నారు. క్షేత్ర స్థాయిలో అంచనా వేయడానికి, పరిశీలన చేయడానికి కూడా ముఖ్యమంత్రికి,.మంత్రులు సమయమే లేదా? అని ప్రశ్నించారు. జిల్లా అధికారులనైనా పంపించి పరిశీలన చేయించాలని డిమాండ్ చేశారు. పైగా మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు బ్యాంకర్ల వేధింపులు కూడా ఎక్కువయ్యాయన్నారు. సంగారెడ్డి జిల్లాలో రైతులకు బ్యాంకులు నోటీసులు పంపి లోన్ కడతారా? లేదా? అని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే బ్యాంకులు వాళ్ల అప్పుల గురించి నోటీసులు ఇస్తున్నారని, అప్పులు చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. బకాయిలు కట్టకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని, రాజకార్ల తలపించేలా వాళ్లు ప్రవర్తిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారం చేయగానే తొలి సంతకం రుణమాఫీపైనే పెడతామని, అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినా దీనిపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన 4 హామీల్లో ఏ ఒక్క హామీపై కూడా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఇక ఆరు గ్యారంటీలపై కూడా ప్రజలకు నమ్మకం లేదన్నారు. అధికారంలోకి రాగానే హామీలు అమలు చేస్తామని చెప్పి... ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడుగుతారని నిలదీశారు. ముఖ్యమంత్రికి ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవడానికి...వాళ్ల ఇళ్లకు వెళ్లడానికి సమయం ఉందని, కానీ రైతుల సమస్యలను పట్టించుకోవడానికి లేదా? అని ప్రశ్నించారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తోందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కారం చేయకపోతే రాష్ట్రంలోని లక్షలాది రైతులతో కలిసి సచివాలయం ముట్టడి చేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బిజెపిలో కొత్తవారు 9 మంది

>> పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ తమను విస్మరిస్తున్నారని, వారికే టికెట్లు కేటాయిస్తున్నారని అంటున్నారు. సంవత్సరాల తరబడి పార్టీని నమ్ముకుని సేవలు అందిస్తున్నామని, కానీ తమకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వంలో అగ్రనేతలుగానీ, కేంద్రంలో ఉన్న నాయకత్వంలో వారు తమను, తమ సేవలను గుర్తించడం లేదని పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము సంవత్సరాల తరబడి పార్టీలో ఉన్నామని, ఇటీవల చేరిన వారికి టికెట్లు ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే 17 లోక్‌సభ స్థానాలకు గానూ మొత్తం 9 మంది కొత్త వారికే ఇచ్చారని పార్టీ నేతలు అంటున్నారు.

**ఓడిపోతే ఇక్కడే ఉంటారా?**

కాగా ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పార్టీ అధిష్ఠానం టికెట్లు ఇచ్చిందని, తమకు ప్రాధాన్యత ఇవ్వలేదని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొత్తగా వచ్చిన పార్టీలో ఎంత కాలం ఉంటారని ప్రశ్నిస్తున్నారు. గెలిస్తే పార్టీలో ఉంటారు. కానీ ఓడిపోతే పార్టీ వీడటం గ్యారెంటీ అంటున్నారు. తమ మాదిరిగా పార్టీని పట్టుకుని సంవత్సరాల తరబడి ఉండరని అంటున్నారు. గడిచిన కొంత కాలంగా పార్టీలో వలసలు పెరిగాయి. కొంత కాలం ఉంటున్నారు, తరువాత వెళ్లిపోతున్నారు. ఏదిఏమైనా అయితే వస్తున్నారో అదే విధంగా వెళ్లిపోతున్నారు. కానీ తాము మాత్రం ఇక్కడ ఉంటున్నామని అంటున్నారు. తమకు పార్టీ ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని సీనియర్ నేతలు వాపోతున్నారు. తమను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న వారిని గుర్తిస్తే మరింతగా సేవలు అందించి పార్టీకి అంకితం అవుతామని, కొత్తగా వచ్చిన వారికి ఇస్తున్న ప్రాధాన్యతతో తమకు సైతం కొంత మేర ఇవ్వాలని అంటున్నారు.

పార్టీలో కొత్తగా చేరిన వారికి పార్టీలో ఉన్న మధ్య సమన్వయం కోసం జాతీయ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పలువురు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న సంగతి తెలిసిందే. అప్పుడు జాతీయ నేతలు రంగంలోకి దిగి దాదాపుగా సమన్వయ పరిచారు. తాజాగా ఇలాంటి సమస్యలే మరోసారి వెంటాడుతుంది. పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కుదిరితే తప్ప అనుకున్న స్థానాలు గెలుచుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఏదిఏమైనా జాతీయ నాయకత్వం దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అభ్యర్థులు: కరీంనగర్ బండి సంజయ్‌కుమార్, నిజాబాద్ ధర్మపురి అరవింద్, జహీరాబాద్ బిబి పాటిల్, మల్కాజిరిగిరి ఈటల రాజేందర్, సికింద్రాబాద్ కిషన్‌రెడ్డి, హైదరాబాద్ డా.మాధవి లత, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ భరత్, భువనగిరి బూర నర్సయ్యగౌడ్, మహబుబాబాద్ - సీతారాం నాయక్, నల్గొండ. -శానంపూడి సైదిరెడ్డి, పెద్దపల్లి - గోమాస శ్రీనివాస్, మెదక్ - రఘునందన్‌రావు, ఆదిలాబాద్ - గోడం నరేగష్, మహబూబ్‌నగర్ - డికె అరుణ, వరంగల్ ఆరూరి రమేష్, ఖమ్మం వినోద్‌రావు.

## 'పాంచ్ న్యాయ్'తో ఢీ

>> నినాదం స్ఫూర్తితో సాగు చేసుకుంటున్న అటవీ భూములపై ఆదివాసీలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే హక్కులు కల్పించింది. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లను అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత, అప్పుల బాధ నుంచి రైతులకు ఉపశమనం కల్పించేందుకు శాశ్వత రైతు రుణమాఫీ కమిషన్, పంట నష్టపోయిన రైతులకు 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లిస్తామన్న గ్యారంటీల గురించి మేనిఫెస్టోలో పొందుపరిచింది.

## 'హోలీ' విషాదం

>> ప్రణతి అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లిలో జగన్, సురేష్ హోలీ ఆడి స్నానానికి పెద్ద చెరువుకు వెళ్లారు. ఈత రాక ఇద్దరూ నీటమునిగిపోయారు. గ్రామస్తులు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో వారి మృతదేహాలను వెలికి తీశారు. మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేశారు. మంచిర్యాలజిల్లా దండేపల్లిమండలం తానిమడుగు వద్ద ఎత్తిపోతల కాల్వలో స్నానానికి జన్నారం మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కార్తిక్ నీట మునిగి మృతి చెందాడు. ఆదిలాబాద్ మండలం జైజవాన్ నగర్‌కు చెందిన హర్షిత్ (12) అనే బాలుడు హోలీ పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్నాడు. అనంతరం స్నేహితులతో భీంసరి వాగుకు వెళ్లి స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు.

# కాంగ్రెస్‌లో కొత్తవారు నలుగురు

>> పదేళ్ళుగా పార్టీ జెండమోసిన నేతలు అసమ్మతిస్వరం వినిపిస్తున్నారు.కాంగ్రెస్ ఇప్పటి వరకు తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాలలో అభ్యర్థులను ప్రకటించింది. మొదటి జాబితాలో నికార్సైన పదహారణా కాంగ్రెస్ నాయకులు నలుగురు టికెట్లు లభించినాయి. తెలంగాణకు సంబంధించిన రెండో జాబితాలో ప్రకటించిన ఐదు పేర్లలో ఒక్క మల్లురవి మాత్రమే ప్రతికూలకాలంలో కాంగ్రెస్‌ను వీడకుండా సంస్థాగత అభివృద్ధికి కృషిచేశారు.టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు ఎల్ నిరంజన్ ఫిర్యాదు చేయగా,పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ఏకంగా గాంధీభవన్‌లోప్రెస్‌మీట పెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నీస్థాయిని తగ్గించుకుంటున్నావంటూ హెచ్చరికలు చేశారు.బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు చూసి కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు గెలిపించుకంటే ఇప్పుడు అలాంటి దోపిడిదారులను భూకబ్జాదారులను ఎలా పార్టీలోకి తీసుకుంటావని పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీలోకి తీసుకొని పదేళ్ళు బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అన్యాయం అవమానం చేయడం తగదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి ఇలాంటి నాయకుల ఇంటికి వెళ్ళి మరీ ఆహ్వానించడం ఆయన స్థాయికి కూడా తగదని అభిప్రాయ పడ్డారు. బిఆర్ఎస్ హాయంలో అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని చెప్పి గాంధీభవన్‌వైపు వస్తున్నారని ప్రజల్లో బలంలేని ఈ నేతలు ఏదీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అటువైపు పోతారని ఇలాంటి వాళ్ళను ప్రోత్సహించి అసలైనా కాంగ్రెసుగాంధేయవాదులను తిరస్కరించకండని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక్కసైడ్ మాత్రమే వినకు రెండో సైడ్ కూడా విను సిఎం అని ఆయన హితవు చెపుతూ నిరంజన్ అదిష్ఠానంకు చేసిన ఫిర్యాదుకు తన గొంతును కూడా తోడుగా చేశాడు హనుమంతరావు. మరోవైపు ఎమ్మెల్యేలకు స్థానికంగా ఉన్నా కార్యకర్తలకు కూడా దూరం పెరుగుతోన్నది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి పెత్తనం పెరగడంతో పాలకుర్తి నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు" మాకొద్ద ఈ అత్తపెత్తనం అంటూ" గాంధీభవన్‌ను ముట్టడించి నిరసనకు దిగారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయివరకు పెరుగుతున్న అసమ్మతి రాగాలను మొగ్గదశలోనే తుంచేసేందుకు టిపిసిసిసి అప్రమత్తమైంది. అసమ్మతి నేతలు గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టకుండా కట్టడి చర్యలు చేపట్టింది. అభిప్రాబేధాలు ఉంటే అంతర్గత సమావేశాల్లో చర్చించాలి కానీ బహిరంగ వేదికలపై ప్రస్తావించకూడదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ హుకుం జారీ చేశారు. పార్టీ నిర్ణయాలు అందరు ఆమోదించాలని ఆయన ఆదేశించారు. పార్టీ నిర్ణయాలు అందరు ఆమోదించాలి పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా ఎంత సీనియర్ నాయకుడైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో 14 పార్లమెంట్ సీట్లు గెలుచుకొని సత్తాచాటాలని సమరోత్సాహంతో ఉన్న టిపిసిసి ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న పరిణామాలు మింగుడు పడటంలేదు.అసెంబ్లీ ఎన్నికలలో టికెట్లు దొరకని నాయకులకు లోక్‌సభ ఎన్నికలలో టికెట్లు దొరకుతాయని ఇన్నాళ్ళు ఆశపడ్డారు. మొన్నటి దాక బిఆర్ఎస్‌లో అధికారం అనుభవిస్తూ కాంగ్రెస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టించి పోలీసుస్టేషన్లు కోర్టుల చుట్ట తిప్పినవారిని కాంగ్రెస్‌లో చేర్చుకొని లోక్‌సభ సీట్లు ఇవ్వడంపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు.ఎంపి సీట్లతో పాటు నామినేటెడ్ పోస్టుల పంపిణీపై కూడా అధికార కాంగ్రెస్‌పార్టీలో చిచ్చురాజేసింది.నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశం బిసి ఎస్సీ సామాజిక మంత్రులతో మాటమాత్రానికైనా సంప్రదదించలేదని ఆయా సామాజిక మంత్రులు వారి సన్నిహితులవద్ద ఆవేదన చెందుతున్నారు. హుస్నాబాద్,కరీంనగర్,వేములవాడ, చొప్పదండి,మధిర వంటి బహుజన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలకు కార్పొరేషన్ పదవుల పందేరంలోతీవ్ర అన్యాయం జరిగింది. కార్పొరేషన్ పదవులు కొంతమందికి రుచించడంలేదు. తమస్థాయికి తగినరీతిలో పదవులుఇవ్వలేదని వాటిని స్వీకరించమని మహబూబ్‌నగర్ జిల్లా కు చెందిన ఒకరిద్దరు నాయకులు అసంతృప్తితో అంటున్నారు. కాంగ్రెస్ పాలనలో తృప్తిలేని ఈ నేతలు కాంగ్రెస్ విజయంకు మనస్ఫూర్తిగా సహకరిస్తారా అనే అంశంలో అదిష్ఠానం కూడా మల్లాగుల్లాలు పడుతోంది.

## వారం - వర్జ్యం

**తేది: 26-03-2024,మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
పాడ్యమి మ 2:57 , హస్త మ 1:33
వ,రా 10:27 -12:13,
దు:ఉ 08:42 -09:31,2)రా11:19-12:08
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా . 03:00-4:30 వరకు

## వార్తాఫలం

**మేషం**:ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**వృషభ**:ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం . తాత్కాలిక వ్యాపారాలు కలిసి వస్తాయి.

**మిథునం**: అనుకోని అతిథులు నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వీసా ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కర్కాటకం**: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు.ధన లాభం.

**సింహం**: క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. పిల్లల గురించి తాపత్రయ పడతారు.

**కన్య**: సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఋణ తీసుకుంటారు.

**తుల** : నూతన విద్యపై ఆసక్తి చూపుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం**:ఊహించని ప్రయాణాలు లాభిస్తాయి. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**ధనుస్సు**: పాత మిత్రుల నుంచి శుభవార్తలు అందుతాయి. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**మకరం** :పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కుంభం**: భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం**: స్థిరాస్తి వివాదాలు పరిష్కారం దశకు చేరుకున్నాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం గాంధీనగర్‌లో 'ధులేతి మహోత్సవ్' ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

# తెరపైకి రవిపాల్

>> నడిపారని అంటున్నారు. ఈ క్రమంలో ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త కోణం వెలుగు చూసింది. రియల్ ఎస్టేట్, ఫార్మా,సాఫ్ట్‌వేర్ కంపెనీ యజమానుల ఫోన్లను ప్రణీత్‌రావు ట్యాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నేతలతో టచ్‌లోకి వెళ్లిన రాజకీయ, వ్యాపారాలను ప్రణీత్‌రావు గ్యాంగ్ బెదిరించినట్లు తెలిసింది. వ్యాపారవేత్తల వాయిస్‌ను వారికే వినిపించి బెదిరింపులక పాల్పడినట్లు సమాచారం. ఆడియోలు బయటకు రావొద్దంటే బిఆర్ఎస్ నేతలకు డబ్బులు ఇవ్వాలని ప్రణీత్‌రావు డిమాండ్ చేసినట్లు వెల్లడైంది. బెదిరింపు ఆడియోలను వ్యాపారుల ముందు పెట్టి వారి చేత ప్రణీత్ గ్యాంగ్ ఎలక్టోరల్ బాండ్స్ కొనిపించినట్లు గుర్తించారు. కొన్ని సంవత్సరాలుగా వ్యాపారులు అత్యధికంగా బిఆర్ఎస్‌కు ఎలక్టోరల్ బాండ్లు కొన్నట్లు తేలింది. మరోవైపు ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ ఏపిసోడ్‌లో రవిపాల్ కీలకంగా మారారు. ఎస్ఐబి టెక్నికల్ కన్సల్టెంట్‌గా ఉన్న రవిపాల్ నేతృత్వంలోనే ట్యాపింగ్ డివైజ్‌లు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా డివైజ్‌ను తీసుకొచ్చిన రవిపాల్,ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ పేరుతో ఇజ్రాయిల్ నుంచి ట్యాపింగ్ డివైజ్‌లు దిగుమతి చేసినట్లు సమాచారం. ఇందుకు రవిపాల్ ఎస్ఐబి కోట్లలో డబ్బులు చెల్లించినట్లు తెలిసింది. రవిపాల్,ప్రభాకర్ కలిసి అధునాతన డివైజ్‌లను దిగుమతి చేసుకున్నట్లు పోలీసులు విచారణలో తేలింది. 300 మీటర్ల పరిధిలో మాటలను వినే వీలున్న డివైజ్‌లు తెచ్చిన రవిపాల్... రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలో ఆఫీస్ తీసుకొని డివైజ్ ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తించారు. రేవంత్ ఇంట్లో జరిగే ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు ప్రణీత్‌రావు,రవిపాల్ విన్నారు. ఈ క్రమంలో రవిపాల్‌ను ప్రశ్నించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా, ప్రైవేటు వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు మంగళవారం కస్టడీ పిటీషన్ వేయనున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నతో పాటు ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావును కస్టడీకి కోరనున్నారు. ఆ ముగ్గుర్నీ కలిపి విచారించాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న భుజంగరావు,తిరుపతన్న తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రణీత్‌రావుతో కలిసి ఆధారాలు ధ్వంసం చేశామని వారు అంగీకరించినట్లు సమాచారం. వారిచ్చిన సమాచారం మేరకు నాగోలు మూసీ వంతెన కింద హార్డ్‌డిస్కుల భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. మరోవైపు విచారణ సమయంలో ప్రభాకర్‌రావు,శ్రవణ్‌రావు,రాధాకిషన్ పేర్లను నిందితుల వెల్లడించారని పోలీసులు తెలిపారు. వారిని కూడా విచారించాల్సిన ఉన్నందున వారిపై లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. తొలుత ఎస్ఐబీలో ఆధారల ధ్వంసం కేసులో అరెస్టయిన ప్రణీత్‌రావు విచారిస్తున్న క్రమంలో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇదంతా అప్పటి ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే సాగినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు ప్రణీత్‌రావు వాంగ్మూలంలో వెల్లడించారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు,ఉప ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతలను లక్ష్యంగా చేసుకొని ట్యాంపింగ్‌లకు పాల్పడినట్లు గుర్తించారు. భుజంగరావు ఎన్నికల ముందు వరకు పొలిటికల్ ఇంటెలిజెన్స్ విభాగంలో తిరుపతన్న ఎస్ఐబీలో అదనపు ఎస్పీలుగా విధులు నిర్వర్తించారు. ఈ వ్యవహారంలో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఓ మీడియా సంస్థ నిర్వాహకుడు శ్రవణ్‌రావు పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురూ ఇప్పటికే దేశం దాటినట్లు వెల్లడి కావడంతో లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు.

# ఫీజు తగ్గింపు!

>> నిరుద్యోగులు కాంగ్రెస్‌కి సహకరించిన నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత తెచ్చుకోవడం ఎందుకనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పాఠశాల విద్య జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం రేపటి(బుధవారం) నుంచి టెట్ దరఖాస్తులను స్వీక రించనున్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఫీజును రూ. 1000 నుంచి రూ. 500కి తగ్గించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. టెట్ పరీక్ష ఫీజు 2021లో రూ. 200 ఉండగా.. 2022లో రూ. 300కి పెంచారు. గతేడాది 2023లో నిర్వ హించిన పరీక్షకు పేపర్‌కి రూ. 300 కాగా రెండు పేపర్లను రాసే వారికి రూ. 400గా నిర్ణయిం చారు. కానీ ఈ ఏడాది జారీ చేసిన టెట్ నోటిఫికేషన్‌లో ఒక పేపర్‌కి రూ. 1000గా నిర్ణయించగా.. రెండు పేపర్లకి రూ. 2000 చెల్లించాలి. ఫీజు పెంచడానికి ఈ ఏడాది పరీ క్షను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. అం దుకే ఫీజును పెంచినట్టు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు ఎన్నికల సమయంలో దీనిని ఉపయోగించుకోకుండా ఉండాలనే యోచన లో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. టెట్ పరీక్షకు సుమారు 3.50 లక్షల మంది హాజ రయ్యేఅవకాశం ఉంటుందనిఅధికారులు భావి స్తున్నారు. ఈ నేపథ్యంలో టెట్‌పరీక్ష ఫీజును తగ్గించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:25/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 293948
2nd Prize Rs.7000/- 03199
3rd Prize Rs.3500/-
08117 37436 45838 46675 47748
60642 68656 82462 89345 96008
4th Prize Rs.200/-
0503 0706 0997 2812 3113 3444 7677
8024 8310 9781
5th Prize Rs.100/-
1472 1680 2648 5864 6700 6796 6928
6962 7572 7900
6th Prize Rs.50/-
0060 1475 3017 4558 5890 7429 9444
0164 1605 3271 4657 5938 7430 9542
0166 1638 3274 4804 6179 7561 9544
0218 1850 3322 4822 6238 7567 9591
0338 1965 3407 4830 6366 8047 9740
0464 2078 3439 4914 6485 8089 9767
0480 2097 3450 4920 6616 8115 9801
0530 2194 3463 5003 6662 8153 9829
0607 2436 3706 5138 6672 8416 9910
0622 2539 3805 5270 6701 8466 9926
0701 2553 4183 5318 6805 8504
0792 2636 4196 5367 7005 8545
0797 2715 4223 5431 7135 8592
0966 2824 4501 5521 7387 8803
1113 2903 4505 5730 7408 8953

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 442121
2nd Prize Rs.7000/- 20245
3rd Prize Rs.3500/-
10881 21628 31556 44645 52114
67087 71336 71913 91599 95666
4th Prize Rs.200/-
0070 2053 2873 3854 3865 5727 6162
8106 8144 9192
5th Prize Rs.100/-
0889 1066 1154 1624 1679 4893 5935
6639 7117 7794
6th Prize Rs.50/-
0157 2044 3387 4630 5827 7585 9521
0270 2108 3408 4910 5830 7716 9544
0469 2224 3474 4990 5850 7777 9552
0612 2363 3537 5020 5858 8026 9573
0866 2431 3584 5032 5915 8095 9585
0898 2596 3649 5055 5916 8242 9614
1157 2600 3692 5086 5926 8329 9623
1174 2692 3752 5141 5989 8446 9663
1215 2730 3757 5208 6271 8576 9750
1529 2764 3932 5455 6439 8862 9932
1616 2877 3958 5481 6594 8878
1739 2963 4077 5602 6770 8948
1764 2982 4184 5622 7031 8974
1837 3160 4218 5711 7107 8992
1932 3163 4453 5809 7165 9361

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:25/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 176371
2nd Prize Rs.7000/- 29943
3rd Prize Rs.3500/-
07438 18181 31508 63618 70309
79786 81180 86636 89132 96389
4th Prize Rs.200/-
0474 0561 1844 6617 7008 7380 7728
7864 8851 9649
5th Prize Rs.100/-
2082 2925 3352 4370 5501 7615 8234
8295 8491 8566
6th Prize Rs.50/-
0073 1073 3264 4515 6152 8093 9311
0157 1116 3385 4675 6174 8200 9329
0213 1211 3461 4920 6254 8277 9415
0232 1291 3467 4934 6463 8288 9445
0401 1390 3520 5054 6682 8307 9488
0413 1582 3678 5084 6723 8401 9578
0433 1756 3770 5206 6982 8446 9768
0683 2154 3801 5230 7161 8749 9822
0776 2204 3843 5425 7458 8803 9962
0778 2248 3929 5602 7598 8835 9979
0855 2288 4062 5603 7797 8873
0903 2757 4063 5629 7834 9014
0991 2947 4222 5841 7877 9119
1019 3021 4237 6105 7914 9247
1061 3070 4385 6116 7932 9293

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 683286
2nd Prize Rs.7000/- 90775
3rd Prize Rs.3500/-
04794 14740 23464 26523 47937
55430 66815 73075 91847 99673
4th Prize Rs.200/-
1105 1466 1493 3497 6468 6705 7131
7644 8609 9898
5th Prize Rs.100/-
0851 1684 2046 2348 2862 5605 5825
6191 7992 8188
6th Prize Rs.50/-
0027 1551 3446 4589 5711 7325 8841
0086 1560 3457 4606 5713 7329 9061
0351 1607 3494 4636 5764 7344 9267
0466 1654 3624 4860 5767 7668 9389
0607 1899 3638 4935 6158 7685 9405
0770 2239 3645 5076 6360 7758 9408
0833 2556 3774 5094 6390 7925 9579
0845 2662 3940 5134 6501 8007 9769
1207 2704 3984 5246 6600 8185 9925
1323 2796 4244 5251 6689 8212 9929
1373 2823 4334 5386 6764 8443
1410 2852 4373 5387 6820 8668
1434 3200 4465 5405 6841 8669
1453 3337 4512 5662 7124 8697
1497 3426 4583 5683 7169 8776

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:25/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 456997
2nd Prize Rs.7000/- 75783
3rd Prize Rs.3500/-
24526 30727 40325 47420 61680
72428 80204 88748 95249 95688
4th Prize Rs.200/-
0068 0734 2404 3246 4217 7104 7212
8904 9279 9862
5th Prize Rs.100/-
1190 2492 3065 3489 3710 3837 4185
4966 7040 8714
6th Prize Rs.50/-
0229 1304 2680 3633 5094 6585 8548
0301 1354 2747 3792 5169 6662 8552
0364 1464 2832 3832 5178 6719 8746
0396 1548 2859 3888 5313 6848 8818
0488 1608 2892 3984 5368 6984 9064
0626 1611 3130 4083 5374 7045 9124
0672 1724 3161 4144 5492 7071 9168
0744 2035 3163 4279 5604 7328 9241
0769 2154 3228 4325 5881 7369 9398
0800 2239 3241 4357 6129 7472 9885
0804 2388 3300 4436 6231 7666
0946 2495 3364 4882 6245 7676
1033 2522 3440 4905 6264 8045
1117 2571 3537 4927 6285 8319
1296 2622 3541 5077 6380 8392

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 728410
2nd Prize Rs.7000/- 64104
3rd Prize Rs.3500/-
04770 04911 15374 24717 25662
25961 38381 87798 92114 96813
4th Prize Rs.200/-
0654 1471 2747 3190 4405 5285 6091
9136 9153 9689
5th Prize Rs.100/-
0077 0315 0583 0802 3109 3161 5878
6138 8187 9003
6th Prize Rs.50/-
0154 2521 3391 4945 6483 7800 9219
0227 2660 3523 5290 6691 7843 9291
0351 2690 3624 5334 6786 7918 9327
0573 2708 3816 5422 6796 7977 9345
0590 2806 3952 5701 7002 8032 9598
0764 2909 4050 5731 7093 8064 9637
1005 2967 4124 6018 7121 8126 9794
1094 3003 4163 6026 7171 8136 9840
1186 3014 4226 6053 7205 8313 9928
1512 3022 4462 6095 7290 8319 9952
1603 3060 4470 6144 7345 8794
1624 3241 4521 6146 7346 8838
2155 3252 4539 6231 7382 8949
2218 3259 4545 6243 7452 8993
2395 3360 4907 6403 7555 9129

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:25/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 866158
2nd Prize Rs.7000/- 41728
3rd Prize Rs.3500/-
00471 03552 05524 34266 37628
39787 43141 62897 92404 95871
4th Prize Rs.200/-
1090 3142 4460 5105 6616 7400 7427
8232 9299 9333
5th Prize Rs.100/-
1535 2448 2743 4298 4955 5169 7146
7262 7641 7744
6th Prize Rs.50/-
0023 1739 3041 4790 5879 7739 9055
0039 1813 3291 4884 6007 7834 9113
0092 1922 3319 4968 6086 7937 9234
0155 2132 3353 4978 6089 7962 9320
0337 2375 3505 4982 6188 8037 9420
0482 2456 3562 4983 6360 8044 9460
0591 2605 3608 5019 6450 8180 9633
0782 2621 3822 5155 6571 8225 9723
0793 2786 3934 5211 6848 8405 9913
0836 2876 3952 5279 6940 8464 9980
1092 2901 4135 5413 6990 8520
1120 2937 4284 5454 6992 8831
1620 2992 4336 5565 7236 8865
1656 3010 4692 5629 7273 8949
1675 3018 4784 5699 7716 9005

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 396191
2nd Prize Rs.7000/- 44547
3rd Prize Rs.3500/-
17252 27379 33139 51000 58514
71380 72495 77582 82967 99153
4th Prize Rs.200/-
0784 1512 2730 3001 3115 4933 5577
7376 8114 9031
5th Prize Rs.100/-
0395 2097 2184 3860 4424 5705 5988
6311 6457 9448
6th Prize Rs.50/-
0069 1232 2939 4065 5837 7734 8827
0145 1347 2947 4164 6227 7739 9092
0282 1508 2963 4344 6409 7756 9415
0367 1603 3016 4454 6559 7852 9450
0793 1646 3057 4687 6578 7872 9632
0827 1682 3084 4715 6718 7922 9651
0880 1737 3177 4813 6737 8066 9735
0904 1768 3293 4901 6859 8089 9780
0935 1855 3332 5005 6914 8110 9844
0952 1904 3468 5169 7147 8301 9845
1065 2161 3608 5186 7270 8435
1174 2228 3644 5215 7298 8495
1184 2313 3745 5680 7340 8612
1186 2652 3837 5747 7637 8633
1209 2936 3930 5800 7642 8731

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:25/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 556349
2nd Prize Rs.7000/- 34249
3rd Prize Rs.3500/-
01845 10243 23415 25642 35921
37490 41219 86867 87819 90872
4th Prize Rs.200/-
0282 0288 1027 2157 2607 3125 3366
5296 8667 9489
5th Prize Rs.100/-
0128 0312 0761 1144 2680 2955 3855
4664 6103 6602
6th Prize Rs.50/-
0082 1285 2759 4394 6188 7295 8901
0102 1308 2912 4407 6224 7301 9010
0209 1328 3043 4542 6266 7313 9250
0371 1392 3083 4663 6268 7523 9455
0381 1398 3245 4926 6307 7620 9548
0468 1453 3309 4946 6481 7655 9554
0481 1504 3451 5071 6624 7679 9615
0492 1613 3455 5264 6685 7732 9796
0525 1731 3483 5279 6758 7763 9879
0625 2168 3516 5319 6765 7920 9940
0635 2175 3555 5646 6869 7923
0991 2307 3660 5755 6877 8264
1117 2522 3792 5889 6900 8558
1212 2593 4108 5906 7224 8750
1235 2743 4321 6025 7225 8789

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 962995
2nd Prize Rs.7000/- 43535
3rd Prize Rs.3500/-
04801 10736 21264 33668 47159
56280 62035 62500 82871 84750
4th Prize Rs.200/-
0460 0932 1216 4174 4610 4866 7300
7354 9291 9560
5th Prize Rs.100/-
0536 0870 2132 4106 5286 5618 5854
6696 8576 8931
6th Prize Rs.50/-
0052 1123 3104 4367 6179 7248 8571
0098 1134 3196 4424 6182 7522 8652
0146 1177 3375 4479 6399 7600 8750
0247 1224 3466 4607 6495 7632 8845
0334 1435 3610 4655 6503 7687 9055
0337 1659 3665 4860 6738 7704 9280
0455 1663 3666 4977 6747 7741 9519
0472 1885 3820 5106 6754 7756 9754
0627 2067 3853 5213 6763 7920 9805
0672 2242 3882 5319 6781 7938 9853
0703 2737 3936 5320 6832 8114
0771 2873 3981 5441 6908 8203
0866 2998 3986 5696 7001 8413
1013 3040 4004 6071 7066 8421
1019 3043 4137 6143 7214 8514

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:25/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 564875
2nd Prize Rs.7000/- 97194
3rd Prize Rs.3500/-
18321 29325 29741 31521 42220
42511 53334 64221 75636 86622
4th Prize Rs.200/-
1105 1894 2730 4260 5870 6714 7380
7542 7731 9791
5th Prize Rs.100/-
0998 2841 3415 4282 4290 5046 5116
6951 7662 9237
6th Prize Rs.50/-
0022 1443 2731 4578 6144 7142 8954
0119 1533 2740 4590 6181 7280 9017
0124 1592 2810 4616 6193 7529 9130
0241 1779 2979 4780 6271 7641 9169
0441 1910 2993 4827 6364 7692 9245
0453 1982 3120 4853 6429 7880 9492
0531 2109 3293 4907 6544 7920 9529
0552 2174 3518 5213 6552 7953 9818
0623 2259 3886 5431 6578 8341 9838
0798 2378 3929 5567 6580 8392 9916
0916 2386 4009 5646 6601 8514
1041 2457 4160 5836 6659 8567
1190 2462 4176 5940 6883 8619
1197 2561 4306 6002 7100 8746
1207 2589 4411 6088 7128 8894

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 728948
2nd Prize Rs.7000/- 85917
3rd Prize Rs.3500/-
17348 28399 39165 41134 41893
52278 63485 74355 85192 96366
4th Prize Rs.200/-
1086 1373 2801 3858 3995 4322 6789
6900 7254 8994
5th Prize Rs.100/-
1087 1185 1597 2476 2564 3113 4350
7004 7402 7998
6th Prize Rs.50/-
0044 1918 2915 5188 6770 8041 9011
0276 1931 3138 5214 6796 8125 9293
0360 1993 3157 5241 6817 8147 9297
0730 2036 3289 5276 6832 8185 9439
0737 2139 3491 5470 6842 8309 9463
0770 2164 3605 5554 6859 8356 9537
0857 2199 3932 5683 7056 8461 9608
0923 2342 4032 5701 7623 8462 9853
1186 2349 4377 5760 7658 8464 9929
1228 2380 4496 5862 7739 8510 9943
1229 2383 4550 5962 7795 8617
1259 2404 4629 6064 7907 8766
1333 2634 4653 6218 7916 8992
1355 2776 4814 6309 7937 8998
1689 2897 4971 6739 7979 9009



సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల హోలీ సంబరాల దృశ్యం

# ఖలిస్థాన్‌వాదుల నుంచి ఆప్‌కు 100 కోట్లుపైగా నిధులు

## వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ విడియో

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఖలిస్థానీ ఉగ్రవాది, సిక్స్ ఫర్‌జస్టిస్ ఛీఫ్ గురుపర్వంత్‌సింగ్ పన్ను మరోసారి సంచలన ఆరోపణలుచేసారు. ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీపార్టీ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌పై విరుచుకు పడ్డారు. ఖాలీస్తానీ గ్రూపులనుంచి ఆప్‌కు భారీ ఆర్థికసాయం అందిందన్నారు. 2014నుంచి 2022 వరకూ 16 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు 133.54 కోట్లరూపాయలు అందాయని అన్నారు. పన్ను విడుదలచేసిన ఒక విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం ఢిల్లీమధ్యం కేసు దేశంలో తీవ్ర సంచలనం రేపుతున్న వేళ ఖలిస్థానీ ఉగ్రవాదిచేస్తున్న ఆరోపణలు పెనుదుమారం రేపుతున్నాయి. అయితే ఉగ్రవాదిని విడుదలచేసేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ డబ్బులు తీసుకున్నట్లు గురుపర్వంత్‌సింగ్ పన్ను ఆ విడియోలో వెల్లడించాడు. 1993 ఢిల్లీ బాంబుపేలుడుకేసులో నిందితుడయిన దేవిందర్‌పాల్‌షింగ్ బుల్లార్‌ణు విడుదలచేసేందుకు కేజ్రీవాల్ డబ్బులు తీసుకున్నారని విడియోలో ఆరోపించారు. 1993 ఢిల్లీ బాంబుపేలుళ్ల కేసులో నిందితుడయిన దేవిందర్‌పాల్‌సింగ్ ఖలిస్తాన్ ఉగ్రవాదికాగా ఆకేసులో ఆతడికి మరణశిక్ష పడింది. తర్వాతశిక్షను జీవితఖైదుగా మార్చగా 20 ఏళ్లనుంచి జైలులో ఉంటున్నాడు. ఇక ఆప్‌కు ఖలిస్థానీ ఉగ్రవాదసంస్థలు సొమ్ములు ఇవ్వడమే కాకుండా ఆసంస్థప్రతినిదులతో కేజ్రీవాల్ భేటీ అయ్యారని కూడా పన్ను ఆరోపించారు.

2014లో అమెరికాలోని న్యూయార్క్‌లో ఖలిస్థాన్ అనుకూల సంస్థలతోకేజ్రీవాల్‌సమావేశం అయ్యారని విడియోద్వారా




వెల్లడించారు. గురుద్వారా రిచ్‌మండ్ హిల్స్‌లో ఈ భేటీ జరిగిందని తెలిపారు. పన్ను కామెంట్లు ఇపుడు లోక్‌సభ ఎన్నికలవేళ దేశరాజకీయ వర్గాల్లోప్రకంపనలు రేకెత్తించాయి.

# ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

### 11 వామపక్ష పార్టీలతో 30న సదస్సు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని వామపక్ష పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. కేంద్రంలోని బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 30న రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు 11 వామపక్ష పార్టీలు ప్రకటించాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని తమ్మినేని వీర భద్రం (సీపీఎం), కూనంనేని సాంబశివరావు (సీపీఐ), పోటు రంగారావు (సీపీఐఎంఎల్‌మాస్‌లైన్) రాష్ట్ర కార్యదర్శి, సాదినేని వెంకటేశ్వరరావు (సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ) సహాయ కార్యదర్శి, జేవి చలపతిరావు(సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ), గాదగోని రవి(ఎంసీపీఐ(యు), ప్రసాదన్న(సీపీఐ ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి, రమేష్ రాజా(సీపీఐ ఎంఎల్ లిబరేషన్), జానకి రాములు(ఆర్ఎస్‌పీ) రాష్ట్ర కార్యదర్శి, సీహెచ్ మురహరి(ఎస్ యూసీ(సీ) రాష్ట్ర కార్య దర్శి, బి సరేందర్‌రెడ్డి (ఫార్వర్డ్‌బ్లాక్) రాష్ట్ర కార్యదర్శి విమర్శిం చారు. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయో జనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని వామపక్షాల నేతలు మండిపడుతున్నారు.

ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల అధ్వర్యంలో ఈ నెల 30న రాష్ట్ర సదస్సును నిర్వహించాలని నిర్ణయించాయి.

# హోలీలో విషాదం..

## యువకుల మధ్య ఘర్షణ .. కత్తులతో దాడి

### ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** హోలీ వేడుకలో విషాదం చోటు చేసుకుంది. చిన్న విషయానికి ఘర్షణకు దిగిన యువకులు ఒకరిపై మరొకరు కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ యువకుడు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి ఎటపాక ఎస్సై పార్థసారథి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డిపేటలో హోలీ రోజున విషాదం చోటుచేసుకుంది. వెంకటరెడ్డిపేటలో జరుగుతున్న శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భద్రాచలం పట్టణానికి చెందిన ఆరుగురు యువకులు వెళ్ళారు. అక్కడ అందిస్తున్న ఉచిత అన్నప్రసాదాన్ని ప్లేట్‌లో పెట్టుకుని సమీపంలోని జామాయిల్ చెట్ల తోటలో ఆ యువకులు వెళ్ళారు. భోజనం చేస్తుండగా వెంకటరెడ్డిపేటకు చెందిన అజ్మీరా సాయికుమార్ అనే వ్యక్తి మలవిసర్జన నిమిత్తం ఆ ప్రదేశానికి వచ్చాడు. అన్నం తింటున్న దగ్గర మలవిసర్జనకు రావడం ఏంటని భోజనం చేస్తున్న యువకులు ప్రశ్నించి గొడవకు దిగడంతో సాయికుమార్ సమీపంలోని తన స్నేహితులను తీసుకుని వచ్చి వాగ్విదానికి దిగినట్లు తెలిసింది. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం తీవ్రమై కొట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. భద్రాచలంకు చెందిన ఆరుగురు యువకల్లో ఓ యువకుడు మద్యం మత్తులో కత్తితో అజ్మీరా సాయికుమార్‌పై దాడి చేయగా ఆ యువకుడు మృతిచెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడిలో మరో ఇద్దరికి కూడా గాయాలైనట్లు తెలిపారు. మృతదేహాన్ని భద్రాచలం ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఎటపాక పోలీసులు ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు త్వరలో అన్ని విషయాలు వెలుగు చూస్తాయని ఎస్సై పార్థసారథి విలేకర్లకు తెలిపారు. కాగా దాడికి పాల్పడ్డ యువకుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లోక్‌సభ టిక్కెట్లు రాక భంగపడిన సినీప్రముఖులు

## దక్కని ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్లు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** వివిధ పార్టీల తరపున పోటీ చేసేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు పోటీ పడినా టికెట్ రాక భంగపడ్డారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల టికెట్ల కోసం పలువురు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేసినా వారికి టిక్కెట్లు రాలేదు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ల కోసం పలువురు సినీ పరిశ్రమకు చెందిన వారు ట్రై చేసినా అప్పుడు ఆ అవకాశం దక్కకపోవడంతో ఎంపి సీట్లపై దృష్టిసారించారు. ఎంపి టికెట్ల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న పలువురు సినీనప్రముఖులు పెద్దఎత్తున చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు ఇప్పుడు కూడా టికెట్లు ఇవ్వకపోవడంతో నిరాశ చెందుతున్నారు. కాగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ కాంగ్రెస్ నుండి మల్కాజిగిరి ఎంపి టికెట్ ఆశించి భంగపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయం నుండి గణేష్ కాంగ్రెస్‌లో యాక్టివ్‌గా ఉన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా బిఆర్ఎస్ నేతలపై విమర్శలు చేస్తూ వచ్చారు. తనకు మల్కాజిగిరి ఎంపి టికెట్ ఇవ్వాలని సీఎం రేవంతరెడ్డి, ఇతర కీలక నేతల వద్ద ప్రయత్నాలు చేసినా ఫలితం కనిపించ లేదు. అలాగే మాజీ ఎంపి విజయశాంతి టికెట్ల కోసం వివిధ పార్టీలు మారినా ప్రయోజనం కనిపించ లేదు. 2009లో మెదక్ ఎంపిగా గెలిచిన విజయశాంతి తర్వాత 2014లో ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. మెదక్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత బిజెపిలో చేరినా తదుపరి పరిణామాల నేపథ్యంలో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019లో మల్కాజిగిరి ఎంపి టికెట్ ఆశించినా అది దక్కలేదు. దీంతో అసెంబ్లీన ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్, ఇప్పుడు ఎంపి టికెట్‌ను సాధించడంలోనూ విఫలమయ్యారు. ఇక నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు 2014 అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నుండి బిజెపి, బిఆర్ఎస్ నుండి పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది. అయినా ఎక్కడా ఆయనకు అటువంటి అవకాశం రాలేదు. తాజాగా జహీరాబాద్ నుండి ఎంపి టికెట్‌ను బిజెపి ఆఫర్ ఇచ్చినా అందుకు సుముఖత కనపరచ లేదని తెలిసింది.

# రాహుల్‌పై పోటీకి బిజెపి కేరళ చీఫ్

**వాయనాడు, మార్చి 25:** కేరళలోని అత్యంత కీలక నియోజకవర్గంగా కొనసాగుతునన వాయనాడులో ఈసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీచేస్తున్నారు. వాయనాడ్‌లో కాంగ్రెస్ పార్టీకి గట్టిపట్టు ఉంది. 2009 నుంచి అక్కడ కాంగ్రెస్



పార్టీ అభ్యర్థులే గెలుస్తూ వస్తున్నారు. 2019లో వాయనాడ్ నుంచి రాహుల్‌గాంధీ పోటీచేసి గెలిచారు. ఇదే సమయంలో అమేథిలో బిజెపి నాయకురాలు స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. దక్షిణాదిలో బలం పెంచుకోవాలని చూస్తున్న బిజెపి రాహుల్‌పై ఏకంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని బరిలోకి దించింది. కేరళలో వామపక్ష పార్టీలు బలంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ వామపక్షాలు ఒకే కూటమిలో ఉన్నప్పటికీ కేరళలో మాత్రం విడివిడిగానే పోటీచేస్తున్నాయి. 2019లోక్‌సభ ఎన్నికల్లో పతనం తిట్ట నియోజకవర్గంనుంచి సురేంద్రన్‌పోటీచేసారు. ఆ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్, కమ్యూనిస్టుల తర్వాత మూడోస్థానంలో నిలిచారు. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో మంజేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీచేసినసురేంద్రన్ కేవలం 89 ఓట్లతో ఓటమి చవిచూసారు. 2019 ఉప ఎన్నికల్లో కూడా పోటీచేసిన ఆయన ఓటమి పాలయ్యారు. 2020లో కేరళ బిజెపి చీఫ్‌గా ఆయన నియమితులయ్యారు. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశానికి వ్యతిరేకంగా పోరాడిన ఆయన ప్రజలకు బాగా దగ్గరయ్యారు. ఈ పోరాటంద్వారా ఆయన పాపులారిటీ కేరళలో బాగా పెరిగింది. కోజికోడ్‌కు చెందిన సురేంద్రన్‌పేరును బిజెపి తన ఐదవ జాబితాలో ప్రకటించింది. కేరళలో అగ్రనేతలు పోటీ పడుతున్న లోక్‌సభ స్థానాల్లో వాయనాడుతో పాటు తిరువనంతపురం కూడా ఉంది. మూడుసార్లుక ఆంగ్రెస్ ఎంపిగా గెలిచిన శశిథరూర్‌తో కేంద్రమంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ ఇపుడు పోటీపడుతున్నారు.

# కేజ్రీవాల్ ఆదేశాలు, అతిశి చూపిన లేఖలపై ఇడి నజర్

## ఆ కాగితం కేజ్రీవాల్ నుంచి ఎలా వెళ్లిందని దర్యాప్తు



**న్యూఢిల్లీ, మార్చి 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్న సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ఆదేశాలు జారీచేసారంటూ ఢిల్లీమంత్రి అతిశి మార్లీనా నిర్వహించిన విలేకరుల సమావేశంపై ఇడి దృష్టి సారించింది. సిఎం ఆదేశాలంటూ ఒక కాగితం కూడా ప్రదర్శించారు. ఈ విషయాన్ని ఇపుడు ఈడీ అధికారులు తీవ్రంగా పరిగణిస్తు న్నారు. కస్టడీ సమయంలో ప్రధాన కార్యాలయంలో ఉన్న కేజ్రీవాల్‌కు కంప్యూటర్ లేదా కాగితాలను తాము సమకూర్చలేదని దర్యాప్తు సంస్థ చెపుతోంది. ఆదేశాలు బయటకు ఎలా వెళ్లాయో తెలుసుకునేందుకు దృష్టి సారించింది. ఈ క్రమంలో కాగితం ఎక్కడినుంచి వచ్చిందో తెలుసుకునేందుకు ఆప్ మంత్రి అతిశీ మార్లీనాను ఈడీ ప్రశ్నించేందుకు సిద్ధం అవుతోంది. దీనితోపాటు జైలులో కేజ్రీవాల్ కదలికలను గమనించేందుకు సిసిటివిదృశ్యాలు కూడా పరిశీలించవచ్చని తెలుస్తోంది. ఇదిలా ఉంటే కేజ్రీవాల్‌ను చూసి ప్రధానిమోడీ భయపడుతున్నారని శివసేన ఉద్ధవ్‌థాకరే వర్గానికి చెందిన ఎంపి సంజయ్‌రైత్ ఎద్దేవాచేసారు. రామ్‌లీలా మైదానంలో ఆప్ తలపెట్టిన భారీ ర్యాలీకి హాజరవుతామని అన్నారు. జైలునుంచే విధులు నిర్వర్తిస్తుండటంతో బిజెపికి కేజ్రీవాల్‌ప్రమాదకరంగా తయారయ్యారని పేర్కొన్నారు. ప్రజలకు ఆయన చెప్పేది వినడమేకాదు మద్దతుగా తరలి వస్తారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా జైలుకువెళ్లిన నాయకులు బలంగా తిరిగివచ్చారన్నారు.

**రామ్‌లీలా ర్యాలీకి భారీ జనసమీకరణ**

రామ్‌లీలా మైదానంలో 1.5 లక్షలమందితో భారీ సభను ఏర్పాటు చేయడానికి ఆమ్‌ఆద్మీపార్టీ సన్నాహాలుచేస్తోంది. దీనిపై పార్టీ కార్యదర్శి సందీప్ పాఠక్ నాయకులకు మార్గదర్శకాలు జారీచేసారు. మార్చి 27,28న ఎమ్మెల్యేలు కౌన్సిలర్లతోకలిపి జోనల్‌సమావేశాలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి బూత్‌నుంచి పదిమంది మార్చి 31వ తేదీ రామ్‌లీలా మైదానంచేరుకునేలా చూడాలన్నారు. ఢిల్లీలోని 14 వేల బూత్‌లనుంచి 1.5 లక్షలమంది వస్తారని పాఠక్ వెల్లడించారు.

# న్యాయమూర్తి మణికంఠకు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నివాళులు



**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త:** రెండురోజుల క్రితం అకాల మరణం పొందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ కోర్టు ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఏ.మణికంఠకు తెలంగాణ న్యాయమూర్తుల సోమవారం నివాళ్లు అర్పించింది. ఈ సందర్భంగా బాగ్‌అంబర్ పేట్ లోని మణికంఠ నివాసాన్ని సందర్శించిన పలువురు న్యాయమూర్తులు, సంఘం ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అతిపిన్న వయస్సులో న్యాయ మూర్తిగా ఎన్నిక కాబడి మంచి భవిష్యత్ కలిగిన న్యాయమూర్తి మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఈసందర్భంగా మనికంఠ తల్లిదండ్రులను పరామర్శించి న్యాయమూర్తుల సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం అధ్యక్షులు కె.ప్రభాకర్‌రావు, మాజీ అధ్యక్షులు జస్టిస్ సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవన్‌కుమార్, సహాయ కార్యదర్శి కె.దశరథ రామయ్య,సభ్యులు మండా వెంకటేశ్వర్‌రావు, ఎం.రాజు, సంపత్, ఫరాన్‌కౌసర్ జోనైల్ జస్టిస్ న్యాయస్థానం న్యాయమూర్తి రాధిక, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వనపర్తి నేతలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం బిఆర్ఎస్, బిజెపి,బిఎస్‌పి నుంచి పలువురు నేతలు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో సోమవారంచేరారు. మాజీ మంత్రి ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి వారిని పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. గాంధీభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రేవల్లి మండలం చెన్నారం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటిసి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి ఒల్లమ్మ,శాంతన్న తదితరులు వారి వందలాదికార్యకర్తలతో చేరినారు. వారికి పార్టీ కండువా కప్పి చిన్నారెడ్డి సత్కరించారు.

# జెఎన్‌యులో వామపక్ష విద్యార్థి సంఘ అభ్యర్థుల విజయం

### ఈ విజయం మనువాదులకు చెంపపెట్టు

### గెలిపించిన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ధన్యవాదాలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష విద్యార్థి సంఘం విద్యార్థులు విజయం సాధించారు. జేఎన్‌యూలో మతోన్మాద ఏబీవీపీని ప్రధాన పోస్టుల్లో ఓడించి క్లీన్‌స్వీప్ చేసిన వామపక్ష విద్యార్థి సంఘాలకు, జేఎన్‌యూ విద్యార్థి లోకానికి భారత విద్యార్థి ఫెడరేషన (ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలు నద్యవాదాలు తెలిపాయి. దేశంలో కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేలా అమెరికా, ప్రపంచ బ్యాంకు విధానాలు మన దేశ విద్యారంగంలో అమలు పరిచే కుట్రలో భాగంగా నూతన విద్యా విధానం-2020 తీసుకొచ్చి విద్యారంగంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయాలని చూస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మండి పడ్డారు. దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీలను ఒకే గొడుకు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో సీయూఈటీని తీసుకువచ్చారని.. పరీక్షలు నిర్వహణ కోసం ఎన్‌టీఏను ఏర్పాటు చేసి ఫీజులు దండుకుంటున్నారని విమర్శించారు. యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తూ కావాలనే నిధులను కేటాయించకుండా ఫీజులను భారీగా పెంచి.. క్రిందవర్గాల నుంచి ఉన్నత చదువులకు వస్తున్న పేదలను యూనివర్సిటీ చదువులకు దూరం చేస్తోందని విమర్శించారు. జేఎన్‌యూలో మతోన్మాదులను ఎలాగైనా గెలిపించాలని ఈ సారి ఏబీవీపీతో పాటు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కూడా ఏబీవీపీకి అనుకూలంగా పనిచేసిందని మండిపడ్డారు.

# పొలం కావలికి వెళ్లిన రైతు దారుణహత్య

### ఘటనాస్థలాన్ని సందర్శించిన డిఎస్పీ, సిఐ

### పోలీస్ జాగిలం, క్లూస్‌టీం బృందాలతో వివరాలు సేకరణ

**కౌడిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** యాసంగి కాలం వరి పంటకు రాత్రులందు నీళ్లు పారపెట్టి, పోలం వద్దనే కావలి కాస్తునే చింత చెట్టుకింద నిద్రించిన రైతును గుర్తుతెలియని దుండగులు పదునైనా అయుదాలతో దాడి చేసి దారుణ హత్య చేసిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో సోమవారం నాడు ఉదయం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రంజిత్‌కుమార్, మృత్యుని భార్య కథనం ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన రాజం భూమయ్య (65) రైతును గుర్తుతెలియని దుండగులు పదునైనా అయుదాలతో ముఖంపైన తీవ్రమైన రక్త గాయలతో దారుణంగా హత్య చేసినట్లు వారు తెలిపారు. కాగా గత 15 రోజుల నుండి మృతుడు రాజం భూమయ్య తన యొక్క వ్యవసాయ పోలం వద్దకు రాత్రిపూట కావలి వెళ్లి తిరిగి ఉదయం 7.30 గంటలకు తిరిగి వచ్చేవాడని వారు తెలిపారు. సోమ వారం ఉదయం 8 గంటలు కావస్తున్న ఇంటికి తిరిగి రాక పోగా, పిసే 2 రంగయ్య అనే వ్యక్తి మృతు ్యని ఇంటికి వెళ్లి గత ఆరు నెలల క్రితం ఇచ్చిన గొడ్డలిని ఇవ్వమని అడుగగా, తన భర్త పొలం వద్దనే ఉన్నాడని అక్కడికి వెళ్లి తీసుకోమని మృత్యుని భార్య చెప్పి పంపించినట్లు ఎస్సై తెలిపారు. పిస్కెరంగయ్య పోలం వద్దకు వెళ్లి చూడగా చింతచెట్టు కింద మంచంపై రాజం భూమయ్య చనిపోయి కనిపించడంతో భయాందోళనకు గురై మృత్యుని ఇంటికి వచ్చి కుటుంబీకులకు సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. వెంటనే కుటుంబీకులు, గ్రామస్థులు ఘటన వెళ్లి చూసే సరికి రాజం భూమయ్య మిగుత జీవిగా పడి ఉన్నాడని వారు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై తన సిబ్బందితో ఘటన స్థలాన్నికి వెళ్లి చూడగా మృతుని నుదిటిపై బలమైన అయుదాలతో కోట్టి దారుణంగా హత్య చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాని తూప్రాన్ డిఎస్పీ వెంకట్‌రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డిలు ఘటన స్థలం వద్దకు వచ్చి సమగ్రంగా పరిశీలించి, హత్యచేసిన చోట వివరాలను సేకరించారు. హత్య జరిగిన ప్రదేశానికి డిఎస్పీ వెంకట్‌రెడ్డి పోలీస్ జాగిలం, క్లూస్ టీం బృందాలతో క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలను సేకరించారు. కాగా మృతు ని భార్య రాజం దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపారు.



హత్య వివరాలను సేకరిస్తున్న పోలీస్ జాగిలం, క్లూస్ టీం బృందం

# మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు

### మూడు రోజులు అధికంగా వేడి

## 11 జిల్లాలకు రెడ్‌అలర్ట్, మిగిలిన వాటికి ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** వచ్చే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గత రెండు రోజులతో పోల్సితే వేడి మరింత అధికంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 40 డిగ్రీలకు పైబడి, 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు దాటుతున్న 11 జిల్లాలకు రెడ్ అలెర్ట్, మిగిలిన అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను తెలంగాణ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ జారీ చేసింది.

ఈ క్రమంలో ఎండలు భారీగా ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరత్న తెలిపారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాని హెచ్చరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పగటి పూట ఉష్ణోగ్రతలు పలు జిల్లాల్లో 41 డిగ్రీల నమోదవుతున్నాయని పేర్కొన్నారు. గడచిన నాలుగు రోజులోలన 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగ్గా, వచ్చే మూడు రోజులు ఈ పెరుగుదల ఇంకా ఎక్కువ అయ్యే వీలుందని తెలియచేశారు. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉన్నాయి. నిర్మల్ జిల్లాలో అత్యధికంగా 41.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిజామాబాద్ జిల్లాలో 41 డిగ్రీలు, ఆసిఫాబాద్‌లో 40.9 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 40.8 డిగ్రీలు, సూర్యాపేట్‌లో 40.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 40.6 డిగ్రీలు, నాగర్‌కర్నూలు, కొత్తగూడెంలో 40.4 డిగ్రీలు, వనపర్తిలో 40.3 డిగ్రీలు, భూపాలపల్లి, ఖమ్మంలో 40.1 డిగ్రీలు, గద్వాల, మంచిర్యాల, నల్లగొండలో 40 డిగ్రీలు, రంగారెడ్డిలో 39.9 డిగ్రీలు, జగిత్యాల, మల్కాజిగిరి, సిరిసిల్లాలో 39.8 డిగ్రీలు, సిద్దిపేట్‌లో 39.7 డిగ్రీలు, సంగారెడ్డి, పెద్దపల్లిలో 39.6 డిగ్రీలు, కామారెడ్డి, మెదక్‌లో 39.4 డిగ్రీలు, వికారాబాద్‌లో 39.2 డిగ్రీలు, ములుగులో 39.1 డిగ్రీలు, హైదరాబాద్‌లో 38.9 డిగ్రీలు, మహబూబాబాద్, కరీంనగర్‌లో 38.8 డిగ్రీలు, నారాయణపేట్‌లో 38.7 డిగ్రీలు, జనగాంలో 38.2 డిగ్రీలు, హన్మకొండలో 38.1 డిగ్రీలు, భువనగిరిలో 38 డిగ్రీలు, వరంగల్ జిల్లాలో 37.7 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

# త్వరలో వైద్య, ఆరోగ్య శాఖలో పెండింగ్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** ప్రజారోగ్య శాఖలో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోస్టుల భర్తీకి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇటీవల ఇన్‌చార్జి డీఎంఈగా వాణీదేవి నియామకంపై స్పందించిన హైకోర్టు పూర్తి స్థాయి డీఎంఈని నియమించాలని ఆదేశించింది. దీంతో త్వరలోనే డీఎంఈ సహా డీపీహెచ్, డీసీహెచ్, టీవీవీపీ కమిషనర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదిన నియమించనున్నట్లు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి వైద్యారోగ్య శాఖలో పలు కీలక పోస్టులను భర్తీ చేయకుండా ఇన్‌చార్జిలతోనే ప్రభుత్వం నెట్టుకొస్తోంది. డీఎంఈ కేటగిరిలో డా.రమేశ్ రెడ్డిని అప్పటి ప్రభుత్వం నియమించగా, పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు 2023లో ప్రభుత్వం డీఎంఈ పోస్టును రెగ్యులర్ ప్రాతిపదికన నియమంచింది.

అయితే, ఆ స్థానాన్ని ఇప్పటి వరకు భర్తీ చేయకపోగా, సీఎం రేవంత్ ప్రభుత్వం గత నెలలో డీపీసీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సీనియర్ జాబితాను తయారు చేసినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా నియామకాన్ని చేపట్టలేదు. దీంతో ఎన్నికల ప్రక్రియ ముగినిన తరువాత ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది.

వార్త

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.

-రామకృష్ణ పరమహంస

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లుపడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతుంటుంది.కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి ఏదో ఒకరూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు,నిర్మాణాత్మక అభివృద్ధి చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు. అభివృద్ధికి రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు లాంటి నిర్మాణాత్మక పనులు సోపానాలు అంటారు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారి పట్టకుండా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఇటు పాలకులపైన, అటు అధికార గణంపైన ఉన్నది. అన్నింటికంటే దేశంలో రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు.కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. కింది స్థాయి నుండి కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. హద్దుఆపు లేకుండా పోతున్నది.తమ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం తాము ఎంత దోచుకున్నా పట్టించుకోరనే ధోరణి రానురాను పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. కొన్నింటిలో విచారణ కూడా చేయిస్తున్నారు. ఇక రాజకీయపార్టీల నేతలు మీరు అవినీతిపరులు అంటే కాదు మీరే అవినీతిపరులు అంటూ వేదికలెక్కి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు.కేంద్ర మంత్రులుగా పనిచేసిన వారు, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు సైతం ఈ అవినీతి ఆరోపణల్లో ఇరుక్కుపోతున్నారు. అయితే అధికారంలో ఉన్నవారిపై వస్తున్న ఆరోపణలు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. అధికారం పోయి ప్రత్యర్థి పార్టీ అధికారంలోకి రాగానే అప్పటి వరకు అధికారంలో ఉన్న నేతలపై అవినీతి ఆరోపణలు రావడం విచారణలకు ఆదేశించడం చకచకగా జరిగిపోతున్నాయి. అరెస్టులు కూడా జరుగుతున్నాయి. ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాంకు సంబంధించి ఇప్పటికే ఎంతో మందిని అరెస్టు చేశారు. తాజాగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను జైలుకు పంపారు. అయితే కేసులు, దర్యాప్తుల పేరుతో దశాబ్దాల కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో చాలీచాలని సిబ్బంది, న్యాయమూర్తుల కొరత, ఇలాంటి కారణాలు ఎన్నో ఈ కేసులు యేళ్లతరబడి కొనసాగడానికి కారణాలవుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన అక్రమ ఆస్తుల విషయంలో ఎన్నాళ్లు విచారణ జరిగిందో తెలియందికాదు. ఆమెతోపాటు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగేళ్లపాటు జైలుశిక్ష అనుభవించి బయటకు వచ్చింది. ఆమెకు అప్పట్లో ఘనమైన స్వాగతం లభించింది. తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నవారు మరెందరో ఉన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రిత్వంతో పాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానం కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఇప్పటికీ ఆ కేసు నుంచి పూర్తిగా బయటపడలేకపోతున్నారు. బహుశా ఆయన శేషజీవితం అలాగే ముగిసిపోతుందేమో. హర్యానాలో రెండువేల ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్‌చౌతాల విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. న్యాయం స్థానం ఆదేశాల మేరకు సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. 2013లో ఆయన్ను, ఆయన కుమారుడితోపాటు మరికొందరిని దోషులుగా నిర్ధారించింది. అలాగే కాంగ్రెస్‌పార్టీకి చెందిన అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిబిఐ విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ రాష్ట్రంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఎందరు నేతలో ఈ అవినీతి ఆరోపణల ఊబిలో చిక్కుకొని ఉజ్వలమైన తమ రాజకీయ భవిష్యత్తుకు మంగళం పాడుకుంటున్నారు. అవినీతి సహించేది లేదని అది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని ఇటు రాష్ట్రాల పాలకులు, అటు కేంద్ర పాలకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు, ప్రకటనలు చేస్తూనే ఉన్నారు.కానీ అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. అవినీతిపరుల్లో భయభక్తులు లేకుండాపోతున్నాయి.చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కొందరు అవినీతిపరులు కేసుల నుంచి బయటపడగలుగుతున్నారు. అభివృద్ధిచెందుతున్న దేశాల్లో ఈ అవినీతే మోకాలొడ్డుతున్నదని ప్రపంచబ్యాంకు ఎన్నోసార్లు హెచ్చరించింది. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో అవినీతి కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు.హంగేరీ, దక్షిణకొరియాల్లో లంచగొండితనం నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేస్తున్నారు. కానీ మనదేశానికి సంబంధించి చట్టాలెన్నిఉన్నా అమల్లో జరుగుతున్న అవకతవకలతో అవినీతిపరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతి నియంత్రించకుండా అభివృద్ధిని సాధించడం సాధ్యంకాదనే విషయం పాలకులు గుర్తించాలి.

రాజకీయం ముఖ్యమైన అంశం. దాన్ని పూర్తిగా పార్టీలకే, రాజకీయులకే వదిలివేయడం ప్రమాదకరం.



చార్లెస్ డీగాల్

జీవితంలో కొన్నిసార్లు విఫలమైనా సఫలం కావడానికి మరొక అవకాశం కలుగుతుంది.



దావిన్సి

# ప్రజావాక్కు



## ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధిపథకం ద్వారా దేశంలో గ్రామాలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100రోజుల పాటు ఉపాధికల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టినమహాత్మాగాంధీ,జాతీయ ఉపాధిపథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి పథకంగా పేరు గాంచింది. అయితే ఈ పథకం ప్రవేశపెట్టి 18సంవత్సరాలు పూర్తవున్నా, అనుకున్న లక్ష్యలను సాధించడంలో విఫలమయింది. ఈ పథకం కిందయేటా పదివేలకోట్ల రూపాయలు ఖర్చవుతున్నా దళారుల వ్యవస్థ, అధికారుల అవినీతి కారణంగా అంతిమంగా పేద ప్రజలకు దొరికేది నామమాత్రపు రుసుము మాత్రమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో సకాలంలో కూలీ డబ్బులు అందక, డబ్బులకోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు పథకానికి ఒక నమస్కారం పెట్టి దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తలెత్తుతున్న నీటి సమస్య

ఇప్పటికే చాలాజిల్లాల్లో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని జిల్లాల్లో చెలిమలు తోడుకొని నీటిని తీసుకొనిపోతున్న పరిస్థితులు చూస్తున్నాం. అంతమాత్రమే కాదు కొన్ని జిల్లాల్లోపంటలకు నీరుఅందించలేక పంటను తగలబెట్టుతున్న పరిస్థితి ఉంది.నీటిని ఎత్తిపోసి పంటలకు నీరు అందించాలి. అంతేకాదు ఉపాధి హామీలో యాక్షన్‌ప్లాన్ తయారు చేసేటప్పుడు ఎంఇట్యాంక్‌లు ఫారంపాండ్ పనులు కచ్చితంగా చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలి. ఫారం పాండ్‌లు నీటి మట్టం పెంచడానికి తోడ్పాటుగా ఉంటాయి. మరోవైపు ఎంఇట్యాంకులలో మట్టిని పూడిక తీయడం వల్ల కూడా రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

## టెట్ ఫీజు తగ్గించాలి

తెలంగాణ ప్రభుత్వం టెట్ డిఎస్సీలను నిర్వహించడం సంతోషకరమే. కానీ టెట్‌అప్లై చేసేందుకు ఫీజును వెయ్యికి పెంచడంపై అభ్యర్థులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.గతంలో రెండు వందలు ఉన్న ఫీజుఇప్పుడు వెయ్యికి పెంచడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. అభ్యర్థులందరిని దృష్టిలో ఉంచుకొని టెట్ ఫీజు విషయంలో స్పందించి ఫీజు తగ్గించాలని కోరుతున్నారు.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

## కఠిన చర్యలు తీసుకోవాలి

ఇటీవలి కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఢిల్లీ మెట్రోరైళ్లు నిలుస్తున్నాయి. నిత్యం ఏదోఒక విచిత్రకరమైన సంఘటనలు అందులో చోటు చేసుకుంటున్నాయి. మెట్రో రైళ్లో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి ఇష్టం వచ్చినట్లు ప్రవరిస్తూ ప్రయాణికులందర్నీ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ప్రేమించుకున్న యువతి యువకులు కొంత మంది వారు ఇంట్లో ఉన్నట్టు, లేదా ఏదో పబ్లిక్ పార్క్‌లకో వెళ్లినట్లు కొన్ని చేయరాని పనులు చేస్తున్నారు. ముందస్తు హోలీ పండుగ సందర్భంగా రెండు రోజుల క్రితం ఇద్దరు యువతులు మెట్రో రైల్లోనే రంగులు పూసుకుంటూ రీల్స్ చేసి గుర్తింపు కోసం వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఇలాంటి పనులు చేయడం తప్పు అని తెలిసినా ఆ పొరపాట్లని మళ్లీ పునరావృతం చేస్తూనే ఉన్నారు. కావునా ఇటువంటి ఘటనలు చేసేవారిని హెచ్చరించి చేయకుండా ఆపే ప్రయత్నం చేసి రైల్వే పోలీసు అధికారులకు వెంటనే సమాచారాన్ని అందించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## అంతా అవినీతి మయం

మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించేవారిని, లైంగికంగా వేధించే వారిని తీవ్రమైన నేరాలు చేసిన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం, వారికి శిక్షలుపడకుండా కాపాడటం, ప్రజాప్రభుత్వాలను కూలగొట్టడం, తమను వ్యతిరేకించే వారిని దర్యాప్తు సంస్థలతో ఉక్కిరిబిక్కిరి చేయడం, ధరలను పెంచి పేద వారిని ఇక్కట్లుపెట్టడం,ఒకవంక ప్రతిపక్షపార్టీల్లో ఉన్న నాయకులంతా అవినీతి పరులని విమర్శిస్తూ మరో వంక వారిని తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వడం, ఇవన్నీ ఏంటి? స్కాంలు చేసి కోట్ల రూపాయలు సంపాదించడం ఒక్కటే అవినీతి కాదు. ఇలాంటివి కూడా అవినీతి పనులే.

–ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## వృధా నీటిని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరుపది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. పండుగలు, పబ్బుల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి వర్షాలకు చుట్టుపక్కల ఉన్న చెరువులు,రిజర్వాయర్లోకి నీరు పోతుంది.

-డి. రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'నలుపు' తుడిపేయడం సాధ్యమా?

**కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా రాజకీయ పక్షాలూ, మేధావులూ, ప్రజాపక్షాలూ నిశితంగా మీడియాతోసహా సమీక్ష చేసి, ఎన్నికలలో బ్లాక్‌మనీని నియంత్రించటానికి కొన్ని సంస్కరణలు తేక తప్పదు. వచ్చే ప్రభుత్వం ఈ చర్యలు మొదలుపెట్టే చిత్తశుద్ధి రోడ్‌మాప్ రూపొందడానికి మార్గం ఏర్పడుతుంది. అంతేగాని ఎలక్టొరల్ బాండ్ స్కీమ్స్ లాంటివి ఎంత మంచి ఉద్దేశ్యంతో తలపెట్టినా సరే 'నల్లధనం మాట అటుంచి నల్లబడుతున్న ఎన్నికల ముఖచిత్రాన్ని తుడిపేయలేవు. నలుపురంగును సమాజంలోని ఎక్కువ మంది ప్రేమిస్తున్నప్పుడు ఆ నలుపు తుడిపేయాలని ఎవరు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడుతుందా? కనీసం ఈ బాండ్స్ ద్వారా లబ్ధిపొందే వారిని నియంత్రించగలిగితే అదే మొదటి అడుగు అవుతుంది లక్ష్యాన్ని చేరుకోవటానికి.**



రావులపాటి సీతారాంరావు

బ్లాక్‌మనీ' బెడద తొలగించటానికి ఫైనాన్స్ మినిస్టర్ 2017–16 బడ్జెట్ ప్రసంగంలోనే ప్రణాళికను ప్రకటించారు. ఎన్నికల్లో 'బ్లాక్‌మనీ' విరివిగా ఉపయోగించటానికి కారణం రాజకీయపార్టీలకు ఎలక్షన్ 'ఫండ్'ను పారదర్శకంగా ఉండే రీతిలో సమకూర్చగలిగితే ఎలక్షన్లు 'ఫ్రీ అండ్ ఫెయిర్'గా జరుగుతాయని చెప్పటం విశేషం. అంతకు పూర్వమే 'రిప్రంజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్'ను సవరించి ఇన్‌కంటాక్స్ బెనిఫిట్స్ ఇవ్వడం ఎగ్జంప్షన్స్ ద్వారా పార్టీలకు ఫండ్ సమకూర్చే పద్ధతిని ప్రవేశపెట్టినా ఫలితాలు ఆశించిన రీతిలో లేకపోవడంతో పొలిటికల్ ఫండింగ్ పారదర్శకంగా ఉండటానికి ఎలక్టొరల్ బాండ్ స్కీమ్ సరైనదని భావించారు. 'బ్లాక్‌మనీ' రంగు ఆ విధంగా తొలగించవచ్చని ప్రభుత్వం భావించడంతో ఈ స్కీమ్ రంగప్రవేశం చేసి రాజకీయ పార్టీలకు పెద్దఊరటనే కలిగించింది.అయితే ఈ స్కీమ్ ఆశించిన విధంగా ఎలక్షన్ ప్రచారాలలో అపరిమితంగా వాడే డబ్బును నియంత్రించకపోగా రాజకీయ పార్టీల కోశాగారాలను నిండేటట్లు చేసింది. ఎన్నికలలో ఇలాంటి స్కీమ్‌లు రాజకీయ పార్టీలకూ, తద్వారా వ్యాపార ప్రయోజనాలు పొందే వ్యాపారస్తులు, ఇండస్ట్రిలియస్టులకే కార్పొరేట్ స్థలాలు ఉపయోగపడతాయి కానీ ప్రజలకూ, ప్రజాస్వామ్య పరిరక్షణకూ పారదర్శకతనూ 'ఫ్రీ అండ్ ఫెయిర్' ఎలక్షన్ల నిర్వహణకు ఉపయోగపడే అవకాశాలే లేవు. పైగా ఓటర్లకు తాయిలాల మీద ఆశలు పెంచటమేకాకుండా, ఓట్లు సద్వినియోగపర్చుకోవటంలో ఏ మాత్రం సహాయపడవు. స్వేచ్ఛగా, వేటికి లొంగని రాజకీయ వాతావరణాన్ని ఎలక్షన్ల సందర్భంగా ఏమాత్రం ఏర్పరచలేవు. భారతీయ సగటు ఓటర్‌తో రాజకీయ పార్టీలు ఆటాడుకుంటున్నాయి. ఎజెండాలు ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించి అందులోని ప్రతి అంశమూ ఎన్నికల సందర్భంగా మాత్రమే ప్రజలను, ఓటర్లనూ నమ్మబలికేందుకే ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటున్నాయి. 'సంపూర్ణ మద్యనిషేధం' నిజానికి ఎవరూ అడగలేదు. బహుళ సంఖ్యలో ప్రజలు అడిగింది నియంత్రణమాత్రమే! మద్యనిషేధం పేరుతో మహిళలకు ఒక ఆశల పల్లకీని సృష్టించి మద్యానికి బానిసలైన తమ భర్తలు ఆజోలికి ప్రభుత్వ కఠిన వైఖరి, దండనవల్ల పోరనే భ్రాంతిని కలిగించడానికి మాత్రమే అని తమ ఓట్లు ఆ హామీతో దండుకుంటున్నారని, ఎన్నికల తర్వాత తెలిసిన తర్వాత వారేమీ చేయగల్గుతారు? సంక్షేమ పథకాలు కొంతవరకే ప్రభుత్వాలు చేయగలవు. విద్య, వైద్యం, పేదవారికి ఇంటివసతి, నిరుద్యోగ నిర్మూలన లాంటి మెరుగైన ప్రణాళికలను సరైన దృక్పథంతో ప్రజల మధ్యకు తెచ్చి, అర్హులైన వారికి వినియోగించగలిగితే నిజమైన అభివృద్ధికి తెరలేపినవారవుతారు. కూడూ, గుడ్డా, నీడా అన్న ఏకైక సూత్రం పేదవారికి నిజంగా ప్రభుత్వాలు ఆచరణలో సమకూర్చగలిగితే




పెన్నిధిగా మారుతుంది. ఆ పని చేసే పాలకులు కనుమరుగయ్యారు. అధికారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా దక్కించుకోవాలనుకునే తాపత్రయపరులే అన్ని పార్టీలలో రాజకీయ నాయకులుగా అవతారం ఎత్తిన ఈ రోజుల్లో ప్రజాస్వామ్యం పలచబడుతున్నది. చదువుకొనే రోజుల్లో పిల్లలకు తమ తమ కులాలను గురించి తెలిసినా, తెలియ చెప్పినా, అప్పటి నుంచే అంతరాలు మొదలవుతాయి. పేద, పెద్దా కలిమి లేముల ప్రస్తావన అహంకారాలను కొందరిలో, తక్కువతనాన్ని ఇంకొందరిలో ఏర్పడే అవకాశాలను కల్పిస్తుంది. ఒక విధంగా డ్రెస్ కోడ్ పదవ తరగతి వరకు ఉండటమే మేలు అనిపిస్తుంది. దానితో కొన్ని భావనలు వారిలో కలగవు. దురదృష్టవశాత్తు ఎన్నికలు ప్రస్తుతం కులాల, మతాల మీదనే ఆధారపడి ఉన్నాయి. పేదవాళ్లు అట్టడుగున ఉన్నవారు ఎన్నికలలో పాల్గొని విజయాన్ని పొందే అవకాశాలు మృగ్యమవుతున్నాయి.అందరికీ సమాన హక్కులు రాజ్యాంగం ప్రసాదించింది అని చెప్పుకోవటమే కానీ, రిజర్వ్డ్ స్థానాల్లో ధనికుల అండదండలు లేకుండా పార్టీల ఆసరా లేకుండా ప్రతిభావంతులైన పేదవారు శాసనసభలలో అడుగుపెట్టే అవకాశం ఉందా? క్విడ్‌ప్రొక్వో మీద ఆధారపడ్డ ఎలక్టొరల్ బాండ్ స్కీం బీదాబిక్కిని ఎన్నికల బరిలోకి దిగకుండా ప్రమేయం లేకుండానే చేయగలుగుతుంది. సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టబడిన స్కీం ఆచరణలో లక్ష్యాలకు ఆమడదూరంలో ఉండే పరిస్థితులలో ఏ విధంగా బ్లాక్‌మనీని దేశంలో అరికట్టగలదో, ఆ స్కీంను అభిలషించిన వారు కూడా చెప్పలేకపోతున్నారు. సుప్రీంకోర్టు కఠిన వైఖరితో ఈ స్కీం ప్రజల దృష్టికి వచ్చినా లోతైన చర్చకు ఇంతవరకూ దేశంలో నోచుకోనేలేదు. ఎలక్షన్ల కంటే మంచి సమయం ఇలాంటి వాటికి ఇంకోటి ఉండదు. ప్రతి పక్షాలు కూడా ఈ స్కీం ద్వారా లబ్ధిదారులు కావడంతో వారు విమర్శించినా పట్టించుకొనే స్థితిలేదు. ఇలాంటి స్కీంల కంటే మంచి సంస్కరణలు బహుశా నల్లధనం అరికట్టడానికి తేకతప్పదు. ఎలక్షన్‌కోడ్ ఎన్నికల షెడ్యూల్ కొంచెం ముందు నుంచీ, ఫలితాల లెక్కింపు తర్వాత ఒకటి, రెండు రోజుల వరకూ ఉంటుంది కాబట్టి డబ్బు ప్రభావం తక్కువగా ఉంటుందని పాలకులూ రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారు చెప్పినా ప్రభుత్వాల మెషనరీ మీద సహాయసహకారాల మీద ఆధారపడ్డ ఎలక్షన్ కమీషన్లు ఏం చేయగలవు. శేషన్ లాంటి వాళ్లు ఎప్పుడోగాని తారసిల్లరు. ఆ రోజుల్లో ఆయన దబాయింపులు, హూంకారాలతో ఎన్నికలను ఒడుపుగా నిర్వహించగల్గారు. ఇప్పుడు అది సంభవమా? అవినీతి, డబ్బు మీద ఆధారపడ్డ ఎన్నికలను ఎన్నాళ్లు జరుపుకోగలమో ఎవరికీ జవాబులేని మిలియన్ డాలర్ల ప్రశ్న! కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా రాజకీయ పక్షాలూ, మేధావులూ, ప్రజాపక్షాలూ నిశితంగా మీడియాతోసహా సమీక్ష చేసి, ఎన్నికలలో బ్లాక్‌మనీని నియంత్రించటానికి కొన్ని సంస్కరణలు తేక తప్పదు. వచ్చే ప్రభుత్వం ఈ చర్యలు మొదలుపెట్టే చిత్తశుద్ధి రోడ్‌మాప్ రూపొందడానికి మార్గం ఏర్పడుతుంది. అంతేగాని ఎలక్టొరల్ బాండ్ స్కీమ్స్ లాంటివి ఎంత మంచి ఉద్దేశ్యంతో తలపెట్టినా సరే 'నల్లధనం మాట అటుంచి నల్లబడుతున్న ఎన్నికల ముఖచిత్రాన్ని తుడిపేయలేవు. నలుపురంగును సమాజంలోని ఎక్కువ మంది ప్రేమిస్తున్నప్పుడు ఆ నలుపు తుడిపేయాలని ఎవరు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడుతుందా? కనీసం ఈ బాండ్స్ ద్వారా లబ్ధిపొందే వారిని నియంత్రించగలిగితే అదే మొదటి అడుగు అవుతుంది లక్ష్యాన్ని చేరుకోవటానికి. •

# ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక


సిద్ధగౌని సుదర్శన్

జీవన స్థితిగతులను మార్చుకునే శక్తిఓటు హక్కుకు ఉంది. ప్రపంచ స్థితిగతులను మార్చేశక్తి కూడా ఓటుకు ఉంది. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. ఓటు ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటేచాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకుంటున్నాయి కొన్ని పార్టీలు. ఏ ప్రజలైతే తమ లక్ష్యాన్ని నిర్ణయించుకోలేరో వారు ఎటువంటి విజయాన్ని పొందలేరు. వారు చరిత్రపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేరు. జీవన విధానం కూడా అనుకున్నట్టు సాఫీగా సాగదు. ప్రజాస్వామ్యంవైపు అడుగుపడాలంటే ఓటు ద్వారా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు పాటించాలన్నదే మన రాజ్యాంగం లక్ష్యం. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ఓటేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదిస్తే సరిపోదు. తమ ఓటు హక్కును వినియోగించుకుని పౌరుడిగా తమ పాత్ర తప్పక నిర్వహించాలి. ఒక్క ఓటుతో ప్రభుత్వాలు కూలిపోయిన సందర్భాలు ఎన్నో. ప్రతి ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన సమయమిది. అందుకు నవ, అర్హత ఉన్న ప్రతి ఓటరు బాధ్యతగా ఓటేయాలి. ప్రస్తుత ఎన్నికల్లో కూడా ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి. ఓటింగ్ శాతం తగ్గుతున్న పరిస్థితులను పునరావృతం చేయరాదు. గతంలో చూసుకుంటే ముఖ్యంగా నగరాల్లో ఓటింగ్ శాతం తగ్గిన పరిస్థితులు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా 49 నుంచి 60 శాతంలోపే ఓటింగ్ నమోదవుతోంది. నియోజకవర్గాల్లో అభ్యర్థులు కేవలం 60 శాతం ఓట్లు వచ్చినా ఎమ్మెల్యేలు అయి శాసనసభలో అడుగుపెడుతున్నారు. ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో 40 శాతం నగరవాసులు ఏమాత్రం ఆసక్తిచూపడం లేదు. పూర్తిస్థాయి ఓటింగ్‌కోసం వివిధ దేశాల్లో అవలంబిస్తున్ననిర్బంధ ఓటింగ్ విధానం ఇక్కడా అమలు చేయాలని స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఆస్ట్రేలియాలో నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అర్హత వయసు వచ్చాక ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదవ్వాలి.ఓటు వేయకపోతే జరిమానా విధించేలా నిబంధనలు ఉన్నాయి. ఎన్నికలు జరిగిన వారంలోగా విచారణ జరిపి ఓటు వేయని వారు ఎంత జరిమానా చెల్లించాలన్నది నిర్ణయిస్తారు. బెల్జియంలో ఓటువేయని వారికి భారీగా జరిమానా విధిస్తున్నారు. ఓటరు జాబితాలో పేరుండి వరుసగా నాలుగుసార్లు ఓటేయకపోతే పదేళ్ల వరకూ ఓటు హక్కును తొలగిస్తారు. మొదటిసారి ఓటువేయకపోతే రెండువేల నుంచి నాలుగు వేల యూరోలు, రెండోసారి అయితే రూ.10వేల యూరోల వరకు జరిమానా విధిస్తారు. సర్కారు ఉద్యోగ అవకాశాలు, పథకాలు సదుపాయాల్లో ప్రాధాన్యం తగ్గిస్తారు. ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, బ్రెజిల్, ఉక్రెయిన్, మెక్సికో, ఫిలిప్పీన్స్‌తో కలిపి 33 దేశాల్లో ఓటు వేయకపోతే తదుపరి చర్యలుంటున్నాయి. ప్రభుత్వ సదుపాయాలను రద్దు చేస్తున్నారు. ఉద్యోగులు ఓటు వేయకపోతే వేతనాల్లో కోత విధిస్తున్నారు. పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేస్తున్నారు. ఇటలీలో ఎప్పుడూ పోలింగ్ జరిగినా ఓటేయని వారి జాబితాను సేకరిస్తారు. పోలింగ్ ప్రదేశాల్లో ఆ పేర్లను ప్రదర్శిస్తారు. పోలీసులు జారీ చేసే ధ్రువపత్రాల్లోనూ ఈ వివరాలుండడంతో పౌరులు ఓటింగ్ విషయంలో అలసత్వం ప్రదర్శించరు. బొలివియా దేశంలో ఓటేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు జారీ చేస్తారు. విద్యుత్, రేషన్, తాగునీరు ఇతర సదుపాయాలు పొందాలంటే ఈ కార్డు తప్పనిసరి.ఏ కారణంతోనైనా ఓటింగ్‌లో పాల్గొనకపోతే బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణను మూడు నెలలు నిషేధిస్తారు. ఓటు రాజ్యాంగం కల్పించినహక్కు.ప్రతిఒక్కరు తన ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుంది. •

# అసమానతల దేశంలో ఆవిరైన ఆనందం

జి.వెంకటేశ్వరరావు

భారత రాజ్యాంగంలో భాగమైన ప్రవేశికలో భారత దేశాన్ని సామ్యవాద దేశంగా ప్రకటించుకున్నాం. ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 39 సి సంపద కేంద్రీకరణ కాకుండా చూడాలని సూచించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75వ సంవత్సరంలో అడుగుపెట్టిన ఈ తరుణంలో సంపద కేంద్రీకరణపై ప్రపంచ అసమానతల ల్యాబ్, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలోని అంశాలు రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేకదిశలో దేశం ఎంత వేగంగా పయనిస్తుందో తెలియచేస్తుంది. దిగువ 50 శాతం మంది తలసరి ఆదాయం మొదటి పది శాతం మంది తలసరి ఆదాయం కన్నా 20రెట్లు తక్కువగా ఉంది. మొత్తం జాతీయాదాయంలో మొదటి పదిశాతం మందిదగ్గర 57 శాతం, మొదటి ఒక శాతంమంది దగ్గర 22 శాతం సంపద పోగుబడింది. ప్రపంచంలోనే అత్యంత అసమానతల దేశంగా పేదలు (22.89 కోట్లు) ఎక్కువగా ఉన్న దేశంగా భారతదేశం మారిపోయింది. ప్రపంచంలో ఐదోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, 2030 నాటికి ఏడు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థకు మారుస్తాం అని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు పెరిగిన సంపద దేశ ప్రజలకు పంపిణీ చేయడంలో శ్రద్ధ వహించడం లేదు. మొదటి 10 శాతం మంది వద్ద మూడింట రెండువంతుల సంపద చేరితే అది దేశ అభివృద్ధి అవుతుందా? సంపదను సృష్టిస్తున్న అధిక శాతం మంది ప్రజల వద్దకు ఈ సంపద చేరకుండా దేశ అభివృద్ధి సాధ్యమా? దేశమంటే మట్టికాదు దేశమంటే మనుషులు అని గురజాడ అంటే నేటి ఈ పాలకులు దేశమంటే ఆ పదిశాతం మందే అంటారా? వారికోసమేనా సంస్కరణలన్నీ? బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో మొదటి పది శాతం మంది వద్ద దాదాపుగా 50 శాతం సంపద కేంద్రీకరించబడింది. స్వాతంత్ర్యానంతరం సామ్యవాద స్ఫూర్తితో అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు ఈ సంపద కేంద్రీకరణను 35 శాతానికి తగ్గించాయి. కానీ 1990నుండి ప్రారంభించిన నూతన ఆర్థిక సంస్కరణలు ఈ 34 సంవత్సరాల అమలులో అసమానతలు తీవ్రంగా పెంచాయి. ఈ సంస్కరణల వలన లబ్ధిపొందింది మొదటి ఒక శాతం బిలియనీర్లు మాత్రమే. దిగువ, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చాలా మందకొడిగా ఉంది అని నివేదికలు తెలియచేస్తున్నాయి.దిగువ 50 శాతం మంది వద్ద ఆరు శాతం సంపద ఉంటే మొదటి పది శాతం దగ్గర 65 శాతం, మొదటి ఒక శాతం దగ్గర 33 శాతం సంపద పోగుబడింది. అంటే ఈ సంస్కరణలు సంపన్నులకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో అర్థం చేసుకోవచ్చు. 2023లో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక కూడా మొదటి 30 శాతం మంది వద్ద 90 శాతం సంపద చేరింది అని తెలియచేస్తుంది. ఇదే కాలంలో బిలియనీర్ల సంఖ్య 2020లో 102 నుండి 2022 నాటికి 166కి చేరింది. మొదటి వందమంది ధనవంతుల మొత్తం సంపద 54.12 లక్షలకోట్లు.మొదటి పదిమంది ధనవంతుల27.52 లక్షల కోట్లకు చేరింది. వీరి సంపద 2021 నుండి 32.8



శాతం పెరిగింది. ఈ సంపద కేంద్రీకరణను తగ్గించడం కోసం పన్నుల విధానంలో మార్పులు చేయవలసిన అవసరం ఉంది. కానీ ప్రస్తుత పాలకుల పన్నుల విధానం అసమానతలు తగ్గించకపోగా మరింత పెంచేలా ఉన్నాయి. సంపన్నులపై పన్నులు వేయడం ద్వారా వచ్చిన ఆదాయం విద్య,వైద్యం, ఉపాధి వంటి ప్రజ అవసరాలపై ఖర్చు చేయడం ద్వారా ప్రజల ఆదాయాన్ని పెంచవచ్చు.కానీ పాలకులు ఒకవైపు పేదలపై పన్నులు ఎక్కువగా వేయడం, ప్రజా అవసరాలపై ఖర్చును తగ్గించడం, మరోవైపు కార్పొరేట్లకు రాయితీలు, రుణమాఫీలు చేయడం, ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడం వంటి విధానాల ద్వారా కార్పొరేట్ల వైపు నిలబడుతున్నారు. ఈ విధానాలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపకపోగా కారు చీకట్లను అలముకునేలా చేశాయి. ప్రజలు వాడుకునే నిత్యవసరాలపై పన్నులు పెంచడం అనేది అసమానతలకు దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ఎక్సైజ్ డ్యూటీని పెంచడం ద్వారా 2014–15లో 99వేలకోట్ల నుండి 2021 నాటికి 3.73లక్షల కోట్ల రూపాయలను ప్రజల నుండి వసూలు చేశారు.పెట్రోలు 79శాతం, డీజిల్ 101 శాతం, వంట గ్యాస్ 300శాతం ధరలు పెంచడం అనేది ఒక ఉదాహరణ మాత్రమే. పేదలు వారి సంపాదనలో అధికభాగం పన్నులకు చెల్లించవలసి వస్తుంటే వారి జీవన ప్రమాణాలు ఏ రకంగా మెరగవుతాయి? దిగువ 50 శాతం వంద మొదటి 10 శాతం మంది కంటే ఆరురెట్లు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారు. ఆహార, ఆహారేతర ఉత్పత్తులపై పన్నులలో 64.3 శాతం పన్నులు దిగువ 50 శాతం మంది ప్రజలు నుండే వసూలు చేస్తున్నారు. మొత్తం జిఎస్టీలో మూడింట రెండు వంతుల పన్నును దిగువ 50శాతం మంది నుండి మొదటి పది శాతం మంది నుండి మూడు శాతం నుండి నాలుగు శాతం పన్నులు మాత్రమే రాబట్టేలా పన్ను విధానాన్ని రూపొందించారు. పేదరిక స్థాయిని తగ్గించి చూపడం ద్వారా పేదలు తగ్గినట్లు చెబుతున్న లెక్కలలో బూటకాన్ని పోషక ఆహారంపై, విద్యా, వైద్యంపై వినియోగస్థాయిలు బట్టబయలు చేస్తున్నాయి. పోషకాహారంలో లోపంతో కూడిన వ్యాధులతో ప్రతిసంవత్సరం 1.7మిలియన్ల ప్రజలు చనిపోతున్నారంటేనే దేశంలోని పేదలపరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. భారతదేశంలోని బిలియనీర్లపై మూడుశాతం పన్నులద్వారా దేశం మొత్తం జాతీయ ఆరోగ్య పథకానికి మూడు సంవత్సరాలకు అవసరమైన నిధులను సేకరించవచ్చు. మొదటి పది శాతం మందిపై కేవలం ఐదు శాతం పన్ను ద్వారా ఐదు సంవత్సరాల పాటు దేశంలోని గిరిజనులందరికి ఆరోగ్యాన్ని అందించవచ్చు. దేశంలోని బిలియనీర్లపై కేవలం రెండు శాతం పన్ను ద్వారా మూడు సంవత్సరాల పాటు ఒక్కరు కూడా పోషకాహార లోపం లేకుండా చేయవచ్చు. మొదటి వంద మందిపై రెండు శాతం పన్ను ద్వారా జిడిపిలో ఆరోగ్యరంగంపై మూడుశాతం నిధులను ఖర్చుపెట్టవచ్చు. మొదటి పది మందిపై కేవలం ఐదు శాతం పన్నుల ద్వారా దేశంలో బడిబయట పిల్లలందరినీ పాఠశాలలో చేర్చి విద్య అందించవచ్చు. మొదటి పది మందిపై కేవలం ఒకశాతం పన్ను ద్వారా 13 సంవత్సరాల పాటు ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీచేసి నాణ్యమైన విద్య అందించవచ్చు. కానీ దీనికి విరుద్ధంగా కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతానికి తగ్గించారు. 14.5 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలను నిరర్థక ఆస్తుల పేరుతో రద్దు చేశారు. దేశ సంపదను సృష్టించే వారికి చేర్చకుండా ప్రజల జీవన ప్రమాణాలను, ఆనందాన్ని ఎలా పెంచగలం. ఈ అసమానతలతో దేశంలో ఆనందం ఆవిరై పోయింది. సంపదలో మా వాటా మాకే అని ఈ అసమాన తలకు కారణమైన నూతన ఆర్థిక సంస్కరణలు, ప్రైవేటీ కరణ విధానాలపై ప్రజలు పోరాడుతున్నారు. •

# బిజెపిలో చేరిన గాలి జనార్దన రెడ్డి

## కుటుంబసభ్యులతో కలిసి యెడియూరప్ప సమక్షంలో పార్టీలో చేరిక, కెఆర్‌పిపిని బిజెపిలో విలీనం

**బెంగళూరు, మార్చి 25:** మైనింగ్ దిగ్గజంగా పేరు పడిన మాజీ బిజెపినేత మళ్లీ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి తన కుటుంబసభ్యులు స్నేహితులతో సహా బిజెపిలో చేరారు. మాజీ సీఎం బివై యెడియూరప్ప సమక్షంలో ఆయన స్థాపించిన కల్యాణ రాజ్యప్రగతిపక్ష (కెఆర్‌పిపి) పార్టీని బిజెపిలో విలీనంచేస్తున్నట్లు ప్రకటించారు. రెండు దశాబ్దాలపాటు బిజెపిలో తనకు సంబంధాలున్నాయని, మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందన్నారు. ఆయన భార్య అరుణా లక్ష్మి, కుటుంబసభ్యులు మొత్తం బిఎస్ యెడియూరప్ప సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బివై విజయేంద్ర ఇతర నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలే కేంద్రహోం మంత్రి అమిత్‌షాను కూడా కలిసిన రెడ్డి తన ప్రాంతీయ పార్టీని బిజెపిలో విలీనంచేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఫిబ్రవరిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయన మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలికారు. ప్రధానిగా నరేంద్రమోడీని మూడోసారి చూడాలన్న లక్ష్యంతోనే తాను బిజెపిలో చేరుతున్నానన్నారు. ఎలాంటి బయటి



నుంచి మద్దతు వంటివి కాకుండా తాను నేరుగా బిజెపిలో చేరి పనిచేయాలనుకున్నట్లు తెలిపారు. తాను బిజెపిలోనే రాజకీయ జన్మఎత్తానని, అందువల్లనే అదేపార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. తన రాజకీయ ప్రగతికి యెడియూరప్ప పునాదులు వేసారన్నారు. అలాంటి నేత కుమారుడు విజయేంద్రతో కలిసి ఇపుడు పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా సేవలందిస్తానని ఎలాంటి షరతులు తనకు లేవని, ఎలాంటి అంచనాలుకూడా లేవని, పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా పనిచేస్తానన్నారు. నా రక్తంలో ఎప్పుడూ బిజెపి ఉందని, కొన్ని కారణాలరీత్యా తాను బయటికి వెళ్లానని, ఇపుడు మళ్లీ తన తల్లి ఒడిలోకి వస్తున్నట్లుగా ఉందన్నారు. 13 ఏళ్ల తర్వాత బిజెపి కార్యాలయానికి రావడం వల్ల ఎలాంటి బాధలేదని ఎంతో సంతోషంగా ఉందన్నారు. కల్యాణ కర్ణాటక ప్రాంతంలో బిజెపిని మరింత పటిష్టంచేసేందుకు గాలిజనార్ధన్ సేవలు వినియోగించుకుంటామని బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వం, బిజెపి సిద్ధాంతాలు నచ్చి రెడ్డి మళ్లీ పార్టీలో చేరారని, ప్రధానిగా మళ్లీ మోడీనే ఎన్నుకునేందుకు కర్ణాటక కృషికూడా ఎంతో కీలకమని అన్నారు. మొత్తం 28 లోక్‌సభ స్థానాలను గెలిపించి మోడీని మూడోసారి ప్రధానిగా చూస్తామన్నారు. మైనింగ్ కుంభకోణంలో జనార్ధన్‌ను సిబిఐ అరెస్టు చేసిన తర్వాత 12 ఏళ్లపాటు క్రియాశీలక రాజకీయాలకు జనార్ధన్ దూరంగా ఉంటూ వచ్చారు. 20189 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన సన్నిహితుడు మిత్రుడు బి.శ్రీరాములు కోసం మొలకల్మూరు నియోజకవర్గంలో ప్రచారం చేసారు. 2015లో బెయిల్‌పై వచ్చిన తర్వాత జనార్ధన్‌రెడ్డిన బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని కడప, అనంతపూర్‌జిల్లాలకు వెళ్లకూడదని సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ఈ షరతుల వల్లనే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కొప్పల్ జిల్లాలోని గంగావతినుంచి పోటీచేసారు. బిజెపి తనపట్ల అనుసరించిన వైఖరికి అసంతృప్తి చెందిన జనార్ధన్ కొత్తపార్టీని స్థాపించారు. కరుణాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, శ్రీరాములు వంటివారు మాత్రం బిజెపిలోనే ఉండిపోయారు.



# హోలీ పర్వదినాన విషాదం
# ఉజ్జయిని ఆలయంలో చెలరేగిన మంటలు
## 13 మంది అర్చకులకు గాయాలు

**భోపాల్, మార్చి 25:** హోలీ పర్వదినాన మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని మహాకాళేశ్వరాలయంలో విషాదం జరిగింది. గర్భగుడిలో భస్మహారతి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పదుల సంఖ్యలో పూజారులు, ఆలయ సిబ్బంది, భక్తులు గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం హోలీ సందర్భంగా మహాకాళేశ్వర్ ఆలయంలో భక్తులు రంగులతో మహాకాళుడి సమక్షంలో పండుగ సంబరాలు జరుపుకున్నారు. భస్మహారతి సందర్భంగా గులాల్ విసిరే సమయంలో మంటలు చెలరేగాయి. గర్భగుడి గుహ రూపంలో ఉండటంతో పూజారులు ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో 13మంది అర్చకులు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్షతగాత్రులను వెంటనే ఉజ్జయిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈఘటనలో భస్మ హారతి ప్రధాన పూజారి సైతం గాయపడ్డారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనపై విచారణకు మెజిస్ట్రియల్ విచారణకు ఆదేశించారు. హోలీ సందర్భంగా భక్తులు ఉత్సాహంతో పండుగ సంబరాలు జరుపుకుంటున్నారు. పాండే, అర్చకులు, భక్తులు కూడా స్వామిపై పూలు, రంగులు జల్లి భస్మ హారతి నిర్వహించి హోలీ ఆడారు. ఆదివారం సాయంత్రం నుంచే హారతి సందర్భంగా భక్తులు తమ భక్తిని చాటుకుని ఆలయ ప్రాంగణంలో హోలికా దహనం నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవుడి నామస్మరణతో నృత్యాలు చేస్తున్నారు. పూజారులు 51 క్వింటాళ్ల పూలతో మహాకాళ స్వామికి హోలీ నిర్వహించారు. భస్మ హారతిలో పాల్గొనేందుకు భారతదేశం సహా విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రాత్రి నుంచి మహాకాల్ ఆలయానికి చేరుకున్నారు. దీంతోహోలీ సందర్భంగా జ్యోతిర్లింగ మహాకాల్ ఆలయంలో ఉత్సవాలు సందడిగా మారాయి. ఈ పండుగను ఆస్వాదించడానికి ఉత్సాహభరితమైన భక్తులు ఆలయం వద్ద భారీగా గుమిగూడారు. దీంతో ఆలయ పరిసరాలు కీర్తనలు, నృత్యాలతో కోలాహలంగా మారాయి.

ఈ క్రమంలో భక్తులు ఒకరి నొకరు గులాల్‌తో రంగులు చల్లుకుంటున్నారు. దేశంలోనే మొదటగా ఈ ఆలయ ప్రాంగణంలో హోలీ పండుగ జరుపుకోవడం విశేషం. ఈ క్రమంలో మంటలు చెలరేగి పండుగ రోజు విషాదం చోటు చేసుకుంది.



### లోక్‌సభ స్పీకర్‌పై వసుంధరరాజే
# విధేయుడి పోటీ
### కాంగ్రెస్ అభ్యర్థుల ఆరో జాబితా వెల్లడి
### రసవత్తరంగా రాజస్థాన్ ఎన్నికల రంగం

**న్యూఢిల్లీ, మార్చి 25:** కాంగ్రెస్‌పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఆరో జాబితాను విడుదలచేసింది. ఈసారి కీలక స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను ప్రకటించింది. రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ప్రస్తుత లోక్‌సభ సభ్యుడు ఓంబిర్లాపై ప్రహ్లాద్ గుంజాల్‌ను పోటీకి దించింది. అలాగే అజ్మేర్ స్థానంలో రామచంద్రచౌదరి, రాజ్‌షమంద్ స్థానంలో సుదర్శన్‌రావత్; భిల్లావారానుంచి దామోదర్ గుర్జార్, తిరునల్వేలినుంచి సి రా బర్ట్‌బ్రూస్‌లకు పార్టీ టికెట్లు ఇచ్చింది. రెండు రోజులక్రితమే గుంజాల్ జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సీఎం అశోక్ గెహ్లోత్; పార్టీ రాజస్థాన్ చీఫ్ గోవింద్ సింగ్ దోతాస్రాలసమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. రెండురోజులకే అయనకు కీలకమైన లోక్‌సభ స్పీకర్‌పోటీచేసే కోట స్థానం దక్కింది. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజేకు అత్యంత విధేయుడిగా కొనసాగిన గుంజాల్ కోటా ఉత్తర స్థానంనుంచి రెండుసార్లు గెలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గుంజాల్ రాకతో హదోతి ప్రాంతంలో పార్టీకి ఎంతోప్రయోజనం కలుగుతుందని పార్టీ నేతలు చెపుతున్నారు. ఈ జాబితాతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ మొత్తం 190 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# మహువాపై రాజమాత పోటీ!

## బెంగాల్ కృష్ణనగర్‌పై బిజెపి నజర్

**కోల్‌కత్తా, మార్చి 25:** పార్లమెంటులో బహిష్కరణ వేటు పడిన ఎంపి మహువా మొయిత్రాపై ఇపుడు రాజకుటుంబీకురాలిని పోటీకి దించి బిజెపి తన పతాకస్థాయి రాజకీయాలను ప్రారంభించింది. కృష్ణనగర్ రాజమాత కుటుంబీకురాలు అమృతారాయ్‌ను బిజెపి ఎన్నికల్లో కృష్ణనగర్ లోక్‌సభ స్థానంనుంచి పోటీకి దించింది. ఈ స్థానంనుంచేప్రాతినిధ్యం వహిస్తున్న మహువా అవినీతి ఆరోపణల వివాదాలపై గత ఏడాది బహిష్కరణకు గురయానయరు. ఆదివారం రాజ్‌మాతా అమృతారాయ్‌ను బిజెపి ఐదోజాబితాలోప్రకటించింది. ఓపక్క సిబిఐ అధికారులు తమ కోల్‌కత్తా నివాసాల్లో సోదాలుచేయడం, మరోపక్క కృష్ణనగర్ టిఎంసి అభ్యర్థిగా ఆమె పోటీలోకి రావడం అటు టిఎంసి, ఇటు బిజెపి వర్గాల్లో అనూహ్యపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 49 ఏళ మొయిత్రా 2019 లోక్‌సభ ఎన్నికల్లో సులువుగా గెలిచారు. 60 వేల ఓట్ల తేడాతో ఆమె బిజెపి చెందిన కల్యాన్ చౌబేను ఓడించారు. ఈమాజీ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ ఎంపిగానే కాకుండా నియోజకవర్గంలోను, పార్లమెంటులో కూడా తన ఆవేశపూరితమైన ప్రసంగాలతో అందరినీ ఆకర్షించారు. వాడివేడి పదజాలం వినియోగిస్తూ సోషల్‌మీడియాలోకూడా చురుకుగా ఎదిగారు. 2009 నుంచి కృష్ణనగర్ టిఎంసి ఖాతాలోనే ఉంది. తపస్‌పాల్ సిపిఎంఅభ్యర్థిగా 1971 నుంచి 1999వరకూ కొనసాగారు. టిఎంసి తపస్ నుంచి తన ఖాతాలో వేసుకుంది. ఈసారి ఎన్నికల్లో గట్టిపోటీ ఉంటుందని అంచనా. రాజరిక కుటుంబం రాజ్‌మాతకు ఉన్న పలుకుబడి పరపతి వంటివి తమ అభ్యర్థి విజయానికి దోహదంచేస్తాయని అంచనావేసి బిజెపి అమృ



తారాయ్‌ను దించింది. పార్లమెంటులో ప్రశ్నించేందుకు వ్యాపార వేత్త దర్శన్ హీరా నందాని నుంచి రెండుకోట్ల నగదు, విలాసవంతమైన బహుమతులు లగ్జరీ కార్లు తీసుకున్నారన్న ఆరోపణలపై పార్లమెంటు నైతిక విలువల కమిటీ విచారణచేసి ఆమెపై క్రమశిక్షణకు సిఫారసులు చేసింది. బెంగాల్‌లో టిఎంసి ఇపుడు సొంతంగా పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. సిపిఐఎం, కాంగ్రెస్ అభ్యర్థులతో డీల్ లేకపోవడంతో టిఎంసి సొంతంగానే నడుస్తోంది. 42 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకుంటామని చెపుతోంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల తర్వాత అత్యంత కీలకంగా బెంగాల్ కొనసాగుతోంది. బిజెపికి కూడా ఇపుడు బెంగాల్ అత్యంత కీలకంగా మారుతోంది. గత ఎన్నికల్లో 17 స్థానాలు సాధించిన బిజెపి ఈసారి మొత్తం లాగేసుకోవాలని చేస్తున్న బిజెపి యత్నాలను టిఎంసి ఎలా తిప్పికొడుతుందో చూడాల్సిందే.

# క్రిమిసంహారక మందు తాగి తమిళనాడు ఎంపి ఆసుపత్రిపాలు

**చెన్నై, మార్చి 25:** ఎండిఎంకె పార్టీ నేత, ఈరోడ్ లోక్‌సభ ఎంపి ఎ.గణేశమూర్తి అనారోగ్యంతో ఆసు పత్రిలో చేరారు. క్రిమిసంహారక మందు తాగిన ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. క్రిమిసంహారక మందు తాగినట్లు ఆయన స్వయంగా కుటుంబసభ్యులకు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఆ తరువాత తీవ్ర అస్వస్థతకు లోనై, వాంతులు చేసుకున్న ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారని అన్నారు. అనంతరం అక్కడి నుంచి కోయంబత్తూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎ. గణేశమూర్తిని ఎండిఎంకె నేత దురైవైకో పరామర్శించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని, వైద్యులు ఎక్మో ట్రీట్‌మెంట్ ఇస్తున్నారని



చెప్పారు. రాష్ట్రఅర్బన్ డెవలప్‌మెంట్, హౌసింగ్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి ఎస్.ముత్తుస్వామి, మొదకురచి బిజెపి ఎమ్మెల్యే డా.సి. సరస్వతి, ఎఐఎడిఎంకెకు చెందిన కె.విరామలింగం కూడా ఆసుపత్రికి వెళ్లి గణేశమూర్తి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

# అభ్యర్థి, ప్రత్యర్థులు కుటుంబసభ్యులే!

### బారామతిలో అజిత్, శరద్ ఎన్సీపీ అభ్యర్థుల పోటాపోటీ

**బారామతి, మార్చి 25:** మహారాష్ట్రలోని బారామతి రాజకీయాలు రానురాను తారస్థాయికి వెళ్లాయి. మహారాష్ట్రకు చక్కెరపాత్రగా అభివర్ణించే బారామతి స్థానంలో ఇపుడు కుటుంబ రాజకీయ పోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంనుంచే ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ ఆరుపర్యాయాలు గెలిచారు. ఈ నియోజకవర్గంలో పవార్ కుటుంబీకులకే మంచి పట్టు ఉంది. చక్కెర ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండే ఈ నియోజకవర్గంలో ప్రస్తుత ఎంపి సుప్రియా సూలే గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ఓపక్క అజిత్‌వర్గం, శరద్ వర్గం అంటూ వచ్చిన చీలికలు ఇపుడు సుప్రీం కోర్టు తలుపుతట్టిన సంగతి తెలిసిందే. మరోపక్క రాజకీయాలు కూడా ఈ చీలికలను మరింత పెంచుతున్నాయి. సుప్రియా సూలేపై మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సతీమణి సునేత్ర పోటీచేస్తున్నారు. 1996 నుంచి 2004వరకూ నిరాఘాటంగా ఎన్నికయిన శరద్‌పవార్‌కు ఇపుడు ఈ నియోజకవర్గంలో అభ్యర్థిని గెలిపించుకోవడం ప్రతిష్టాత్మకంగా మారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఎన్సీపీని స్థాపించిన తర్వాత కూడా 1999 నుంచి 2004వరకూ శరద్‌పవారే ఎన్నికవుతూ వచ్చారు. పార్టీ రహితంగా పవార్ వెంటనే బారామతి ప్రజలు నడుస్తూ వచ్చారు. 2009 నుంచి బారామతి నుంచి ఇప్పటివరకూ పార్టీయేతర అంటే బిజెపికానీ, శివసేన అభ్యర్థికానీ గెలిచిందిలేదు. సుప్రియా సూలే ఈసారి నాలుగోసారి ఎన్నికయ్యేందుకు నియోజకవర్గంలో కష్టపడుతు



న్నారు. బిజెపికి చెందిన కంచన్ రాహుల్‌కుల్‌ను 2019 ఎన్నికల్లో ఆమె 1.5 లక్షల ఆధిక్యంతో ఓడించారు.చ అయితేనాలుగోసారి ఆమెకు గెలుపు అంత సులువుకాదని తెలుస్తోంది. బాబాయి అజిత్‌పవార్ చీలిక వర్గంగా ఏర్పడి బిజెపితో జట్టుకట్టి డిప్యూటి సిఎం పదవిని పొందడంతో ఇపుడు ఎన్నికల్లో తన అభ్యర్థులను గెలిపించుకోవడంకోసం కృషిచేస్తున్నారు. బారామతి స్థానంనుంచే ఈసారి తన సతీమణి సునేత్రను పోటీకి దించారు. వాస్తవానికి అజిత్ ఫవార్ పోటీచేయాల్సి ఉన్నా డిప్యూటి సిఎం పదవి వదులుకోవాల్సి ఉంటుంది. అందువల్ల ఇపుడు బారామతితోపాటు తన బాధ్యతగా ఎన్సీపీ అభ్యర్థులను గెలిపించి బిజెపికి మద్దతును పెంచాల్సిన అవసరం ఉంది. మొత్తం 48 స్థానాల్లో 45స్థానాలను ఎన్సీపీ, షిండే శివసేన, బిజెపి అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. అభ్యర్థులందరూ కూడా బారామతిలోని హనుమాన్ మందిరం వద్ద ఎదురుపడ్డారు. వీరిలో సుప్రియాసూలే, సునేత్రలు కూడా ఎదురుపడటంతో ఒకరినొకరు హత్తుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎన్నికల ప్రచారానికి ముందు ఈ హనుమాన్ మందిరానికి రావడం పవార్ కుటుంబీకులకు రివాజుగా వస్తోంది. తన తండ్రి శరద్‌పవారత్‌తోపాటు ఆమె మేనల్లుడు రోహిత్ పవార్ కూడా ఆమె తరపున ప్రచారంచేస్తున్నారు. రోహిత్‌ను ఇటీవలే ఈడీ అధికారులు ప్రశ్నించారు. అయినా కూడా వెనక్కి తగ్గని శరద్ పవార్ వర్గం ఎన్నికల్లో తమ బలాబలాలను పరీక్షించుకోనున్నారు. ప్రచారంలో కూడా సుప్రియా సూలే తన ప్రత్యర్థి సునేత్రపై ఎక్కడా ఆరోపణలుచేయకుండా కేవలం అజిత్ పవార్ ఎన్సీపీ, షిండే శివసేన, బిజెపిలపైనే ధ్వజమెత్తుతున్నారు.

ఇదిలా ఉంటే శివసేన నాయకుడు విజయ్ శివ్‌తారే తాను కూడా బారా మతినుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఎన్నికల్లో పురందర్‌నుంచి పోటీచేసి ఓటమి పాలయిన శివ్‌తారే ఈసారి బారామతిలో పోటీ చేస్తానని ప్రకటించడంతో ఎంవిఎ కూటమికి బ్రేకులు పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే తన నిర్ణయంలో ఎలాంటి ప్రతీకారేచ్ఛలేదని ప్రకటించారు. మే ఏడవ తేదీ జరిగే ఎన్నికల్లో బారామతి పోలింగ్ జరుగుతుంది.

# లండన్‌లో రోడ్డు ప్రమాదం.. భారతీయ పిహెచ్‌డి విద్యార్థిని మృతి

**లండన్, మార్చి 25:** లండన్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో భారత్‌కు చెందిన చేష్టా కొచ్చర్ దుర్మరణం చెందారు. 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో ఆమె పిహెచ్‌డి చేస్తున్నారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ మాజీ సిఇఒ అమితాబ్ కాంత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గతంలో ఆమె నీతి ఆయోగ్‌కు సంబంధించిన ఓ ప్రాజెక్ట్ కోసం పనిచేశారు. చేష్టా కొచ్చర్ నీతి ఆయోగ్‌లో 'లైఫ్' ప్రోగ్రాంపై పనిచేశారు. బిహేవియరల్ సైన్స్‌లో పిహెచ్‌డి చేయడానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు వెళ్లారు. సైక్లింగ్‌చేస్తుండగా, జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. చాలా తెలివైనది. ధైర్యవంతురాలు. చాలా త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అని అమితాబ్ కాంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మార్చి 19న ఎల్‌ఎస్‌ఇ నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా, ఓ ట్రక్కు ఢీకొన్నట్లు కుటుంభసభ్యులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమె భర్త ప్రశాంత్ కొంత దూరంలోనే ఉన్నారు. వెంటనే



వచ్చి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, అప్పటికే మృతి చెందారు. ఆమె తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ మృతదేహాన్ని తీసుకురావడానికి లండన్‌కు చేరుకున్నారు. గురుగావ్‌లో నివాసముండే చేష్టా, సెప్టెంబరులోనే పిహెచ్‌డి కోసం అక్కడికి వెళ్లారు. గతంలో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయం, అశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారు. 2021-23 మధ్య నీతి ఆయోగ్‌లోని నేషనల్ బహేవియరల్ ఇన్‌సైట్స్ యూనిట్‌లో సీనియర్ సలహాదారుగా సేవలందించారు.

### 'ఖేలా హొబే' సృష్టికర్తపై కోల్‌కతా హైకోర్టు మాజీ జడ్జి పోటీ

**కోల్‌కతా,మార్చి 25:** లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఐదో జాబితాలో భాగంగా బిజెపి ప్రకటించిన పశ్చిమబెంగాల్ అభ్యర్థుల పేర్లు ఆసక్తి రేపుతున్నాయి. ఇటీవల జడ్జి పదవికి రాజీనామా చేసిన కోల్‌కత్తా హైకోర్టు మాజీ జడ్జి అభిజత్ గంగోపాధ్యాయ్ మేదినీపూర్ జిల్లా టమ్లుక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి టిక్కెట్ ఇచ్చింది. ఈయన మీద తృణమూల్ కాంగ్రెస్ తరపున స్టూడెంట్ నేత, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి గెలుపునకు కారణమైన 'ఖేలాహొబే' క్యాంపెయిన్ సృష్టికర్త



దేబాన్షు భట్టాచార్య పోటీచేస్తున్నారు. బెంగాల్‌లో 2021లో జరిగిన టీచర్ల నియామకంలో పెద్ద కుంభకోణం జరిగిందని పేర్కొంటూ అప్పట్లో హైకోర్టు జడ్జిగా ఉన్న గంగోపాధ్యాయ్ సిబిఐ విచారణకు ఆదేశించారు. ఈ ఆదేశాలపై టిఎంసి అధినేత మమతాబెనర్జీ గంగోపాధ్యాయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి తరపున ఆ జడ్జి ఎక్కడి నుంచి పోటీ చేసినా ఓడిస్తానని, ఇందుకోసం ఉద్యోగాలు కోల్పోయిన విద్యార్థులనే అక్కడికి పంపుతానని ప్రకటించారు. తాజాగా గంగోపాధ్యాయ్‌కి బిజెపి టిక్కెట్ ఇవ్వడంతో టిఎంపి ఆరోపణలకు బలంగా చేకూరింది. రానున్న ఎన్నికల్లో టిఎంసి స్టూడెంట్ నేతపై మాజీ జడ్జి గెలుస్తారా లేదా అన్నది తెలియాలంటే ఫలితాల దాకా వేచి చూడాల్సిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఖేలాహొబే పాట జనాల్లో నాని టిఎంసి గెలుపులో కీలక పాత్ర పోషించింది.

# ఐర్లాండ్ ప్రధానిగా భారత సంతతి వ్యక్తి ఎంపిక

**డుబ్లిన్, మార్చి 25:** భారత సంతతికి చెందిన మరో వ్యక్తి ఇప్పుడు ఐర్లాండ్ దేశానికి ప్రధానిగా ఎంపికయ్యారు. ఇప్పటికే బ్రిటన్ సహా పలు దేశాల్లో కీలక పదవుల్లో ఉన్న భారతీయులు ఇప్పుడు ఐర్లాండ్‌లో కూడా కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సైమన్ హారిస్ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. లియో వరద్కర్ రాజీనామా తర్వాత, 37 యేళ్ల యువ నేతకు బాధ్యతలు అప్పగించారు. పాలించే ఫెన్‌గేల్ పార్టీకి కొత్త నాయకుడిగా ఎన్నికైన తర్వాత హారిస్ ఇప్పుడు దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానిగా అవతరించారు. 37 యేళ్ల సైమన్ హారిస్, లియో వరద్కర్ స్థానంలో ఆదివారం పార్టీ నాయకుడిగా నియమితులవడం తన జీవితంలో గొప్ప గౌరవమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో తనను ఎన్నుకున్న వారికి హారిస్ కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని తిరిగి చెల్లిస్తానని అన్నారు. నిజానికి లియో వరద్కర్ అనూహ్యంగా బుధవారం రాజీనామా చేశారు. పార్టీ మరొక నాయకుడి ఆధ్వర్యంలో నడుస్తుందని చెప్పారు. ఆ క్రమంలో ఫైన్ గేల్ సంకీర్ణ భాగస్వాముల మద్దతు కారణంగా, హారిస్ రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ అతి పిన్న వయస్కుడైన ప్రధానిగా ఎంపికయ్యారు. ఇక సైమన్ హారిస్ పార్టీ యువజన విభాగం నుంచి పట్టభద్రుడయ్యాడు. చిన్న వయసు నుంచి రాజకీయాల్లో చురుకుగా ఉన్నాడు. తన గ్రాడుయేషన్ డిగ్రీని పూర్తి



చేయనప్పటికీ, అతను అంకితమైన రాజకీయ నాయకుడిగా స్థిరపడ్డాడు. పార్టీలో వివిధ పాత్రలు పోషించారు. హారిస్ 2016 నుంచి 2020 మధ్యకాలం వరకు కీలకమైన కాలంలో ఐర్లాండ్ ఆరోగ్యమంత్రిగా పనిచేశారు. కరోనా మహమ్మారి సమయంలో కీలక పాత్రం పోషించారు. ఆ తర్వాత ఉన్నత విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ప్రశంసలు దక్కించుకున్నారు.

### ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు..
# తమిళనాడు మంత్రిపై కేసు

**చెన్నై, మార్చి 25:** ప్రధానమంత్రి నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ తమిళనాడు మంత్రిపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా ఆర్.రాధాకృష్ణన్‌పై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఏప్రిల్ 19న అక్కడ 39 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మార్చి 22న తండుపాతులో జరిగిన డిఎంకె కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి రాధాకృష్ణన్, ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దివంగత ముఖ్యమంత్రి కామరాజ్‌ను ప్రధాని మోడీ ప్రశంసించడంపైనా ఆయన విరుచుకుపడ్డారు.



ఈ క్రమంలో అసభ్య పదజాలాన్ని ఉపయోగించారు. ఇదే విషయాన్ని రాష్ట్ర బిజెపి నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి రాధాకృష్ణన్ ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈసీతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన పోలీసులు సదరు మంత్రిపై కేసు నమోదు చేశారు.

# జెపినడ్డా సతీమణి టయోటా ఫార్చ్యూనర్‌కారు చోరీ

**న్యూఢిల్లీ, మార్చి 25:** బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా భార్య మల్లికా నడ్డా కారును దుండగులు ఎత్తుకుపోయారు. ఈ కారుదొంగతనం ఈనెల 19వ తేదీజరిగింది. ఢిల్లీలోని గోవిందపురి ప్రాంతంలో ఈకారు దొంగతనానికి గురైనట్లు కారుడ్రైవర్ తెలిపాడు. కారుచోరీ అయిన తర్వాత వెతికిన డ్రైవర్ ఎంతకూ కనిపించకపోవడంతో నడ్డా భార్యకు చెప్పాడు. దీనితో వారు పోలీసులకు ఫిర్యాదుచేసారు. రంగంలోకి దిగిన పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేసి కారును వెతికే పనిలోపడ్డారు. ఈ క్రమంలోనే ఆ కారు చోరీకి గురైన ప్రాంతంలో సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. మల్లికానడ్డాకు చెందిన టయోటా ఫార్చునర్ కారునుడ్రైవర్ జోగిందర్ సర్వీసింగ్‌కు తీసుకెళ్లాడు. సర్వీసింగ్ పూర్తి చేసుకుని కారును నడ్డా ఇంటికి చేరుకునే సమ యంలో దారిమధ్యలో తన ఇల్లు ఉండటంతో అక్కడ కారును నిలిపి ఇంట్లోకి వెళ్లాడు. భోజనంచేసి బయటికవచ్చి చూసేసరికి ఆకారు కనిపించలేదు. కారుకోసం తిరిగినా ఎక్కడా కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.

# ఒకే రోజు రెండు రష్యా నౌకలను ధ్వంసం చేసిన ఉక్రెయిన్!

**మాస్కో, మార్చి 25:** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నల్లసముద్ర దళంలోని రెండు కీలక నౌకలను కీవ్ దళాలు ఒకే రోజు ధ్వంసం చేశాయి. ఈ విషయాన్ని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ విభాగం ప్రకటించింది. యమాల్, ఆజోవ్ ల్యాండింగ్ షిప్స్‌ను పేల్చివేసినట్లు తెలిపింది. మరోవైపు యూకే రక్షణ మంత్రి గ్రాంట్ షాంప్స్‌ను మాట్లాడుతూ ఉక్రెయిన్ చర్య చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. 'పుతిన్ నల్ల సముద్రం నుంచి సురక్షితంగా పోరాడే అవకాశం లేదు 1783 నుంచి రష్యా బ్లాక్ సీ దళం నిర్వహిస్తున్నా ప్రయోజనం లేదు' అని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిని ప్రపంచం తట్టుకోలేదని షాంప్స్ పేర్కొన్నారు. రష్యా దాడులను తట్టుకొనేలా కీవ్‌కు తాము అండగా ఉంటామన్నారు. తాజా దాడితో రష్యాకు ఇక కేవలం మూడు ల్యాండింగ్ షిప్‌లు మాత్రమే నల్ల సముద్రంలో మిగిలినట్లైంది. యుద్ధం మొదలు సమయంలో మాస్కో వద్ద ఇటువంటివి 13 నౌకలు ఉండేవి. మరోవైపు రష్యా నియమించిన సెవస్టపోల్ గవర్నర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ దాడిలో స్థానిక నివాస భవనాలు, రవాణా వ్యవస్థలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించవద్దని ప్రజలను కోరారు. 17 బస్సులు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఇక కీవ్ ప్రయోగించిన 10 క్షిపణులను కూల్చివేశామని చెప్పారు. యుద్ధం మొదలైన నాటి నుంచి దాదాపు 20 రష్యా యుద్ధ నౌకలను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది.





వేదాంత సభల్లో యజ్ఞం నిర్వహిస్తున్న సామల రంగారెడ్డి

# హైదరాబాద్‌లో ఘనంగా సనాతన వేదాంత జ్ఞానసభలు ప్రారంభం

**హైదరాబాద్(సరూర్‌నగర్), మార్చి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలోని బాలా పూర్‌లో సోమవారం 98వ శ్రీసనాతన వేదాంత జ్ఞానసభలు ఘనంగా ప్రారంభమ య్యాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొట్టమొదటి సారిగా హైదరాబాద్ ప్రాంతం లో సభలు జరుగుతుండడం విశేషం. బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోని ఎస్‌పిఆర్ కన్వెన్షన్ (శ్రీలక్ష్మీ కన్వెన్షన్ యూనిట్) యాజమాన్యం సహకారంతో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహా సభ, శ్రీ మళయాళ స్వాముల భక్త బృందముల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఈ వేదాంత జ్ఞానసభలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరయ్యారు. సోమవారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజతో జ్ఞానసభలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఏర్పేడు శ్రీవ్యాసాశ్రమ వ్యాసపీఠాధిపతి పరిపూర్ణానందగిరిస్వామి ప్రణవ పతాకావిష్కరణ, కాశెట్టి వీరమణి, పాండుగుప్త అఖండజ్యోతి ప్రజ్వలన, సామల వినోద, రంగారెడ్డి యజ్ఞేశ్వర ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం గంగాపురం మళ యాళస్వామి లక్ష్మీనారాయణాశ్రమం పీఠాధిపతి పరమాత్మానందగిరిస్వామి వారు భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అదేవిధంగా దేవీఉపాసకులు మురుకుంట రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో నవగ్రహ యజ్ఞాలు జరిపారు. మొదటిరోజు వేదాంత సభలకు హాజరైన మాజీ డిజిపి కె.అరవింద్‌రావును హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్తా, కన్వీనర్ కాశెట్టి పాండుగుప్త, మీడియా కన్వీనర్ కె.వెంకటేశ్ మేరులు సన్మానించారు.

# ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాబుమోహన్‌ను నియమించిన కెఏ పాల్

**హైదరాబాద్ (సంజీవరెడ్డి నగర్), మార్చి 25, ప్రభాతవార్త:** ప్రజాశాంతి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ మంత్రి, సినీ నటుటు బాబుమోహన్‌ను ప్రజా శాంతి పార్టీ అధినేత కే.ఏ.పాల్ నియమించారు. హైదరాబాద్ అమీర్‌పేటలోని ప్రజా శాంతి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోర్కె మేరకు తెలంగాణలోని మొత్తం 17 స్థానాలలో అభ్యర్థులను నిలబెడుతున్నామని తెలిపారు.
ప్రజా శాంతి పార్ట తరుపున తొలి అభ్యర్థిగా వరంగల్ స్థానానికి బాబుమోహన్‌ను ఇప్పటికే ప్రకటించామన్నారు. ప్రజా శాంతి పార్టీలో బాబుమోహన్ చేరిన తరువాత అనేక మంది పార్టీలో చేరేందుకు వస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపి ఓటు బా ్యంక్ లేదని, అందుకే కాంగ్రెస్‌లో నలుగురు ఏక్ నాథ్ షిండేలను తయారు చేసిందని కె.ఏ.పాల్ ఎద్దేవ చేశారు. వీరిలో రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడి , కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారని, మరో నేత కూడా షిండే అయ్యే అవకాశం ఉందని తెలిపారు. వంద యేండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ మంచినీరు కూడా ఇవ్వలేదన్నారు. అదే విధంగా విద్యుత్ కోతలు కూడా మొదలైయ్యాయని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

# కూకట్‌పల్లి వన్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి హోలీ సంబరం



**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త:** మల్కాజిగిరి పార్ల మెంట్ పరిధిలోని కూకట్‌పల్లి వన్ సిటి గేటెడ్ కమ్యూనిటీలో హోలి సంబరాల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పట్నం సునీతా మహేం దర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ లోక్‌సభ ఎన్నికలు దేశానికి ఎంతో ముఖ్య మైనదని ప్రజలు ఆలోచించి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. దేశానికి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ఆమె కోరారు. పండగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని మన సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయని ఆమె అన్నారు.స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు కాలనీవాసులు అందరు కలిసి హోళీ పండుగ చేసుకున్నారు.

# అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

## వరుస ప్రమాదాలపై మంత్రి కొండా సురేఖ ఆందోళన

## క్విక్‌రెస్పాన్స్ టీమ్‌లను అప్రమత్తం చేయాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** తెలంగాణ అడవుల్లో వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి మొదలైనప్పటి నుంచి వరుజగా జరుగుతున్న ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖను ఆదేశించారు. ఈ మధ్యకాలంలో అమ్రాబాద్, కవ్వాల్, తాడ్వాయి, ఇల్లందు తదితర ప్రాంతాలలో అటవీ ప్రమాదాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందని తెలిపారు. ఈ అటవీ ప్రమాదాల వల్ల వన్య ప్రాణులతో పాటు విలువైన అటవీ సంపదకు ఎక్కువగా నష్టం జరిగే అవకాశం ఉన్నందున అటవీ శాఖతో పాటు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాల కారణంగా పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని విపత్తుల బారిన పడుతున్నామనీ, అడవులను కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అటవీ ప్రాంతాల గుండా ప్రమాణం చేసే వారు సైతం అప్రమత్తంగా ఉండాలనీ, వేసవిలో అడవుల్లో వంట చేయడం, సిగరెట్, బీడీ పీక లాంటివి పడేయడం చేయవద్దని కోరారు. మానవ నిర్లక్ష్యం వల్లే అటవీ అగ్ని ప్రమాదాలు ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నందున తగిన జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే, అటవీ శాఖ వద్ద ఉన్న అగ్ని ప్రమాద నివారణ యంత్రాలపై మంత్రి అధికారులతో ఈ సందర్భంగా ఆరా తీశారు. ప్రస్తుతం అటవీ అగ్ని ప్రమాదాల నివారణ కోసం ఉన్నటువంటి ఎక్విప్‌మెంట్ ఎలా ఉంది ? వీలైనంతగా ప్రమాదాలను అరికట్టడానికి మరింతగా ఏం చేయాలన్న ప్రతిపాదనలపై మంత్రి ఫోన్ ద్వారా అధికారులతో చర్చించారు. కాగా, పీసీసీఎఫ్ డోబ్రియాల్‌తో మాట్లాడిన మంత్రి కొండా సురేఖ అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలనీ, అగ్ని ప్రమాదాల రిపోర్టు అందగానే క్విక్ రెస్పాన్స్ టీంలను అప్రమత్తం చేసి వీలైనంత త్వరగా ప్రమాద ప్రాంతాలకు చేరి అగ్గిని నివారించే చర్యలు తీసుకోవాలనీ, ఇందుకోసం స్థానికుల సహకారం కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పీసీసీఎఫ్ డోబ్రియాల్‌కు సూచించారు.

# తెలుగు నాటకరంగ అభ్యున్నతే రసరంజని ధ్యేయం

## సంస్థ అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి



జ్యోతి వెలిగించి నాటకోత్సవాలను ప్రారంభిస్తున్న రమణాచారి, హరికృష్ణ, దీపికారెడ్డి, కృష్ణయ్య, కామేశ్వరరావు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 25, ప్రభాతవార్త :** రసరంజని నాటక సంస్థ తెలుగు నాటకరంగ అభ్యున్నతే ధ్యేయంగా ఆవిర్భవించి రంగస్థలాన్ని పదిలపరిచి ప్రోత్సహిస్తూ రాబోయేతరాలకు అందించాలన్న లక్ష్యంతో మూలాధారమైన రంగస్థల ప్రముఖులు గరిమెళ్ల రామమూర్తి, ఆచార్య మొదలి నాగభూషణశర్మ, జె.వి.సోమయాజులు, చాట్ల శ్రీరాములు, దుగ్గిరాల సోమేశ్వరరావు తదితర మహోన్నతులచే 1993 మార్చి 8న ప్రారంభించి గత మూడుదశాబ్దాలుగా నాటకరంగ అభ్యున్నతికి కృషిచేయడానికి పునాది కిమ్స్ అధినేత, కళా సాహిత్యాభిమాని బొల్లినేని కృష్ణయ్య అని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు,
రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. రసరంజని 31వ వార్షికోత్సవం, ప్రపంచ రంగస్థల దినోత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నేటినుండి 3రోజులపాటు ప్రతీరోజూ 6.30గంటలకు ప్రారంభమయ్యే రసరంజని నాటకోత్సవాలను రమణాచారి విశిష్ట అతిథులు బొల్లినేటి కృష్ణయ్య, డా. మామిడి హరికృష్ణ, దీపికారెడ్డి, ఎం.కామేశ్వరరావు, మోహన్‌సేనాపతి, నటరాజ్‌లతో జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభిం చారు. బొల్లినేని కృష్ణయ్య భారతదేశంలో వేళ్లానుకొని అద్భుతంగా విరాజిల్లుతున్న కళారంగానికి ప్రభుత్వాలపరంగా అందాల్సి న సహాయసహకారాలు విదేశాల్లో లభిస్తున్నట్లు లేకపోవడంతో గొప్పగా రాణించడలేకపోతు న్నామని ఆవేదన వ్యక్తపరి చారు. ఈ సంవత్సరం ప్రపంచ రంగస్థల థీమ్ థియేటర్ అండ్ కల్చర్ ఆఫ్ పీస్ అని తెలిపిన మామిడిహరికృష్ణ తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత కళలకు ఇతోధికంగా ప్రోత్సాహకం అందిస్తుందని, ఇకముందు కూడా కొనసాగుతుందన్నారు. ముట్నూరి కామేశ్వరరావు కార్యదర్శి నివేదికను సమర్పించిన అనంతరం అభ్యుదయ నటసమాఖ్య హైదరాబాద్ ఆధ్వర్యంలో తులసి బాలకృష్ణ రచన దర్శకత్వంలో రూపొందిన మితిమీరిన అహంకారం, కోసం, దురుసుదనం, కట్టుబాట్లు ఎంతటివారి జీవితంలోనైనా దారుణ పనిణామాలకు దారితీస్తాయనే హెచ్చరికని సమాజానికి సందేశంగా అందిస్తూ అపరాధ పరిశోధక నాటకం నివురు అద్భుతంగా ప్రదర్శింపబడి ప్రశంసలందుకుంది.

# హిందువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (బోడుప్పల్), మార్చి 25, ప్రభాతవార్త :** అమాయకులైన హిందువులపై అకారణంగా దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల మేకల మండి వద్ద మసీదు సమీపంలో నివసించే వారిపై ఓ వర్గం వారు దాడి చేశారనే విషయం తెలుసుకున్న కిషన్ రెడ్డి సోమవారం సాయంత్రం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. బాధితులను పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారణంగా దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు బాధితులకు రక్షణ కల్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి బాధితులను పరామర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వివిఎస్‌ఎస్ ప్రభాకర్, స్థానిక బిజెపి నాయకులు ఏర్పుల మహేష్, మిరుపటి జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కేంద్రంపై ఒత్తిడి పెంచుతాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల అనంతరం కొత్తగా ఏర్పడే ఇండియా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కలను సాకారం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామి ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ ఎన్నికల నినాదంగా మాత్రమే ఉపయోగించుకొని బిజెపి నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం లబ్దిపొందుతుందని ఆరోపించారు. సోమవారం ఏఐసిసి సెక్రటరీ,మాజీ సంపత్‌కుమార్,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రటరీ చారకొండ వెంకటేష్ లతో ముఖ్యమంత్రి సుమారు గంటపాటు సమావేశమైనారు.తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కృషిచేస్తానని తెలిపారు. కేంద్రపరిధిలో ఎస్సీ వర్గీకరణ ఉన్నం దున కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకిరాగానే నిబద్ధతతో ముందు గా వర్గీకరణ చేసేలా ఒత్తిడి పెంచుతామని ఆయన హామి ఇచ్చారు. మాదిగల అభి వృద్ధి సంక్షేమం వారి ఉజ్వలభవిష్యత్ నా బాధ్యత ఆయన హామి ఇచ్చారు.

# సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీకి కమిటీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో బ్యాక్‌లాగ్‌లు లేకుండా పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ఒక కమిటీని వేసేందుకు నిర్ణయం తీసుకుంది. ట్రిప్ చేపట్టిన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పోస్టుల భర్తీలోని సమస్యలపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. కాగా గురుకుల పోస్టులను ట్రిబ్ ఇటీవల భర్తీ చేయగా, డిసెండింగ్ ఆర్డర్‌లో నియామకాలు చేపట్ట లేదు.

# ఏప్రిల్ 3 నుంచి ఎస్ఎస్‌సి మూల్యాంకనం

## 19 కేంద్రాల్లో కొనసాగనున్న స్పాట్ వాల్యుయేషన్

## ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు

**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలు ఈ నెల 30 వరకు కొనసాగునున్నాయి. ఏప్రిల్ 1, 2 తేదిల్లో ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పరీక్షలు జరగనున్నాయి. మొత్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కాగా.. ఏప్రిల్ 2తో ముగియనున్నాయి. దీంతో ఏప్రిల్ 3 నుంచి ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. ఎస్ఎస్‌సీ పరీక్షలు ముగిసిన అనంతరం ఏప్రిల్ 3 నుంచి 11 వరకు స్పాట్ వాల్యుయేషన్‌ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 19 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియను కొనసాగించనున్నారు. ఇప్పటికే నాలుగు పరీక్షలు ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థుల కోసం 2676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు 5,08,385 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 2,57,952 మంది బాలురు .. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

# మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :** ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షలకు అనారోగ్య కారణాలతో హాజరుకాకపోయిన నేపథ్యంలో మనస్థాపానికి గురైన విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... మణుగూరు మండల పరిధిలోని సమితి సింగారం గ్రామానికి చెందిన యాప శ్రావన్‌కుమార్(16) ఇంటర్ పరీక్షల్లో గైర్హాజరు కారణంగా మనస్థాపంతో ఇంట్లో తల్లి లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని సమితి సింగారం పంచాయతీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నివాసం ఉంటున్న యాప శ్రావన్‌కుమార్(16) ఇటీవల ఇంటర్ విద్య పూర్తి చేశారు. సోమవారం తన గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

# గంజాయి అమ్ముతున్న ఏడుగురు అరెస్ట్

## 825 గ్రాముల సరకు స్వాధీనం

## 5 మోటర్‌సైకిల్స్, 7 మొబైల్‌ఫోన్లు కూడా..




రాయపోల్‌లో నిందితుల వివరాలు తెలుపుతున్న పోలీసులు

**రాయపోల్, మార్చి 25, ప్రభాత వార్త:** గంజాయి అమ్ముతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. రాయపోల్ గ్రామ శివారులోని అనాజీపూర్, కొత్తపల్లి ఎక్స్ రోడ్డ వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా రాయపోల్ మండలం ఆనాజీపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి స్వామి,కోనేరు మహేష్‌బాబు,అరేపల్లి గ్రామానికి చెందిన గొల్ల రాజు,బాకి రాజు,గజ్వేల్ మండల బూరుగుపల్లికి చెందిన పంజాల అనిల్,దేవుని కృష్ణమూర్తి, అహ్మదిపూర్ గ్రామానికి చెందిన క్యామిద్రి వంశీ లు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా తిరుగు తుండగా పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని విచరించగా వారి 825 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని విచారించగా బ్యాగరి స్వామి తన స్నేహితులతో కలిసి భద్రాచలం కంది గూడెంకు వెళ్లి అక్కడ ఒక కిలో గంజాయి తీసుకొని వచ్చి పై ఆరుగురు నిందితులకు అందరూ కలిసి కొంత సేవించి మిగిలిన గంజాయి అమ్మి డబ్బులు సంపాదిస్తామని నిర్ణయించుకొని సమానంగా పంచుకున్నారు.ఒక్కొక్క ప్యాకెట్ 10 గ్రాములు తయారు చేసి 300 రూపాయలకు గజ్వేల్ పరిసార ప్రాంతాల్లో అమ్ముదామని వెళ్లుతుండగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు.పై ఏడుగురి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తొగుట సిఐ లతీఫ్ తెతిపారు

# భద్రాద్రి బ్రహ్మోత్సవాలకు సన్నాహం

## ఏప్రిల్ 9 నుంచి 23 దాకా నిర్వహణ

## కల్యాణ తలంబ్రాలు కలిపే ప్రక్రియకు శ్రీకారం



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు జరగనున్నాయి. ఈ మేరకు అర్చకస్వాములు షెడ్యూల్ ఖరారు చేశారు.ఈ క్రమంలో సోమవారం ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా డోలోత్సవం, వసంతోత్సవం జరిపారు. తొలుత వేకువజామునే పవిత్ర పావన గౌతమి నదీ తీరం నుంచి తీర్థబిందెను తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవమూర్తులను ఊరేగింపుగా బేడా మండపం వద్దకు తీసుకుని వచ్చారు. ఉత్సవ పెరుమాళ్ళకు అభిషేకం జరిపారు. అంతరాల యంలో మూలమూర్తులకు మహాకుంభప్రోక్షణ చేశారు. మిథిలా ప్రాంగణంలో వైశ్యవ ముత్తైధువులు పసుపుకొమ్ములు దంచారు. 1008 మంది భక్తురాళ్ళచే స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు కలిపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గుక్కా గులాలు, అత్తరు పన్నీరు, సెంటు, సుగంధ ద్రవ్యాలను తలంబ్రాలపై కలిపారు. స్వామి వారికి అర్చకస్వాములు లాలలు, జోలలు చేశారు. ఆస్థాన హరిదాసులు కీర్తనాలను వేదస్వస్టి పఠించారు. బంగారు కలశాల్లో వసంతాన్ని ఆవాహనం చేసి తొమ్మిది పసుపు ముద్దతు తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిపై గుక్కా గులాలు చల్లి పెండ్లి కుమారుడిగా తయారుచేసి వసం తాన్ని చల్లారు. అదే వసంతాన్ని భక్తులపై కూడా చల్లారు. ఈ విధంగా స్వామి వారికి వసంతో త్సవం, డోలోత్సవం, అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా జరిపారు. తానీషా హాయం నుంచే ప్రభుత్వం ముత్యాల తలంబ్రాలు తెచ్చే సాంప్రదాయాన్ని నిర్వహించడం జరిగింది. అదే సాంప్రదాయాన్ని అనుసరించి గులాబీ రంగును అక్షింతలపై చల్లారు. తొలిరోజు సోమవారం 25 క్వింటాల తలంబ్రాలను కలిపే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా సాయంకాలం వేళ స్వర్ణలక్ష్మి అమ్మవారికి సామూహిక లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన పూజలు జరిగాయి. భద్రాద్రిలో సాంప్రదాయబద్దంగా జరిగే రామయ్య పెళ్ళికొడుకు తంతులో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఈ వేడుకను ఆద్యాంతం వీక్షించి భక్తులు పునీతులు అయ్యారు. వసంతోత్సవంలో భక్తులు పాల్గొని తమ ఆనందోత్సహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఆలయ ఏఈవో శ్రావణ్‌కుమార్, ఈఈ రవీందర్, సూపరింటెండెంట్ నిరంజన్, స్థానాచార్యులు స్థలశాయి, ప్రధానార్చకులు రామం, ఉపప్రధానార్చకులు మురళీకృష్ణమాచార్యులు, శ్రీమాన్, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 9 నుంచి శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 23 వరకు జరుగుతాయి. ఏప్రిల్ 9న ఉగాది పండుగ సందర్భంగా ఈ వేడుకలకు అంకురారోపణ చేస్తారు. ఏప్రిల్ 13న మండల లేఖనం, 14న గరుఢ ధ్వజపత లేఖనం, 15న ధ్వజారోహనం, 16న ఎదుర్కోలు ఉత్సవం, 17న శ్రీసీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం, 18న మహాపట్టాభిషేకం, 19న మహాద ఆశీర్వచనం, 20న తెప్పోత్సవం, 21న ఊంజల్‌సేవ, 22న వసంతోత్సవం, 23న బ్రహ్మోత్సవాల సమాప్తి తదితర వేడుకలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు నిత్యకళ్యాణాలు నిర్వహించరు. అదేవిధంగా దర్బారు సేవలు కూడా జరపరు. ఏప్రిల్ 9 నుంచి మే 1 వరకు పవళింపు సేవలు కూడా ఉండవు. ఏప్రిల్ 17న శ్రీరామ పునర్వసు దీక్ష ప్రారంభమై మే 13న దీక్ష విరమణ చేస్తారు. మే 2న నూతన పర్యంకోత్సవం వేడుక, జరిపి పవళింపు సేవలు పునఃప్రారంభిస్తారు. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 23 వరకు ప్రతి రోజు స్వామి వారికి తిరువీధి సేవ జరుపుతారు. ఏప్రిల్ 9న ఉగాది శ్రీస్వామి వారికి కల్పవృక్ష వాహన సేవ జరుపుతారు. ఏప్రిల్ 13న సార్వభౌమ వాహన సేవ నిర్వహిస్తారు. ఏప్రిల్ 22న సూర్యప్రభ వాహన సేవ, గజ వాహన సేవ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే వివిధ పనులను చేపడుతున్నారు. ఆహ్వాన పత్రికలను పంచిపెడుతున్నారు. ఆలయంలో వివిధ పనులకు సంబంధించి టెండర్ పనులు పూర్తి చేశారు. భక్తులు కళ్యాణాన్ని పట్టాభిషేకాన్ని వీక్షించేందుకు సెక్టార్ల వారీగా టిక్కెట్ల విక్రయం కూడా సోమవారం నుంచి ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో వివిధ రకాల టిక్కెట్లను ఉంచారు. వీటిని భక్తులు కొనుగోలు చేసుకోవాల్సిందిగా దేవస్థానం అధికారులు సూచించారు. త్వరలో ఆఫ్‌లైన్‌లో కూడా కళ్యాణ, పట్టాభిషేక టిక్కెట్లను విక్రయిస్తున్నట్లు దేవస్థానం పేర్కొంది.

# 10 నెలలుగా మెస్ బిల్లులు పెండింగ్

## హాస్టళ్ల బకాయిలను విడుదల చేయండి

## ఆర్థికమంత్రి భట్టికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** 10 నెలలుగా ఎస్సీ,ఎస్టీ,బిసి హాస్టళ్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అన్ని స్తంభించిపోయి మూసివేసే దశలో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను విడుదల చేసి ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరారు. ఈమేరకు సోమవారం ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత పదినెలలుగా మెస్‌బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టళ్లకు సప్లై చేసే నిత్యావసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, పప్పులు, చికెన్, గుడ్లు ఇతర ఆహార వస్తువులను సరఫర చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి వస్తుందన్నారు. అసలే పరీక్షల సమయమని ఇలాంటి సమయంలో ఈపరిస్థితి ఉంటే విద్యార్థుల చదువు, రిజల్ట్స్ పై ఆప్రభావం పడుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి బిసి హాస్టళ్లన్నీ అద్దెభనాల్లోనే ఉన్నాయని ఓనర్లకు అద్దె చెల్లించకపోవడంతో భవనాలు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. కావున అధికారులతో చర్చించి బిసిహాస్టళ్లకు బడ్జెట్ విడుదల చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీసిఎంను కోరగా సానుకూలంగా స్పందించినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.


సోమవారం కుప్పం బస్టాండులో జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# రాష్ట్రాన్ని కాపాడడమే మా అజెండా

**నేను బతికేది ఎపి ప్రజల కోసమే**
**మళ్లీ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే**
**మహిళల కోసం ప్రత్యేక చట్టం చేస్తాం**
**జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం 'సిద్ధం'**
**కుప్పం 'ప్రజాగళం'లో చంద్రబాబు**

**కుప్పం, మార్చి 25 ప్రభాతవార్త:** నలభై ఐదేళ్ల రాజకీయాల్లో ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నా.. చేయని తప్పుకు శిక్ష వేశారు. నాభార్యను అవమానించారు..నేను బాధపడ్డా.. నాపైనే దాడులు చేసి కేసులు పెట్టారు.. అయినా తాను బతికేది రాష్ట్ర ప్రజల కోసమేనని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం కుప్పం బస్టాండులో జరిగిన ప్రజాగళం బహిరంగసభ, టిడిపి కార్యాలయం వద్ద జరిగిన మహిళా సారథుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడుకునేందుకే టిడిపి, జనసేన, బిజెపిల కలయిక జరిగిందని అదే తమ అజెండా అని పేర్కొన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యంకాదని రాష్ట్రం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ధర్మాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మరలా కే ంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. కేంద్ర ం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తమ కూటమి అధికారంలో వస్తే దోపిడీ, క క్ష రాజకీయాలు ఉండవన్నారు. అధికారంలో రాగానే మహిళలకు ప్రత్యేక చట్టం తేవ డంతో పాటు రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గిస్తామని చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలోని న్యాయవాదులు, జర్నలిస్టులు, చిన్నతరగతి ఉద్యోగులకు సరసమైన ధరలకే ఇళ్ల స్థలాలు అందిస్తామని ప్రకటించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలు గెలవాలని, రాష్ట్రం నిలబడాలని ఇందుకు ప్రజలు, మేధావులు, వ్యాపారులు, ఉద్యోగులు, పెన్షనర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముస్లింలను కొంతమంది రెచ్చగొడుతున్నారని వక్ఫ్‌బోర్డు ఆస్తులు,నాలుగుశాతం రిజర్వేషన్లను తెదేపా గతంనుంచే కాపాడుతోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తన లక్ష్యం 160అసెంబ్లీ సీట్లు, 24ఎంపి స్థానాలు అని పేర్కొన్నారు.

## గోవాలో బిఆర్ఎస్ రాజకీయ క్యాంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:** లోక్‌సభ ఎన్నికల కంటే ముందు జరగబోయే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికను బిఆర్ఎస్ ఎదుర్కోవాల్సి ఉంది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికపై బిఆర్ఎస్ దృష్టి పెట్టింది. ఈ క్రమంలో సోమవారం గోవాలో బిఆర్ఎస్ రాజకీయ క్యాంపు పెట్టింది. ఈ క్యాంపులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు ఉన్నారు. ఈ క్యాంపును బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఎమ్మెల్సీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈనెల 28న పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 2న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## భార్యకు ఎంపి టికెట్ ఇవ్వలేదని కాంగ్రెస్‌కు ఎమ్మెల్యే రాజీనామా



**దిస్‌పూర్, మార్చి 25:** అస్సాంలోని దిస్‌పూర్‌లో తన భార్యకు ఎంపీ టికెట్ ఇవ్వలేదని ఎమ్మెల్యే అయిన భర్త వెంటనే రాజీనామాచేసారు. లఖింపూర్ జిల్లాలోని నౌబోయిచా నియోజకవర్గ ఎమ్మెల్యే భరత్‌చంద్ర నారా తన భార్య రాణి నారాకు లోక్‌సభ టికెట్ నిరాకరించడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేస్తున్నట్లుప్రకటించారు. ఈమేరకు తన రాజీనామాలేఖను ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖర్జున్‌ఖర్గేగకు పంపించారు. భరత్‌చంద్రనారా రాజీనామాను అసోం సిఎల్పీనాయకుడు దేబబ్రత సైకియా ధృవీకరకించారు. అంతకుముందు నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతుప్రకటించారు. వీరిలో ఒక ఎమ్మెల్యే షశ్రీర్మాన్ ఆలీ మహ్మద్ సస్పెండ్ అయ్యారు. మిగిలిన ఎమ్మెల్యేలు శశికాంతదాస్, సిద్దిక్ అహ్మద్; కమలాఖ్యడే పుర్కాయస్థ, బసంతదాస్‌లు మాత్రం పార్టీకి రాజీనామాచేయలేదు. అసోంలోని 14 లోక్‌సభ నియోజకవర్గాలకు మూడుదశల్లో ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7వ తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. 2019 ఎన్నికల్లో బిజెపి 9 స్థానాల్లోను, కాంగ్రెస్ మూడు స్థానాల్లోను గెలుపొందాయి. ఎఐయుడిఎఫ్ ఒక్కసీటును మాత్రమే గెలిచింది.

## పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి

### ప్రభుత్వానికి ఎబివిపి డిమాండ్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో నిర్వహిం చనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పీరీక్ష ఫీజును తగ్గించాలని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. టెట్-2024 ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమే అవుతుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్‌కి ఈ నెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుందని.. ఈ సారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగులపైన ఫీజుభారం మోపారని మండిపడ్డారు. టెట్ పరీక్ష ఫీజు 2021లో రూ. 200 ఉండగా.. 2022లో రూ. 300 ఉందన్నారు. గతేడాది 2023లో నిర్వహించిన పరీక్షకు రెండు పేపర్లకు కలిపి రూ. 400గా నిర్ణయించారని.. కానీ ఈ ఏడాది జారీ చేసిన టెట్ నోటిఫికేషన్‌లో ఒక పేపర్‌కి రూ. 1000గా రెండు పేపర్లకి రూ. 2000 చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ఫీజు పెంచడంతో నిరుద్యోగులు ఇబ్బంది పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ ఫీజుల పెంపు ప్రభుత్వం పునరాలోచన చేయాలని.. వెంటనే దరఖాస్తు గడువు కంటే ముందే ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు.

## డ్రగ్ పార్సిళ్ల పేరుతో ఫోన్ కాల్స్.. జాగ్రత్త: సజ్జనార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:** డ్రగ్స్ పార్సిళ్లు వచ్చాయని ఫోన్ కాల్స్,ఐవీఆర్ కాల్స్ వస్తే స్పందించొద్దని ఆర్టీసి ఎండీ సజ్జనార్ సూచించారు. ఇలాంటి ఉదంతాల్లో మోసపోతే సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 ఫిర్యాదు చేయాలన్నారు. డ్రగ్స్ పార్సిళ్లు వచ్చాయని సైబర్ నేరగాళ్లు పోలీసుల తరహాలో మాట్లాడుతూ మోసగిస్తున్న నేపథ్యంలో పలు జాగ్రత్తలు సూచిస్తూ సజ్జనార్ పలు సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల పేరుతో కాల్స్ చేస్తూ డ్రగ్స్ తీవ్రవాదులతో బ్యాంక్ లావాదేవీలు చేశారంటూ రూ.కోట్లలో కుచ్చుటోపీ పెడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవలే ఐఐటీ హైదరాబాద్ పిహెచ్‌డీ స్కాలర్‌కి ఫోన్ కాల్ చేసి రూ.30 లక్షలు దోచేశారు. ఉగ్రవాద స్లీపర్ సెల్స్‌తో స్కాలర్ కుటుంబానికి ప్రాణహాని ఉందని,హౌజ్ అరెస్ట్ చేస్తున్నామంటూ చెప్పి 6 రోజులు ఇంట్లోంచి బయటకు రాకుండా చేశారు. చివరికి మోసపోయానని గుర్తించిన పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు నన్ను వ్యక్తిగతంగా కలిసి మోసపోయానని వాపోయారు.అప్రమత్తంగా ఉండాల్సిన ఉన్నత విద్యావంతులే మోసోపడం బాధాకరమన్నారు.

# ఆరు గ్యారంటీలు, ఆత్మగౌరవం పునరుద్ధరణే కాంగ్రెస్ అజెండా

### పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం, పగ్గాలు వేస్తున్న నీటిఎద్దడి

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, ఆత్మగౌర వపునరుద్ధరణ సెంటిమెంట్‌తో లోక్‌సభ ఎన్నికల కోసం సన్నద్ధమవుతున్నది. తెలంగాణ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏప్రిల్ మొదటి వారం తుక్కుగూడలో జరిగే బహిరంగ సభ వేదిక నుంచే త్రిముఖ వ్యూహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్ళి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఏఐసిసి ముంబైలో విడుదల చేసిన ఐదు గ్యారెంటీల అస్త్రం కూడా తన అమ్ములు పొదనుంచి ప్రయోగించనున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌ను ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గేను రాష్ట్రానికి రప్పించి అసెంబ్లీ ఎన్నికల ముందు సిడబ్ల్యుసి సమావేశం అనంతరం సెప్టెంబర్ 17న విజయభేరి సభ అదేస్థలం నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తుక్కుగూడ వేదిక ఒక సెంటిమెంట్‌గా మారింది. అసెంబ్లీ ఎన్నికలు ఇక్కడే విజయభేరి నిర్వహణతో సత్ఫలితాలు పొందారు. 2021లో పిసిసి చీఫ్ ప్రకటించే ముందు రైతుభరోసా పాదయాత్రను నిర్వహించి ఇక్కడనే సభతో ముగించారు. అందుకే కాంగ్రెస్ వర్కింగ్ కమటీ సమావేశం తరువాత సోనియా గాంధీతో ఆరుహామీల ప్రకటన చేయించడానికి తుక్కుగూడ వేదికను అప్పట్లో ఎంచుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదునెలలకు మే 13న మళ్ళీ ఓటరు పోలింగ్‌బూతుకు వెళ్ళి ఓటు వేస్తుండటంతో పార్లమెంట్ ఎన్నికలు రాష్ట్ర కాంగ్రెస్ పాలనతీరుపై అద్దంపట్టే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాబోయే ఎన్నికలు తన పాలనపనితీరును బట్టి ఓటు వేస్తారని గట్టి విశ్వాసంతో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలు ఇప్పటికే అమలు చేస్తుండటంతో ప్రజలలో తమ పాలనపట్ల సంతృప్తిగా ఉన్నారనే విశ్వాసంతో కాంగ్రెస్ నాయకుల శ్రేణులు ఉన్నారు.ప్రగతిభవన్ కంచెలు బద్దలు కొట్టి ఒకవైపు సెక్రటేరియట్‌లో సామాన్యులను అనుమతించి మరోవైపు ప్రజలను సమస్యలు చెప్పుకోవడానికి స్వాగతించడంతో ప్రజ ఆత్మగౌరవ పునరుద్ధరణ జరుగుతోందనే విశ్వాసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాదుకొల్పారు. ముఖ్యంగా ప్రగతి భవన్ పేరు మహాత్మాజ్యోతిభా పూలే ప్రజాభవన్‌గా మార్పుచేయడం తెలంగాణ సమాజం స్వాగతించింది. దొరతనంతో నియంతృత్వ పోకడలు గత పాలకుల వలే అనుసరించకుండా ముఖ్యమంత్రి, మంత్రులు నిత్యం ప్రజల మధ్య ఉండటంతో తెలంగాణ సమాజం ప్రభుత్వంకు మధ్య దూరం తగ్గి ప్రజాస్వామిక పాలనకు మొగ్గతొడిగింది. ఇందిరమ్మ హౌజింగ్ స్కీమ్, ఆర్యోశ్రీ పరిమితి 10లక్షలు పెంచినా ఈ ఎన్నికలలో వాటి ప్రభావం ఇప్పటికిప్పుడే కనపడే అవకాశం లేదు.

**కాంగ్రెస్‌పరుగులకు పగ్గాలు వేస్తున్న నీటి ఎద్దడి**

కాంగ్రెస్ వందరోజుల పనితీరునుబట్టి ప్రజలు ఓటు వేస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు గెలుపొంది కాంగ్రెస్‌పార్టీలో సుస్థిరమైన నాయకుడిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వలే వెలుగొందాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. వచ్చే 10 ఏళ్లు తానే ముఖ్యమంత్రిని అని కూడా ఆయన ప్రకటించుకున్నారు. మే 13 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రేవంత్‌రెడ్డి రాజకీయ భవితవ్యానికి లిట్‌మస్‌టెస్ట్‌గా మారే అవకాశం ఉంది. గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నా క్షేత్రస్థాయిలో నీటి ఎద్దడి కాంగ్రెస్‌ను ఇబ్బంది పెడుతోంది. బతుకమ్మ చీరలు ఆర్డర్ ఇవ్వకపోవడంతో ఇన్నాళ్లు లేని నేత కార్మికుల ఆత్మహత్యలు మొదలయ్యాయి. మరోవైపు సాగునీటి సమస్యలు పెరిగాయి. రైతుబంధుపేరు రైతు భరోసా మార్పు చేసినా సరైన సమయంలో వ్యవసాయపెట్టుబడి రైతుకు అందలేదు.

# పార్లమెంట్ ఎన్నికలకు కెసిఆర్ కుటుంబం దూరం

### మిగిలన హైదరాబాద్ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థి ఖరారు

### 17 స్థానాల్లో ఒసి-6, బిసి-6, ఎస్సీ-3, ఎస్టీ-2 టిక్కెట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:** టిఆర్ఎస్(ప్రస్తుతం టిఆర్ఎస్) పార్టీ స్థాపించినప్పటి నుంచి లోక్‌సభ ఎన్నికలకు కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు తొలిసారిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. 2004 నుంచి ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం పోటీ పడింది. కెసిఆర్,ఆయన కుమార్తె కవిత, కుమారుడు కెటిఆర్, ఆయన మేనల్లుడు హరీశ్‌రావు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడుతారని నిన్నమొన్నటి వరకు ఊహాగానాలు వచ్చాయి, వారెవ్వరూ బరిలోకి దిగడం లేదు. కల్వకుంట్ల కవిత 2019లో నిజామాబాద్ నుంచి లోక్‌సభ స్థానానికి పోటీ పడి ఓడిపోయారు. ఈసారి లోక్‌సభ స్థానానికి పోటీ పడటం లేదు. గతంలో కెసిఆర్ 2004లో కరీంనగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన 2006 జరిగిన ఉప ఎన్నికలో, 2008లోనూ తన స్థానాన్ని కాపాడుకున్నారు. 2009లో మహబూబ్‌నగర్ నుంచి కెసిఆర్ ఎన్నికయ్యారు.

తన పదవీ కాలంలోనే ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. భారత రాష్ట్ర సమితి తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ఖరారును సోమవారంనాడు పూర్తి చేసింది. మిగిలిన హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి గడ్డం శ్రీనివాస్ యాదవ్(బీసీ)ను ఎంపిక చేసింది. నాగర్‌కర్నూల్ నుంచి రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్(ఎస్సీ), మెదక్ నుంచి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి(ఓసీ), మహబూబ్‌నగర్ నుంచి సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి(ఓసీ), కరీంగనర్ నుంచి మాజీ ఎంపీ వినోద్‌కుమార్(ఓసీ), పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్(ఎస్సీ), జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్(బీసీ), ఖమ్మం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు(ఓసీ), చేవెళ్ల నుంచి మాజీ ఎమ్మెల్యే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్(బీసీ), మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత(ఎస్టీ), మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి(ఓసీ), ఆదిలాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు(ఎస్టీ), నిజామాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్(బీసీ), వరంగల్ నుంచి కడియం కావ్య(ఎస్సీ), భువనగిరి నుంచి క్యామ మల్లేశ్(బీసీ),నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి(ఓసీ), సికింద్రాబాద్ నుంచి తీగుళ్ల పద్మారావు(గౌడ్) బరిలో ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సామాజిక న్యాయానికి బిఆర్ఎస్ దన్నుగా నిలిచింది. పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ప్రకటనలో బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటిస్తూ బీసీలకు పెద్ద పీట వేసింది. ఎస్సీ,ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో కూడా సామాజిక న్యాయాన్ని పాటించింది. 17 స్థానాలకు అభ్యర్థులను పార్టీ అధినేత కెసిఆర్ ఎంపిక పూర్తి చేశారు.

రెండు ఎస్టీ రిజర్వ్ స్థానాల్లో ఒకటి లంబాడ మహిళకి(మహబూబాబాద్) కేటాయిం చగా, మరో స్థానాన్ని (ఆదిలాబాద్) ఆదివాసీ వర్గానికి కేటాయించారు. మూడు ఎస్సీ రిజర్వ్ స్థానాలలో రెండు స్థానాలను మాదిగలకు (నాగర్‌కర్నూల్, వరంగల్) కేటాయించగా, పెద్దపల్లి స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు.

మిగతా 12 స్థానాల్లో 6 స్థానాలను బీసీలకు కేటాయించారు.

మున్నూరుకాపులకు(జహీరాబాద్, నిజామాబాద్), ముదిరాజ్(చేవేళ్ల)కు ఒక స్థానాన్ని, ఒక స్థానాన్ని (సికింద్రాబాద్)గౌడ్, మరో స్థానాన్ని గొల్ల కుర్మ(భువనగిరి)సామాజిక వర్గాలకు కేటాయించి పార్లమెంట్ ఎన్నికల్లో సామాజిక న్యాయాన్ని అమలు పరచడంలో బిఆర్ఎస్ ముందుందని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మిగిలిన ఆరు స్థానాల్లో నాలుగు రెడ్లకు, ఒకటి కమ్మకు, ఒకటి వెలమ సామాజిక వర్గానికి బిఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చారు. హైదరాబాద్ టిక్కెట్ కూడా (యాదవ్)బీసీ వర్గానికి ఇచ్చారు.

## ఎన్నికల్లో పోటీకి కేంద్రమంత్రి వికెసింగ్ దూరం!



**ఘజియాబాద్, మార్చి 25:** కేంద్ర మంత్రి బిజెపి ఘజియాబాద్ ఎంపి మేజర్‌జనరల్ రిటైర్డ్ వికె సింగ్ తాను ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించారు. కేంద్ర మంత్రిత్వ శాఖలో పౌర విమానయాన శాఖ, రవాణా హై వేల శాఖలకు సహాయ మంత్రిగా పనిచేసారు. ఘజియాబాద్‌నుంచి 2014నుంచి రెండుసార్లు ఎంపిగా ఎన్నికయ్యారు. ఒకసైనికుడిగా తన మొత్తం జీవితాన్ని దేశసేవకే కేటాయించానని, గడచిన పదేళ్లుగా ఘజియాబాద్ నగరాన్ని ప్రపంచ ప్రఖ్యాత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేసినట్లు తెలిపారు. నియోజకవర్గంనుంచి దేశ ప్రజలనుంచి తనకు సంపూర్ణ సహకారాలు అందాయన్నారు. అలాగే పార్టీపరంగా అందరూ కూడా పూర్తి సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. ఈఉద్వేగభరితమైన బంధం మరువలేనిదని, వెలకట్టలేనిదని సింగ్ సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. ఈ భావనతోనే కఠినమైనా ఈనిరక్షయానికి వచ్చానని, 2024 ఎన్నికల్లో పోటీచేయడంలేదని అన్నారు. ఇదేమీ తనకు సులువైన నిర్ణయం కాదని, గుండెలోతుల్లోంచి వచ్చిన నిర్ణయమని అన్నారు. తన సోషల్‌మీడియా పోస్టుకు ప్రధాని మోడీ, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, హోంమంత్రి అమిత్‌షా, యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్, పిఎంఒలను ట్యాగ్‌చేయడం చర్చనీయాంశం అయింది. బిజెపి ప్రకటించిన కొత్తజాబితాలో వికె సింగ్ పేరు లేకపోవడం కూడా ఇందుకు కారణంగా బిజెపి నేతలు పేర్కొంటున్నారు.

# ఐపిఎల్‌లో ఆర్సీబీ తొలి విక్టరీ

### నాలుగు వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ ఓటమి




**బెంగళూరు, మార్చి 25:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ 17వ సీజన్‌లో ఆరోమ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగింది. ఇప్పటివరకూఐపిఎల్‌లో ఒక్కటికూడా గెలవలేకున్నా ఉన్న ఆర్సీబీ బోణీచేసింది. పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలోజరిగిన ఈమ్యాచ్‌లో ఆర్సీబీ విజయమే లక్ష్యంగా పనిచేసింది. తొలిమ్యాచ్‌లో సిఎస్కేతో తలపడిన ఆర్సీబీ ఓటమి చవిచూసింది. అయితే హోంగ్రౌండబ్‌లో ప్రత్యర్థుల జట్టు 50శాతాల విజయం సగటును కలిగి ఉన్నాయి. పంజాబ్‌కింగ్స్ ఈలిస్టులో టాప్‌లోనే ఉంది. ముందు బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌కింగ్స్ ఆరువికెట్ల నష్టానికి 176 పరుగులుచేసింది. ఆర్సీబీకి 177 పరుగులు లక్ష్యం విధించింది. చివరివరకూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఆరు వికెట్ల నష్టానికి 178 పరుగులుచేసిన ఆర్సీబీ నాలుగు వికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. నాలుగు బంతులు మిగిలి ఉండగానే విజయం నమోదుచేసింది. బెంగళూరు జట్టులో విరాట్‌కోహ్లీ చెలరేగాడు.చ 49 బంతుల్లో 77 పరుగులుచేసి వీర విహారంచేసాడు. చివరిలో కార్తిక్ 28, లామ్రార్ 17 బంతులుచేసి బెంగళూరును గెలిపించారు. శామ్ కరణ్ వేసిన తొలిఓవర్‌లోనే విరాట్‌కోహ్లీ కొద్దిలోఔట్ అయ్యేప్రమాదం తప్పించుకున్నాడు. స్లిప్‌లో బెయిర్‌స్టో క్యాచ్ జారవిడిచాడు. ఆ తర్వాత విరాట్‌వరుసగా మూడు బౌండీరలతో చెలరేగాడు. చివరిబంతిని ఫోర్‌గా మలిచి 16 పరుగులు రాబట్టాడు. హర్‌ప్రీత్‌బ్రార్ ఇద్దరిని బౌల్డ్‌చేసి పంజాబ్‌ను పోటీలోకి తెచ్చాడు. కానీ విరాట్ పట్టువదలని విక్రమార్కుడిలా ఆడుతూస్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. హర్షల్‌పటేల్ ఓవర్లో రెండు ఫోర్లు బాదిన విరాట్ భారీ షాట్ ఆడి బౌండరీవద్ద హర్‌ప్రీత్‌బ్రార్‌చేతికిచిక్కాడు. అప్పటికి ఆర్సీబీ విజయానికి 24 బంతుల్లో 47 పరుగులు కావాలి. కానీ అనూజ్‌రావత్11 పరుగులకేఎల్బీతో వెనుదిరిగాడు. పంజాబ్ బౌలర్లలో రబాడ హర్‌ప్రీత్‌బ్రార్ తలో రెండు వికెట్లు తీసారు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన పంజాబ్ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 176 పరుగులుచేసింది. కెప్టెన్ శిఖర్‌ధావన్ 45 పరుగులుచేసాడు. ప్రభ్‌సిమ్రాన్ 25, జితేశ్‌శర్మ 27, శామ్‌కరణ్ 23 శశాంక్‌సింగ్ 21 పరుగులుచేసి జట్టుకు స్కోరుపెంచారు. బెంగలూరు బౌలర్లలో సిరాజ్, మాక్స్‌వెల్ తలో రెండు వికెట్లు తీయగా యశ్‌దయాల్‌జోసెఫ్ ఒక్కొక్క వికెట్ తీసారు.

## మరిన్ని బొగ్గు గనుల వేలానికి త్వరలో నోటిఫికేషన్

### పోటీపడుతున్న ప్రైవేటు కంపెనీలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** మరిన్ని బొగ్గు గనులను వేలం వేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొత్త గనులను వేలం చేయనున్నటునరాష్ట్రాలకు సమాచారం ఇచ్చింది. వేలం వేయనున్న గనుల్లో తెలంగాణలోని పలు బొగ్గు గనులు కూడా ఉన్నాయి. తాడిచెర్ల-2, సత్తుపల్లి, శ్రావణపల్లి ఓసీపీతో పాటు కేకే 6 అండర్ గ్రౌండ్ మైన్‌ను వేలం వేయనుంది. ఈ విషయమై ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘాన్ని అనుమతికిని సైతం కోరింది. అక్కడ నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే గనుల వేలానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. కాగా తెలంగాణలోని బొగ్గు గనుల వేలంలో దక్కించుకునేందుకు పలు ప్రైవేటు సంస్థలు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే గతంలో వేలం వేసిన కోయగూడెం ఓసీపీ-3 గనిని ఓ ప్రైవేటు కంపెనీ దక్కించుకుంది. మరోపక్క రాష్ట్రంలోని తాడిచెర్ల-2 బ్లాక్‌పై ప్రైవేటు కంపెనీలు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. 1,875.84 హెక్టర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న తాడిచెర్ల-2 గని ఉన్న ప్రాంతంలో 1,597.01 హెక్టార్ల అటవీ భూమి ఉంది. ఈ గని మొత్తం 205.97 మిలియన్ టన్నుల బొగ్గు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ గనిలో ఏటా 5 మిలియన్ టన్నుల మేర బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

# కరెంట్‌కు అదనపు సర్‌చార్జి మోత!

### కిలోవాట్‌కు గంటకు రూ.1.40 బాదుడు

### విద్యుత్ నియంత్రణా కమిషన్‌కు డిస్కంల ప్రతిపాదన

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కరెంటు చార్జీల పెంపు ప్రతిపాదన ఏదీ చేయని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు, అడ్డదారిన పెంచేందుకు సిద్ధమవుతోంది. ఓపెన్ యాక్సెస్ పేరుతో వినియోగదారులపై అదనపు సర్‌చార్జిల భారాన్ని మోపనుంది. ఏప్రిల్ నుండి దీన్ని అమలు చేసేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో కిలోవాట్ పర్ అవర్‌కు (1కెడబ్లూహెచ్) రూ.1.40 చొప్పున ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల నుండి అదనపు సర్ చార్జిగా వసూలు చేసేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఏర్పాట్లు చేశాయి. దీనికిగాను అనుమతి కోరుతూ టిఎస్ విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు (టిఎస్‌ఈఆర్సీ) ప్రతిపాదనలు సమర్పించాయి. వినియోగదారులు షెడ్యూల్ చేసిన విద్యుత్ మొత్తాన్ని ఆధారంగా చేసుకుని అదనపు సర్‌ఛార్జి విధించబడుతుంది.

## సిట్టింగ్‌లకు షాక్ ఇచ్చిన బిజెపి

### 37 మంది ఎంపిలకు టిక్కెట్ నో!

**న్యూఢిల్లీ, మార్చి 25:** లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటి వరకు ఐదు విడుదల్లో 402 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఐదో విడుతలో 111 స్థానాలకు అభ్యర్థులను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో కేంద్ర మంత్రులు,సిట్టింగ్ ఎంపీలకు చోటు దక్కక పోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కేంద్ర మంత్రులు, సిట్టింగ్ ఎంపీలకు చోటు దక్కకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రులు అశ్వినీ కుమార్ చౌబే, బీకే సింగ్ దక్కకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రులు అశ్వినీ కుమార్ చౌబే, వీకే సింగ్‌కు టికెట్లు నిరాకరించింది. అలాగే పార్టీ సీనియర్ నేత వరుణ్ గాంధీ సహా 37మంది సిట్టింగ్ ఎంపీలను బీజేపీ అధిష్టానం పక్కనపెట్టింది. అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తూ బాలీవుడ్ నటి కంగనా రనౌత్, ప్రముఖ టీవీ నటుడు అరుణ్ గోవిల్‌కు టికెట్లు ఇచ్చింది. ఒడిశా సంబల్‌పూర్ నుంచి కేంద్ర మంత్రి ధరేంద్ర ప్రధాన్‌ను బీజేపీ పోటీకి దింపింది. బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర పూరి లోక్‌సభ నుంచి పోటీ చేయనున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఇటీవల కర్ణాటకు చెందిన ఎంపీ అనంత్ కుమార్ హెగ్డేకు బీజేపీ టికెట్ నిరాకరించింది.

## ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నందుపల్లి పెద్ద చెరువులో పడ్డి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. నందుపల్లి గ్రామానికి చెందిన సంగం జగన్(35)కొమ్ము సురేందర్(30)లు హోళీ పండగా సందర్భంగా స్నేహితులతో కలిసి మధ్యహ్నం రెండు గంటల వరకు హోళీ సంబరాలు ముగించుకుని గ్రామంలోని పెద్దచెరువులో ఈత వెళ్లారు. అందులో నలుగురు స్నేహితులకు ఈత రాకపోవడంతో గట్టుమీద కుర్చోని స్నానం చేస్తుండగా జగన్,సురేందర్‌లు చెరువులోకి దిగారు.జగన్ నీటిలో మునిగిపోతున్నట్లు గమనించిన సురేందర్ అతని రక్షించేందుకు వెళ్లగా జగన్ భయంతో సురేందర్‌ను గట్టిగా పట్టుకున్నాడు,దీంతో ఇద్దరు నీటిలో మునిగిపోయారు.

గమనించిన స్నేహితులు వెంటనే గ్రామంలోని బంధువులకు సమాచారం అందించారు.వారు వచ్చేసరికే సాటిలో మునిగి మృతి చెందారు.వారిని నీటిలో గాలించి మృతదేహాలను ఒడ్డుపైకి చేర్చారు.విషయం తెలుసుకున్న మహేశ్వరం పోలీసులు సంఘలన స్థలానికి చేరుకుని మృతదేహాలను శవపరీక్ష కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.

# లెజెండ్ మూవీ కలర్స్ ప్రభావం

బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీనుకలిసి మూడు బ్లాక్ బస్టర్స్ అందించారు.. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రంబ్యానర్లపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట , అనిల్ సుంకర ,సాయికొర్రపాటి నిర్మించిన చినరతం లెజెండ్.. వారి సెకండ్ కొలాబరేషన్‌లో మార్చి 28న విడుదలై 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. లెజెండ్ 10 ఇయర్స్ పురస్కరించుకుని మేకర్స్ మార్చి30న రీరిలీజ్ చేస్తున్నారు. తాజాగా రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు... ఈ



బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మరోసినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ, బోయపాటి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ లెజెండ్‌ను రీరిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించటం ద్వారా ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్ అందించారు.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.. మరో 5 రోజుల్లో థియేటర్లలో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రీరిలీజ్‌గా రాబోతోంది.

**నాని మూవీవర్క్స్ , రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం కలియుగం పట్టణంలో.. కొత్తకాన్సెప్ట్‌తో రాబోతోంది. ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ నిర్మించిన ఈచిత్రం మార్చి29న రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు నరేష్ రామ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

## థియేటర్లలో చూడాల్సిన సినిమా:

సీనియర్ నటుడు గుమ్మడి గారికి బంధువు, గుమ్మడిగారు నరేష్ కి తాతయ్య వరుస అవుతారు.. అలా మొదట్నుంచి సినిమాల మీద ఆసక్తి ఏర్పడింది.. తెలుగువాడైనా నరేష్ తల్లిదండ్రులు చెన్నైలో స్థిరపడటంతో అక్కడ తమిళ్ పరిశ్రమలో ప్రయత్నాలు మొదలుపెట్టారు.. పలు




యాడ్స్ ,సినిమాలు చేసిన నరేష్ రామ మీడియాతో మాట్లాడారు. అవకాశాల కోసం వెయిట్ చేస్తూ ఉండగా, ఈ సినిమా కోడైరెక్టర్ నన్ను పిలిచి ఈ ఆఫర్ ఇచ్చిందారు.. .డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి నా ప్రొఫైల్ చూసి ఒకే చేశారు.. ఆ పాత్ర బాగుంటుంది.. అందుకే ఈసినిమా చేశాను.. డైరెక్టర్ చాలా కూల్ . తనకి కావాల్సినట్టుగా నాకు చెప్పి చేయించుకున్నారు. ఆయనతో ఇంకా వర్క్ చేయాలని ఉంది.. హీరో విశ్వ కార్తికేయ బిజీగా ఉన్నారు. నిర్మాతలు బాగా క్లోజ్ అయ్యారు. బ్రదర్‌లా ఉండేవారు.. ఇది ఒక థ్రిల్లర్ మూవీ అని తెలిపారు.. అందరూ థియేటర్లలోచూసి ఎంజాయ్ చేసే సినిమా అన్నారు.. మార్చి29న ఈసినిమా రాబోతోందని తెలిపారు..

# శ్రీదేవి మూవీస్ కొత్త చిత్రం ప్రారంభం

ముచ్చటగా మూడోసారి మోహనకృష్ణ ఇంద్రగంటి, శ్రీదేవిమూవీస్ కాంబినేషన్‌లో కొత్త చిత్రం ప్రారంభమైంది.. ప్రియదర్శి ,రూప కొడువాయూర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీదేవి మూవీస్ సంస్థలో ప్రొడక్షన్ నెం.15గా రూపొందుతోంది.. ఈచిత్రం సోమవారం ఉదయం సంస్థ కార్యాలయంలో పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు దృశ్యానికి నిర్మాత శివలెంకకృష్ణ ప్రసాద్ సతీమణి అనిత క్లాప్ ఇచ్చారు.. దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ సతీమణి ఉమా మహేశ్వరి కెమెరా స్విచ్చాన్‌చేశారు.. నిర్మాత శివలెంక మాట్లాడుతూ, ప్రియదర్శికి హీరోగా యాప్ట్ సబ్జెక్ట్ ఇది అని అన్నారు. తెలుగమ్మాయి రూపకొడువాయూర్ ఇందులోహీరోయిన్‌గా నటిస్తోందనితెలిపారు. ఇదోక్యూట్‌ఫిల్మ్ అని అన్నారు.. స్వీట్ ఎంటర్‌టైనర్‌గా చక్కటి వినోదంతోపాటు మంచి భావోద్వేగాలకు అధిగ ప్రాధాన్యం ఉంటుందన్నారు..





న్యూ ఫొటో లుక్: శ్రీలీల

# 'ధూం దాం' మూవీ కొత్త పోస్టర్

చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్ జంటగా నటిస్తున్నచిత్రం ధూం దాం.. సాయికుమార్, వెన్నెల కిశోర్, పృథ్వీరాజ్, గోపరాజు నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు.. ధూం దాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిశోర్ రూపొందిస్తున్నారు.. చిత్రీకరణ దశలో ఉంది.. ఈసినిమా ఈసమ్మర్‌కు విడుదల కావటానికి రెడీ



అయ్యింది., తాజాగా హోలీ పండుగ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. విదేశీ లొకేషన్స్‌లో చేతన్, హెబ్బా జంటగా నడుచుకుంటూ వస్తున్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. త్వరలోనే సినిమా థియేటికల్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.

# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి.. గీతం విడుదల

విశ్వక్‌సేన్ ...సినిమాల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ.,, పలు విజయాలను సొంతం చేసుకుంటున్నారు. ఇపుడు ఆయన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే మరో వైవిధ్యమైన చిత్రంలో నటిస్తున్నారు.. ఇందులో ఆయన మాస్‌ని మెప్పించే గ్యాంగ్‌స్టర్‌పాత్రలో కన్పించనున్నారు. ఇటీవల విడుదల తేదీని ప్రకటించిన యూనిట్.. సినిమా ప్రమోషన్స్‌లో జోరుపెంచేసింది.. సంగీత దర్శకుడు యువన్ శంకర్‌రాజా ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే ఆయనస్వరపరిచిన ఆల్బమ్ నుంచి విడుదలైన మెలోడీ సాంగ్ విశేషంగా ఆకట్టుకుంది.. ఈ పాట యూట్యూబ్‌లో దాదాపు 50 మిలియన్ల వీక్షణలతో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇపుడు చిత్రయూనిట్.. ఈసినిమా



నుంచి మోత అనే మరో పాటను విడుదల చేసింది... యువన్ శంకర్ రాజా తనదైన శైలిలో మాస్‌ను మెప్పించేలా ఈ పాటను స్వరపరిచారు.. ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. హోలీ రోజున మోత పాటను విడుదల చేసి, పండగ వాతావరణాన్ని మరింత సందడిగా మార్చింది యూనిట్.. అందాల తార అయేషా ఖాన్ ఈ ప్రత్యేకపాట కోసం విశ్వక్‌సేన్‌తోకలిసి తెరను పంచుకోవటం అదనపు ఆకర్షణగా నిలిచింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపైసూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. ఈచిత్రానికి కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. మే 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకానుంది.

# ఇంతటి డైరెక్టర్‌ను నా కెరీర్‌లో చూడలేదు:...

మిల్కీ బ్యూటీ తమన్నా ... తాజాగా వరుస ప్రాజెక్టుల్లో నటిస్తూ తనసత్తా చాటుకుంటోంది. ఇండస్ట్రీలో 19ఏళ్ల కెరీర్‌ను పూర్తిచేసుకుంది.. ఇపుడు ఫుల్ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. బాలీవుడ్, టాలీవుడ్‌స్ సినిమాలతోపాటు వెబ్‌సిరీస్‌ల్లో నటించి ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. ఇపుడు తెలుగులో ఓ చిత్రం చేస్తోంది. 2022లో ఓటీటీలో విడుదలై సూపర్‌హిట్ అందుకున్న ఓదెల రైల్వేస్టేషన్ మూవీకి సీక్వెల్‌గా ఓదెల 2 తెరకెక్కుతోంది.. ఇందులో తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది.. మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్ ఈచిత్రం నుంచి విడుదలచేసిన ఆమెలుక్‌కు అనూహ్య స్పందన వచ్చిన విషయం విదితమే. ఈసీక్వెన్స్‌కు సంపత్ నంది క్రియేటర్‌గా పనిచేస్తున్నారు.. అంతేకాకు ఆదా సహనిర్మాతగా కూడ ఉన్నారు. ఇదిలా ఉంటే తమన్నా లుక్ కోసం కాస్ట్యూమ్స్ డిజైనర్ నుంచి పోస్టర్ డిజైనింగ్ వరకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ చెబుతూ, సోషల్ మీడియాలో పోస్ట్‌పెట్టారు. ఈ పోస్ట్‌కు తమన్నా రిప్లై ఇస్తూ, సంపత్ నందిపైప్రశంసలు కురిపించారు. సినిమా తీయటం అనేది అందరూ సమన్వయంతో పనిచేయటం అని నేను గట్టిగా నమ్ముతా నని, ఒక్క విజన్‌తో మూవీ మొదలైనా టీమ్‌అంతా కలిసి పనిచేస్తే మంచి అవుట్‌పుట్ వస్తుందని తెలిపారు. సంపత్ నంది దీన్ని బాగా అర్థం చేసుకున్నారని, నా 19 ఏళ్ల కెరీర్‌లో సంపత్ నంది లాంటి డైరెక్టర్‌ను, ఇలా ప్రతి ఒక్కరి సహకారాన్ని ప్రశంసించటం ఎపుడూ చూడలేదన్నారు. అందరూ సమష్టిగా కలిసి పనిచేస్తే పోస్టర్ ఫైనల్ లుక్ వచ్చిందని, అది అందరికీ నచ్చింది .అంటూ తమన్నా పెట్టిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది.



# 'శ్రద్ధాకపూర్ చెప్పకనే చెప్పేసింది...

బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధాకపూర్ రచయిత రాహుల్ మోదీతో ప్రేమలో ఉందంటూప్రచారం సాగుతోంది... ఈ జంట తమ బంధాన్ని అధికారికం చేయిందని భావిస్తున్నారు. శ్రద్ధా ఇటీవల సోషల్‌మీడియా పోస్ట్ అభిమానుల్లో ఇంటరాక్షన్ చాలా సందేహాలకు తెర దించాయి..ఇపుడామె రిలేషన్‌షిప్ ఉన్నట్లుగాలో ఉన్నట్టు తెలుస్తోందని..తొలుత అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీవెడ్డింగ్ వేడుకలకు బయలుదేరినపుడు విమానాశ్రయంలో వీరిద్దరూ కలిసే ఫొటోలు దిగారు.. కొన్ని రోజుల క్రితం వారి సంబంధానికి ఇరువైపులా కుటుంబాలు ఆమోదం తెలిపాయనే ఊహాగానాలు సాగాయి.. ఇపుడు ఆశ్చర్యకరంగా శ్రద్ధా స్వయంగా రాహుల్ మోదీతో అనుబంధంపై లీకులు ఇచ్చింది.



# పాలకు ప్రత్యామ్నాయాలు !



ప్రత్యామ్నాయాలన్నింటిలోకెల్లా ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని చెబుతున్నారు నిపుణులు.

✦ బియ్యపు పాలు – మిల్లులో ఆడించిన బియ్యం, నీళ్లు.. ఈ రెండూ కలిపి ఈ పాలను తయారుచేస్తారు. ఆవు పాల కంటే పల్చగా ఉండే ఈ పాలు తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. మాంగనీస్, సెలీనియం.. వంటి యాంటీ ఆక్సిడెంట్ల మిళితమైన ఈ పాలు అన్ని రకాల ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడతాయి. తద్వారా రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. అంతేకాదు.. క్యాన్సర్ల ముప్పును తగ్గించడంలోనూ ఈ పాలు శ్రేష్ఠమని నిపుణులు చెబుతున్నారు.

✦ నట్ మిల్క్–బాదం, పల్లీలు, హేజల్‌నట్స్, జీడిపప్పు.. మొదలైన గింజ ధాన్యాలతో తయారుచేసిన పాలు కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉండడంతో పాటు క్యాల్షియం, విటమిన్ 'డి', విటమిన్ 'బి 12' .. వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి గుండె సమస్యల ముప్పును తగ్గించి ఎముకల దృఢత్వాన్ని పెంపొందిస్తాయి.

✦. సోయాపాలు – సోయా బీన్స్ నుంచి తయారయ్యే ఈ పాలలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. ఆవు పాలతో సమానమైన పోషకాల్ని ఈ పాల నుంచి పొందచ్చంటున్నారు.

✦ కొబ్బరి పాలు – పచ్చి కొబ్బరి నుంచి తీసిన ఈ పాలు చిక్కగా, క్రీమీగా ఉంటాయి. మంచి కొవ్వులు, విటమిన్ 'సి' పుష్కలంగా లభించే ఈ పాలలో క్యాలరీలు చాలా తక్కువ! అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కటి ఆహారం అంటున్నారు నిపుణులు.

✦. ఓట్స్‌పాలు – ముడి ఓట్స్ లేదా ఓట్‌మీల్‌ను నీటితో కలిపి వీటిని తయారుచేస్తారు. క్రీమీగా ఉండే ఈ పాలు రుచికి కాస్త తియ్యగా ఉంటాయి. ఈ పాలలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు. పాల

# అంధుల కోసం స్మార్ట్ గాగుల్స్ ..

**కేరళలోని నలుగురు బాలికలు అంధులకు ఉపయోగపడే స్మార్ట్‌గాగుల్స్‌ని రూపిందించారు. వాళ్లు దాన్ని తమ పాఠశాలల్లో అంధురాలిగా ఉన్న సహ విద్యార్థిని దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు పేర్కొన్నారు. నీతి అయోగ్‌లో భాగంగా అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు వేదికగా ఏర్పాటు చేస్తున్న అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో దీన్ని ప్రదర్శించారు బాలికలు. ఈ ఆవిష్కరణ మూడోస్థానం దక్కించుకోవడమే గాక అందరీ దృష్టిని ప్రముఖంగా ఆకర్షించడం విశేషం. ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు ఈ ఆలోచనలకు శ్రీకారం చుట్టునున్న నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు ఒక అడుగు ముందేసి ఇలాంటి గాగుల్స్‌ని రూపొందించాలనుకోవడం అందర్నీ సభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. ఆ బాలికలు ఎలా రూపొందించారు? ఆ ఆలోచనకు మార్గదర్శకం చేసిందెవరూ? తదితర విశేషాల గురించి తెలుసుకుందాం..**

కేరళలోని సెయింట్ మేరీస్ కాన్వెంట్ గర్ల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో 9వ తరగతి చదువున్న విద్యార్థులు స్మార్ట్ గాగుల్స్‌ని రూపొందించారు. ఈ నమూనాను హన్నా రీతు సోజన్, అన్సిలా రెజి, ఆన్లిన్ బిజోయ్, అంజెలినా అనే నలుగురు బాలికలు రూపొందించారు. ఈ స్మార్ట్ గ్లాస్ నమూనాని ఎదురుగా ఉన్న అడ్డంకులను గుర్తించి బజర్ ద్వారా వారిని ముందుగా హెచ్చరిస్తుంది. ఆ బాలికలు ఈ స్మార్ట్ గ్లాస్ నమూనాని త్రిసూర్‌లోని సెయింట్ పాల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ అటల్ టింకరింగ్ లాబోరేటరీ (ఎటిఎల్) తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రదర్శించారు. ఈ ఎటిఎల్‌ని నీతి అయోగ్‌లో బాగంగా అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఉన్నత పాఠశాల్లలో ఏర్పాటు చేసింది. ఇలాంటి ల్యాబరేటరీలను దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత పాఠశాలల్లో సుమారు పదివేలకు పైగా ఏర్పాటు చేసింది. అటల్ ఇన్నోవేషన్ మిషన్. ఈ ల్యాబరేటరీలను పాఠశాల విద్యార్థుల్లోని సృజనాత్మక ఆలోచన వెలికితీసి, ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసింది. అంతేగాదు ముఖ్యంగా విద్యార్థుల్లో డిజైన్ మైండ్‌సెట్, కంప్యూటేషనల్ థింకింగ్, అడాప్టివ్ లెర్నింగ్, ఫిజికల్ కంప్యూటింగ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ ల్యాబరేటరీలను ఏర్పాటు చేసింది.

ఈ మేరకు సదరు బాలికలు మాట్లాడుతూ.. తాము రూపొందించిన స్మార్ట్ గాగుల్ బేసిక్ మోడల్ అని, దీన్ని మరింతగా మెరుగుపర్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని వివరించారు. రేబాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఇలాంటి ఆలోచనలతో ఉన్నట్లు తెలసని అన్నారు. అయితే అవి అత్యంత ఖరీదైనవి, అందరికీ అందుబాటులో ఉండదని చెబుతున్నారు. ఆ సమస్యకు చెక్‌పెట్టేలా, చౌకగా, పర్యావరణ హితంగా రూపొందించాలనేది తమ లక్ష్యం అని ఆ బాలికలు పేర్కొన్నారు. ఇక ఈ ఎటిఎల్ ప్రోగ్రాంలో లెర్నర్ లింక్స్ ఫౌండేషన్ అనే ఎన్జీవో ద్వారా నియమించబడిన ఒక మెంటర్ ఆయా విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తాడు. ఈ ఎటిఎల్ ప్రోగ్రాంలో మొత్తం మూడు వేర్వేరు పాఠశాలకు



చెందిన విద్యార్థులు అభివృద్ధి చేసిన 20కి పైగా ప్రాజెక్టులు ప్రదర్శించగా, వాటిలో మొదటి మూడు ప్రాజెక్ట్‌లు ప్రత్యేక



అవార్డులను పొందాయి. అందులో ఈ స్మార్ట్ గాగుల్స్ ప్రాజెక్ట్ మూడవ స్థానాన్ని దక్కించుకుంది. కాగా ,కేరళలోని ఎటిఎల్ ల్యాబ్ ఒప్పో ఇండియా భాగస్వామ్యంతో ఏర్పాటయింది. ఈ మేరకు ఎటిఎల్ కార్యక్రమంలో ఒప్పో ఇండియా పబ్లిక్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ వివేక్ వశిష్ట మాట్లాడుతూ. ఆ యువ విద్యార్థుల అంకితభావం, కృషికి ముగ్దుడినయ్యానన్నారు. వారి నుంచి ఎంతో ప్రేరణ పొందానని చెప్పారు. దృష్టిలోపం ఉన్న తమ తోటి విద్యార్థి పట్ల వారు కనబర్చిన సానుభూతి వారిలోని సృజనాత్మక శక్తిని బయటకు వచ్చేలా చేయడమేగాక ఈ ఆవిష్కరణకు నాంది పలికేలా చేయడం నిజంగా గొప్ప విషయమంటూ ఆ బాలికలను ప్రశంసించారు వివేక్ వశిష్ట. ▫

# పనిలో ప్రశాంతత కావాలా?



**ఇంట్లో కంటే ఆఫీసులోనే ఎక్కువగా గడిపే రోజులివి.. పనిచేసే వాతావరణంలోని సమస్యలనూ, ఉద్వేగాల్ని ఇంటివరకూ తీసుకెళ్లకూడదంటే కొన్ని నియామాలు పాటించాలి. అప్పుడే వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ సాధ్యమవుతుంది.**

❋ ఆఫీసులో మీది ఏ స్థాయి ఉద్యోగమైనా కానివ్వండి. ఇతరులతో మాట్లాడేటప్పుడుఅవతలివారిని నొప్పించాలనో, వ్యతిరేకించాలనో,ఎత్తిచూపాలనో ప్రయత్నంచడంవల్ల సుహృద్భావ వాతావరణం దెబ్బతింటుంది. వివాదాలకు పునాది అక్కడే పడుతుంది. పని ఒత్తిడితో ఒక్కోసారి కోపం, అసహనం వచ్చేస్తాయి. అలాగని వాటిని ఇతరుల మీద చూపించడం సరికాదు. తోటి ఉద్యోగులతో సత్సంబంధాలు ఉండటం వల్ల మీ ఉత్సాదకత శక్తి పెరగడమే కాదు.. చికాకులూ, చిక్కులకు దూరంగా ఉండొచ్చు.

❋ సహచరుల వ్యక్తిత్వం ఏదైనా సరే.. మీరు మీరులానే ఉండటానికి ప్రయత్నించండి. పనిలో పోటీ.. కొన్నిసార్లు అసూయ, ద్వేషాలకు కారణం అవుతుంది. అయినంత మాత్రాన వారు మీకేం శత్రువులు కాదు. ఏదైనా ఆ పనివరకే అని అర్థం చేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. మీ మధ్య ఏవైనా మనస్పర్థలు వస్తే వాటిని తొలగించుకోవడానికి మొదటి అడుగు మీరే వేయండి.

❋ పని చేస్తోన్న చోట కొందరి స్నేహం, ఇతరుల మధ్య వచ్చే విభేదాలు, తోటివారి పనీతీరు వంటి విషయాలు.. మీ దృష్టిని మరలుస్తూ ఉంటాయి. వాటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి.. అనవసర సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని మరచిపోవద్దు. ముఖ్యంగా ఇతరుల విషయాలను పదే పదే చర్చించుకోవడం, వదంతులు క్రియేట్ చేయడం, నచ్చని సహోద్యోగులను చులకన చేసి మాట్లాడటం వంటివి చేయొద్దు. ఇవన్నీ మిమ్మల్ని మీరు తక్కువ చేసుకునేలా చేస్తాయి. ఒకవేళ మీకు సంబంధం లేని విషయాలను ఇతరులు ప్రస్తావిస్తుంటే వీలైనంతవరకూ వాటిని ఇగ్నోర్ చేయండి. క్రమంగా వారే ఆ పని మానేస్తారు. ఈ అలవాటు మీ సమయాన్ని సద్వినియోగం చేయడమేకాదు. ఒత్తిడినీ దరిచేరనివ్వదు.

❋ పని ప్రదేశంలో రాజకీయ, కుల, మతాలకు సంబంధించిన విషయాల్లో వాదనల్లోకి వెల్లక పోవడమే మంచిది. ప్రతి ఒక్కరూ వారికెదురైన అనుభవాలు, పెరిగిన నేపథ్యాలకు అనుగుణంగా స్పందిస్తూ ఉంటారు. ఎవరైనా మీ అభిప్రాయాలకు అనుగుణంగా మాట్లాడితే.. వీలైనంత వరకూ స్పందించొద్దు. వీటి వల్ల గొడవలు పెరుగుతాయే తప్ప తగ్గవు. పైగా మిమ్మల్ని వర్గాలుగా విడగొట్టి పని వాతావరణాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ▫

# క్యాబేజ్ మంచి పోషకాహారం

క్యాలీఫ్లవర్ లానే క్యాబేజ్ మంచి పోషకాహారం. ఇందులో విటమిన్లు, ఫొలేట్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, పీచు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్, ఐరన్, భాస్వరం, సోడియం, జింక్, కాపర్, మాంగనీస్, ఇలా అనేక పోషకాలు ఉన్నాయి. క్యాబేజ్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు నొప్పి, వాపుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది మంచి బ్యాక్టీరియాను వృద్ధిచేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంతించి, కలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. రక్తం గడ్డకట్టకుండా, ఇతరత్రా గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఊబకాయం రానివ్వదు. రేడియేషన్ థెరపీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. క్యాన్సర్‌ను సైతం నిరోధిస్తుంది. క్యాబేజ్ రుచికరమే అయినపనపటికీ.. ఒక్కో సీజన్‌లో కాసనత వెగటు వాసన వస్తుంది. అలాంటప్పుడు కూర దించే ముందు అరకప్పు పాలు పోసేనత ఆ వాసన పోవడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. కొందరు కూరల్లో గ్రేవీ కోసం ఉల్లికి బదులుగా క్యాబేజ్ వాడుతున్నారు. దీన్ని కూరగానే కాదు.. సలాడ్, సూప్ రూపాల్లోనూ తినొచ్చు. దీంతో చేసే పకోడీ సూపర్‌గా ఉంటుంది. క్యాబేజ్‌లో బ్రసెల్స్, కింగ్ క్యాబేజ్, ఆకుపచ్చ, ఎరుపు, ఊదా రంగుల క్యాబేజ్ ఇలా చాలానే రకాలున్నాయి. బలాన్నీ ఆరోగ్యాన్ని ఇచ్చే క్యాబేజ్‌ని తరచూ

# మొక్కలకు చీమలా?

**చీమలు ఇంట్లో ఉండే ఆహారపదార్థాల చుట్టూ చేరి చిరాకు పెడుతుంటాయి. ఇంతేకాకుండా తోటలో మొక్కలపై చేరి వాటికీ హాని చేస్తాయి. వీటి బెడద తగ్గించే చిట్కాలివి...**

**బేకింగ్ సోడా...** వంటగదిలో దొరికే బేకింగ్ సోడాతో చీమలనురాకుండా చేయొచ్చు. వేపనూనెలో స్పూన్ బేకింగ్ సోడా వేసి రెండింటినీ కలిపి చీమలు ఉండే ప్రదేశంలో రాయాలి. ఇలా చేయడం వల్ల మొక్కలకు పట్టిన చీమలు పోతాయి.

2. వైట్ వెనిగర్ వైట్ వినెగర్, నీళ్ల సమాన పరిమాణంలో తీసుకుని సీసాలో పోసుకోవాలి. దీన్ని ఇంటి తోటలోని మొక్కల దగ్గర చేరిన చీమలపై పిచికారీ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు ఈ నటిని పిచికారీ చేయం వల్ల చీమలు పోతాయి.

3. నిమ్మరసంలో.. సిట్రస్ వాసన చీమలను అరికట్టడానికి సాయపడుతుంది. లీటరు నీటిలో రెండు చక్కల లవంగ నూనె, కాస్త నిమ్మరసం కలిపి మొక్కలపై స్ప్రే చేసేనత ఈ వాసనకు చీమలు పారిపోతాయి.



# పంచుకోవడం నేర్పుతున్నామా?

**ఎంతో ఇష్టంగా ఆడుకొనే తన బొమ్మను చింటూ మరెవ్వరికీ ఇవ్వడు. కానీ..** పక్కింటి రాహుల్ కారు కావాలని పేచీ పెడుతుంటాడు. పిల్లలు చిన్నప్పటి నుంచి తమవద్ద ఉన్నదాన్ని తోటివారితో పంచుకోవడానికి ఇష్టపడుతూన్నరా లేదా.. తల్లిదండ్రులు గుర్తిస్తుండాలి. ఎందుటివారి నుంచి తీసుకోవడమే కాకుండా తనవద్ద ఉన్న దాన్నివ్వడం కూడా నేర్పించాలి. లేదంటే ఇది భవిష్యత్తులో వారి వ్యక్తిత్వ లోపమయ్యే ప్రమాదవం ఉంది.



పిల్లలు తమ బొమ్మలతో ఇతర పిల్లలనూ ఆడుకోనివ్వాలని చెబితే ఒప్పుకోకపోవచ్చు ఈ అలవాటు రావాలంటే తగిన వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. నలుగురైదుగురిని బృందంగా ఒకచోట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆ సందర్భాన్ని వేదికగా తీసుకున్న ఒకరి బొమ్మలను మరొకరు కలిసి పంచుకోవడమెలాగో నేర్పించాలి. అందరం ఒక్కటే అనే భావన వచ్చేలా చేయాలి. దీంతె తనకెంతో ఇష్టమైన బంతి లేదా కారు బొమ్మను మరొకర పిల్లాడు తీసుకెళ్లి పోతాడేమో అనే భయం నెమ్మదిగా వారిలో దూరమవుతుంది. ఆవతలివాడి వల్ల ఉన్న అందమైన బొమ్మ తన వద్ద లేదనే అసూయా తగ్గుతుంది. ఇతరుల వస్తువులను తీసుకవోడమే కాదు.. తన బొమ్మల్ని వారితో పంచుకునే అలవాటూ ఏర్పడుతుంది.

**సరదా ప్రాజెక్టులు..** ఇంట్లో లేదా మైదానంలో అందరూ కలిసి ఆడుకునేటప్పుడు బాబు చేతిలో అందరికీ సరిపడా బిస్కెట్లో, చాక్లెట్లో ఇచ్చి అందరికీ సమానంగా పంచమన్నాలి. అది వారిలో ఐకమత్య భావనను తెస్తుంది. ఎదుటివారికి ఏదైనాఇచ్చినప్పుడు కలిగే సంతోషం వారికర్థమవుతుంది. పిల్లలందరినీ ఒక చోటచేర్చి క్లే బొమ్మలు వేసిసరంగులేయడం చిత్రలేఖనాలు గీయడం వంటి ఆర్ట్ ప్రాజెక్టులను సరదాగా చేయించాలి. సమష్టిగా చేయించే తోటపని వారి మధ్య స్నేహబంధానాన్ని పెంచుతుంది.

**సాయం చేస్తూ..** స్నేహితులతో ఆటవస్తువులు పంచుకోవడమే కాదు తెలియని వారికి సాయం చేయడమెలాగో కూడా బాల్యం నుంచే నేర్పాలి. నెలకోసారైనా అనాథాశ్రమాలకు తీసుకెళ్లి ఆ పిల్లలను పరిచయం చేయాలి. ప్రత్యేక దినాల్లో వారికి కానుకలిచ్చేలా ప్రోత్సహించాలి. ఈ అలవాటు కష్టంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనలకు చిన్నవయసులోనే బీజం పడేలా చేస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా దక్కే ఆనందం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోగలుగుతారు. ▫

# జుట్టూడిపోతోందా?



ఒత్తైన, నల్లని కురులు సొంతం చేసుకోవాలని ప్రతి అమ్మాయీ ఆరాటపడుతుంటుంది. అయితే మనం రోజూ చేసే కొన్ని పనులు వల్ల మనకు తెలియకుండానే కేశాలకు హాని కలుగుతుంది. ఫలితంగా జుట్టు రాలడం, చివర్లు చిట్లడం, నిర్జీవంగా మారడం. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఆ పొరపాట్లేంటో తెలుసుకుని సరిద్దుకుంటే కురులను చక్కగా సంరక్షించుకోవచ్చు.

ఇంతకీ అవేంటంటే..

**ఆరనివ్వాలి..** కొంతమంది తలస్నానం చేసిన తర్వాత జుట్టు తడిగా ఉండగానే చిక్కు తీసుకుంటూ ఉంటారు. అయితే కేశాలు తడిగా ఉన్నప్పుడు కుదుళ్ల కాసనత బలహీనంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో దువ్వుకోవడం వల్ల అవి ఊడిపోవడం లేదా మరింత బలహీనంగా మారి రాలిపోవడం జరుగుతుంటాయి. కాబట్టి తడిగా ఉన్న జుట్టుని దువ్వుకోకూడదు పొడిగా ఆరాకే ఎలాంటి హెయిర్‌స్టైల్‌నైనా ప్రయత్నించడం ఉత్తమం.

**ఇలా చేయద్దు !....**

తలస్నానం చేసిన తర్వాత చాలామంది జుట్టు త్వరగా ఆరిపోవాలనే ఉద్దేశంతో కేశాలను చేతుల మధ్య ఉంచి టవల్‌తో రుద్దుతూ ఉంటారు. అలాగే మరికొంతమంది తలకు టవల్ చుట్టుకుని కాసేపు అలాగే ఉంచేస్తారు. అయితే ఈ రెండు పద్ధతులూ కేశాలకు హాని చేయచ్చంటున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే తడిగా ఉన్న జుట్టుకు టవల్ చుట్టి ఉండడం వల్ల కుదుళ్ల వద్ద తేమ అలాగే ఉండిపోయి కుదుళ్లు బలహీనంగా మారడమే కాకుండా చుండ్రు సమస్య కూడా. తలెత్తే ఆస్కారం ఉంటుంది. అలాగే ఈ క్రమంలో చివర్లు చిట్లే అవకాశాలూ ఎక్కువే.



**... వాటిని అవసరమైతేనే....**

తడిగా ఉన్న జుట్టుని ఆరబెట్టుకోవడానికి డ్రయర్, కురులను ఉంగరాల్లా తిప్పడానికి ఉపయోగించే కర్లర్, స్ట్రెయిట్‌నర్.. ఇలా ఒకటేమిటి.. ప్రస్తుతం కేశాలంకరణలో భాగంగా మనం ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులెన్నో! అయితే వీటిని ఎంత తక్కువగా వాడితే జుట్టుకు అంత మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటిద్వారా ఉత్పత్తయ్యే వేడి కారణంగా కురులు నిర్జీవంగా మారడం, చివర్లు చిట్లిపోవడం, పొడిబారినట్లుగా కనిపించడం.. ఇలా వివిధ రకాల సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి మరీఅవసరమైతే తప్ప వీటిని వాడకపోవడం మంచిది.

ట్రిమ్మింగ్ చేయించుకోవాలి.

నిర్ణీత వ్యవధుల్లో చిట్లిన చివర్లను ట్రిమ్మింగ్ చేసుకోవడం చాలా అవసరం. లేదంటే కేశాల ఎదుగుదల అక్కడితో ఆగిపోతుంది. అంతేకాకుండా కురులకు సరైన పోషణ కూడా అందక.. ఉన్న జుట్టు కూడా రాలిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎప్పటికప్పుడు ట్రిమ్మింగ్ చేయించుకోవడం కూడా ముఖ్యమే.

**.. ఆ హెయిర్‌స్టైల్స్ వద్దు..**

చాలామంది నచ్చిందనో లేక డ్రస్ మీదకు నప్పుతుందనో పోనీటెయిల్, బన్స్.. ఇలా రకరకాల బిగుతైన హెయిర్‌స్టైల్స్ వేసుకుంటూ ఉంటారు. అయితే ఇవి కూడా ఎంత తక్కువగా వేసుకుంటే అంత మంచిది. ఎందుకంటే కేశాలను బిగుతుగా లాగి హెయిర్‌స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సరిగ్గా జరగదు. ఫలితంగా జుట్టు రాలిపోయే అవకాశాలుంటాయి. కాబట్టి జుట్టుకు హాని కలగకుండా ఉండే హెయిర్‌స్టైల్స్‌ని ప్రయత్నించడం మంచిది. ▫

# కృష్ణతత్వం

ఆధ్యాత్మికం





**కృష్ణతత్వం**
**భక్తవేదాంత** స్వామి

కృష్ణ తత్వాన్ని బోధిస్తే ఒక కథ చెప్పారు. గోకులంలో ఓ వనిత నీళ్ల కుండను తలమీద పెట్టుకునేందుకు ఎవరైనా సాయపడతారేమో నని చూసింది. అటుగా వెళ్తున్న శ్రీకృష్ణుణ్ణి పిలిస్తే అతడు పలకలేదు. వినిపించలేదేమో నని మళ్లీ పిలుస్తూ 'కృష్ణా! ఈ కుండ బరువుగా ఉంది. కాస్త సాయం చేయవా? అంది కృష్ణుడు విననట్లే వెళ్లిపోయాడు. ఇతగాడికేమైంది? ఎప్పుడూ అడగకుండానే సాయం చేసేవాడు. ఈ రోజు పిలిచినా పలకలేదు అనుకుంది. అతి కష్టంమీద కుండ ఎత్తుకుని ఇల్లు చేరింది. అప్పటికే అక్కడున్న కృష్ణుడు ఆమెను చూస్తూనే 'రా! కుండ దించి పెడతాను అన్నాడు. ఆమె ఆశ్చర్యపోయి ఇందాక పిలిచినా రాలేదు. ఇప్పుడు పిలవకుండా వచ్చావు. నీ సాయం నాకేమీ అక్కర లేదులే' అందామె అలక వహించినట్టుగా, శ్రీకృష్ణుడు నవ్వి నేను భారం దించే వాడినే గానీ పెంచడం నా పని కాదని తెలిసి కూడా ఇలా అంటున్నావేంటి? సర్లే.. ఆ బరువు ఇంకా మోస్తానంటే నీ ఇష్టం అంటూ వెళ్లబోయాడు. దాంతో గోపిక కంగారుగా స్వామీ నీ తత్వం తెలిసిన నేనే మాయలో పడి ఇలా అన్నాను కదా! ఇక సంసార భారాన్ని మోస్తున్నవారి సంగతేంటి? అంది ఎవరు ఎంత భారం పెంచుకున్నా, నన్ను శరణు వేడితే దాన్ని దించేందుకు నేనెప్పుడూ సిద్ధమే అన్నాడు కన్నయ్య. ▫

# పాలక్ కట్‌లెట్ ..



**రోజూ చేసే మామూలు వంటలతో పాటు కొన్నిసార్లు వంటల ప్రోగ్రాములు** చూసి.. కొన్ని మార్పులతో ప్రయోగాలు చేస్తుంటాను. అలా పాలక్ కట్‌లెట్ ప్రయత్నించాను. మా వాళ్లందరికీ చాలా నచ్చింది. ఎలా చేయాలంటే. ముందుగా పాలకూర, కొత్తిమీర ఒక్కో కట్ట చొప్పున తీసుకుని.. కడిగి, తరగాలి. ఓ పాత్రలో కప్పున్న శనగపిండి, అర కప్పు బియ్యపినపండి, తగినంత ఉప్పువేసి.. కొద్ది కొద్దిగా నీళ్ల పోస్తూ.. ఉండలు కట్టకుండా పకోడీ పిండిలా కలపాలి. అందులో పావు చెంచి గరం మసాలా, అర చెంచా పసుపు, ఒక చెంచా కారం, ఇంకో చెంచా ధనియాల పొడి, రెండు స్పూన్ల నువ్వులు వేసి బాగా కలిపి పక్కనుంచుకోవాలి.కడాయి అయితే పిండి అడుగంటుంతుంది కనుక నాన్‌స్టిక్ పాన్‌లో రెండు చెంచా లనూనె కాగనిచ్చి.. పావు చెంచా ఇంగువ, చెంచా జీలకర్ర, చెంచా పచ్చిమర్చి ముద్ద వేసి వేయించాలి. అవి దోరగా వేగి.. కమ్మటి వాసన వస్తున్నప్పుడు పాలకూర, కొత్తిమీర తరుగు వేయాలి. వాటిలో ఉన్న చెమ్మ ఇంకిపోయి. పచ్చివాసన పోయే వరకూ వేగనివ్వాలి. అందులో శనగపిండిని జతచేసి కలియ తిప్పుతూ వేయించాలి. చక్కగా వేగిందనుకున్నాక.. దించేయాలి. ఈ మిశ్రమాన్ని నేతితో గ్రీస్ చేసిన పళ్లెంలోకి తీసి సమంగా సర్దాలి. పైన కొన్ని నువ్వులు కాసిని చిల్లీఫ్లేక్స్ చల్లి. నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయాలి.చల్లారిన తర్వాత తింటుంటే అద్భుతం అనకుండా ఉండలేరు. ▫

# బుమ్రా, రోహిత్, హార్దిక్ మధ్య వివాదం



## ముంబయి టీమ్‌లో రోడ్డున పడ్డ విభేదాలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ముంబాయి టీమ్‌లో విభేదాలు రోడ్డున పడ్డాయి. రెచ్చిపోతున్న పాండ్య, హిట్ మ్యాన్‌పై అరుపులు, బుమ్రాను పక్కన పెట్టడం చూస్తుంటే ముంబాయి జట్టులో విభేధాలు తారాస్థాయికి చేరినట్లు అర్థమవుతోంది. వీరి ముగ్గురు మధ్య అసలు ఏం జరుగుతుందనేది క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశమైంది. ఐపిఎల్ వేదికగా ముంబాయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య, స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా మధ్య విభేధాలు ఒక్కసారిగా బయటపడ్డాయని ప్రచారం జరుగుతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024, సీజన్ 17లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ ఒకరిపై ఒకరు ఫైర్ అయినట్లు తెలుస్తోంది. ఫీల్డ్ సెటప్ విషయంలోనూ కెప్టెన్ పాండ్య సూచనలను సైతం బుమ్రా లెక్క చేయలేదన్నట్లుగా వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇందులో ఇద్దరి మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఆ సమయంలో రోహిత్ ఎంటర్ అవ్వగా పాండ్య అక్కడి నుండి దూరంగా వెళ్లిపోయినట్లు ఉంది. మరోవైపు ఫీల్డ్ మార్పులను పట్టించుకోని రోహిత్‌పై కూడా పాండ్య గట్టిగా అరిచినట్లు తెలుస్తోంది. పాండ్య అరుపులు విన్న రోహిత్ శర్మ షాక్ అయ్యాడు. చేసేందేం లేక అక్కడి నుండి ఫీల్డ్ పొజిషన్‌కు వెళ్లాడు. ఈ వీడియో కూడా నెట్టింట్లో వైరల్ అవుతోంది. సాధారణంగా ఇప్పటి వరకూ రోహిత్ శర్మ ఫీల్డర్లపై ఎక్కువగా అరుస్తుంటాడనే టాక్ ఉంది. ఫిల్డింగ్ విషయంలో అలసత్వం వహించిన ఆటగాళ్లను రోహిత్ శర్మ గతంలో మందలించిన సంఘటనలకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి. ఇక పాండ్య వ్యూహాలపై జట్టులోనే ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి, గుజరాత్ చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయింది. ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, డేవాల్డ్ బ్రెవిస్, తిలక్ వర్మ కీలక ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకుండా పోయింది.

దీంతో హార్దిక్ పాండ్య తీసుకున్న నిర్ణయాలు, వ్యూహాలపై తీవ్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. తొలుత బౌలర్లను వినియోగించుకున్న తీరుపై మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, ఇర్ఫాన్ పఠాన్, కెవిన్ పీటర్సన్ ఒకింత అసహనం కూడా వ్యక్తం చేశారు. బుమ్రా బదులు పాండ్య తొలి ఓవర్ వేయడం సరికాదంటున్నారు. తొలి ఓవర్ స్టార్ పేసర్ బుమ్రా కాకుండా కెప్టెన్ హార్దిక్ పాండ్య వేశాడు. 8 బంతుల్లోనే గుజరాత్ ఓపెనర్లు 19 పరుగులు చేశారు. దీంతో ఇర్ఫాన్ పఠాన్ ట్విట్టర్ వేదికగా బుమ్రా ఎక్కడ అంటూ పెట్టిన పోస్టు వైరల్ అయింది. పాండ్య బ్యాటింగ్ ఆర్డ్ పైనా పఠాన్ విమర్శించారు. రషీద్ ఖాన్ బౌలింగ్‌ను తప్పించుకోవడానికి టీమ్ డేవిడ్‌ను ముందు పంపించాడన్న అర్థం వచ్చేలా వ్యఖ్యలు చేయడం సర్వత్రా ఇప్పుడు హాట్ హాట్ టాపిక్ అయింది. అలాగే రోహిత్ శర్మ బుమ్రాపై పాండ్య ప్రవర్తించిన తీరును మరికొందరు తప్పుపడుతున్నారు. ఏది ఏమైనా వీరి మధ్య జరుగుతున్న యుద్ధం ముంబయి జట్టుపై ఏ మేరకు ప్రభావం పడుతుందనేది ఆసక్తికరంగా మారింది.




## స్విస్ ఓపెన్ సెమీస్‌లో ఇంటిదారి పట్టిన శ్రీకాంత్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో ఇండియా స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ సెమీస్‌లోనే ఇంటిముఖం పట్టాడు. మెన్స్ సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-15, 9-21, 18-21తో చైనీస్ తైపీ లిన్ చున్ యి చేతిలో ఓడిపోయాడు. 1 గంటా 5 నిముషాల మ్యాచ్‌లో ఇండియన్ ప్లేయర్‌కు ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైంది. తొలి గేమ్ ఈజీగా నెగ్గిన శ్రీకాంత్ రెండో గేమ్‌లోనూ 4-1 లీడ్‌లో నిలిచాడు. కానీ లిన్ కొట్టిన క్రాస్ కోర్టు విన్నర్స్ తీయలేక ఇబ్బందులు పడ్డాడు. ఇక డిసైడర్‌లో మళ్లీ రిథమ్ అందుకున్న శ్రీకాంత్ వరుసగా పాయింట్లు నెగ్గాడు. ఓ దశలో ఇద్దరు 16-16తో సమంగా నిలిచారు. కానీ నెట్ వద్ద మెరుగైన డ్రాప్స్ వేసిన ఈ మూడు పాయింట్ల ఆధిక్యంలో నిలవడంతో శ్రీకాంత్ సెమీస్‌తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.



## బంగ్లాపై 328 పరుగుల తేడాతో శ్రీలంక విక్టరీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో శ్రీలంక 328 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢాకాలోని సిల్‌హెట్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో సోమవారం జరిగిన తొలి టెస్టులో శ్రీలంక ఈ విక్టరీని సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో 511 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఐదో రోజు 49 ఓవర్లలో 182 పరుగులకే ఆలౌటైంది. లంక బౌలర్ కసున్ రజిత రెండో ఇన్నింగ్స్‌లో 56 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో కూడా రజిత సూపర్‌గా బౌలింగ్ చేశాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అతను 56 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. కాగా బంగ్లాదేశ్‌పై భారీ విజయాన్ని నమోదు చేసిన శ్రీలంక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో మెరుగుపడింది. నిన్నటి వరకూ ఆ పట్టికలో సున్నా పాయింట్లతో దిగువున ఉన్న శ్రీలంక ఇప్పుడు ఆరవ స్థానంలో బంగ్లాదేశ్‌తో సంయుక్తంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన శ్రీలంక 12 పాయింట్లు సాధించింది. ప్రస్తుతం దిగువ స్థానంలో దక్షిణాఫ్రికా ఉంది.

## మే 26న టైటిల్ పోరు

### ఐపిఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల

**TATA IPL 2024 SCHEDULE**

| MATCH | DATE | DAY | TIME (PM) | VENUE |
|---|---|---|---|---|
| CSK v KKR | 8TH APR | MON | 7:30 | CHENNAI |
| PBKS v SRH | 9TH APR | TUE | 7:30 | MOHALI |
| RR v GT | 10TH APR | WED | 7:30 | JAIPUR |
| MI v RCB | 11TH APR | THU | 7:30 | MUMBAI |
| LSG v DC | 12TH APR | FRI | 7:30 | LUCKNOW |
| PBKS v RR | 13TH APR | SAT | 7:30 | MOHALI |
| KKR v LSG | 14TH APR | SUN | 3:30 | KOLKATA |
| MI v CSK | 14TH APR | SUN | 7:30 | MUMBAI |
| RCB v SRH | 15TH APR | MON | 7:30 | BENGALURU |
| GT v DC | 16TH APR | TUE | 7:30 | AHMEDABAD |
| KKR v RR | 17TH APR | WED | 7:30 | KOLKATA |
| PBKS v MI | 18TH APR | THU | 7:30 | MOHALI |
| LSG v CSK | 19TH APR | FRI | 7:30 | LUCKNOW |
| DC v SRH | 20TH APR | SAT | 7:30 | DELHI |
| KKR v RCB | 21ST APR | SUN | 3:30 | KOLKATA |
| PBKS v GT | 21ST APR | SUN | 7:30 | MOHALI |
| RR v MI | 22ND APR | MON | 7:30 | JAIPUR |
| CSK v LSG | 23RD APR | TUE | 7:30 | CHENNAI |
| DC v GT | 24TH APR | WED | 7:30 | DELHI |
| SRH v RCB | 25TH APR | THU | 7:30 | HYDERABAD |
| KKR v PBKS | 26TH APR | FRI | 7:30 | KOLKATA |

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2024, సీజన్ 17 ప్రస్తుతం ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లు క్రికెట్ అభిమానులను మునివేళ్లపై నిలబెడుతున్నాయి. అన్ని జట్లు మైదానంలో నువ్వా నేనా అన్నట్లు తలపడుతూ అసలైన క్రికెట్ మజాను అందిస్తున్నాయి. ఇటువంటి సమయంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌కు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదలైంది. టోర్నీ ఆరంభానికి ముందు తొలి విడత షెడ్యూల్ విడుదల చేసిన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తాజాగా సోమవారం పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల నగారా మోగినప్పటికీ ఈసారి మొత్తం 74 మ్యాచ్‌లను భారత్‌లోనే నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఈ నెల 22వ తేదీ నుండి ప్రారంభమైన ఐపిఎల్ 2024, సీజన్ 17 తొలి విడత మ్యాచ్‌లు ఏప్రిల్ 7 వరకూ కొనసాగ నుండగా, ఇవి ముగిసిన మర్నాడే రెండో విడత మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8వ తేదీన చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడనున్నాయి. మే 21వ తేదీన క్వాలిఫయర్ 1, మే 22న ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. గత ఏడాది గుజరాత్, చెన్నై జట్టు ఫైనల్ చేరినందున క్వాలిఫయర్, ఫైనల్ మ్యాచ్‌లను అహ్మదాబాద్, చెపాక్‌లో జరపాలని భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డు నిర్ణయించింది. ఇందుకు గాను క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుందని వివరించింది. ఇక ఫైనల్ ఫైట్‌ను చెన్నైలోని చెపాక్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ టైటిల్ పోరు మే నెల 26వ తేదీన జరగనుంది.

## ఐపిఎల్‌లో చెన్నై వేదికగా ధోనీ రిటైర్మెంట్ మ్యాచ్



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ ఆల్ టైమ్ గ్రేట్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సూపర్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ రిటైర్మెంట్ వేదిక ఖరారైంది. 17వ సీజన్ ఐపిఎల్ ప్లే ఆఫ్ రౌండ్ మ్యాచ్‌ల కార్యక్రమాన్ని సైతం బోర్డు ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే అత్యంత భాగవంతమైన క్రికెట్ లీగ్ ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒక్కడైన మహేంద్రసింగ్ ధోనీ రిటైర్మెంట్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు పూర్తి రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు సైతం గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ప్రస్తుత 2024 ఐపిఎల్ 17వ సీజన్‌తో ధోనీ కెరియర్ ముగియనుంది. చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా మే 26వ తేదీన జరిగే ఐపిఎల్ సీజన్ ఫైనల్ మ్యాచ్‌తో ధోనీ రిటైర్మెంట్ పరిపూర్ణం కానుంది.

# టిప్లస్‌ఒ సెటిల్‌మెంట్‌కు తేదీ ఖరారు

**ముంబై, మార్చి 25:** స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేసేవారికి ఇప్పటి వరకు టిప్లస్‌వన్ రోజు అంటే ట్రేడ్ చేసిన మరుసటి రోజున సెటిల్‌మెంట్ జరుగుతోంది. అయితే తాజాగా సెబి నిబంధనలు మారుస్తున్నట్లు ప్రకటించింది. దాంతో టిప్లస్‌ఒతో ట్రేడ్ జరిగిన రోజే షేర్ల సెటిల్‌మెంట్ పూర్తవుతుంది. ప్రస్తుతానికి సెబి ఈ సెటిల్‌మెంట్‌పై నమూనా పరీక్షలను నిర్వహించనుంది. మార్చి 28, 2024 నుంచి బీమా వర్షన్‌ను ఆవిష్కరించ నుంది. టిప్లస్‌ఒ సెటిల్ మెంట్‌ను కేవలం 25 షేర్లు, పరిమిత బ్రోకర్లకు మాత్రమే మొదలుపెట్ట నున్నారు. తద్వారా వ్యవస్థ సామర్థ్యాన్ని పరిశీలించ నున్నారు. అన్ని షేర్లకు ఒకే రోజు సెటిల్‌మెంట్‌కు అమలు చేయడానికి ముందు ఈ 25 షేర్లపై జరిపే పరీక్షా ఫలితాలను బట్టి సమీక్ష నిర్వహించి నిర్ణయం తీసుకోనున్నారు. మూడు, ఆరు నెలల కాలంపాటు ఈ పరీక్షల ప్రగతిని సెబి పరీక్షించనుంది. అన్ని సజావుగా జరిగితే విస్తృత స్థాయిలో టిప్లస్1 అమల్లోకి వస్తుంది. బీమా వర్షన్ వినియోగదార్లతో పాటు అన్ని వర్గాలతో చర్చించిన అనంతరం పూర్తిస్థాయిలో అమలు తేదీపై సెబి ఒక నిర్ణయానికి రానుంది. టిప్లస్‌ఒ సెటిల్ మెంట్ వల్ల బ్రోకర్ల సొంత నిధులను వాడాల్సిన అవసరం పెద్దగా ఉండకపోవచ్చు. తద్వారా మొత్తం మీ వ్యాపార వ్యయాలు తగ్గుతాయి. ప్రస్తుతం ఎవరైనా క్లయింట్లు షేర్లను విక్రయిస్తే తక్షణం అందుకు సంబంధించిన మొత్తం ట్రేడింగ్ ఖాతాలో పడిపోతోంది. ఆ మొత్తంతో షేర్ల కొనుగోళ్లు చేయడానికి వీలవుతుంది. తక్షణ సెటిల్‌మెంట్ వల్ల మార్కెట్లో ద్రవ్యలభ్యత పెరుగుతుంది. గతంలో 2002 వరకు టిప్లస్5 సెటిల్‌మెంట్ విధానం అమల్లో ఉండేది. దాన్ని ఏప్రిల్ 2002లో టిప్లస్3కి సెబి మార్చింది. ఆ తర్వాత సంవత్సరమే టిప్లస్2కు సవరించింది. 2021లో టిప్లస్1ను దశలవారీగా అమలు చేయడం ప్రారంభించింది. తుది దశను జనవరి 2023కు పూర్తి చేసింది.




## మార్చిలో రూ.38వేల కోట్ల విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారతీయ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టు బడులు పెడుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనుకూల పరిణామాలు, భారత ఆర్థికవృద్ధి బలంగా ఉండడం వంటి అంశాలు వారిని ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఈ నెలలో ఇప్పటి వరకు రూ.38వేల కోట్లకుపైగా నిధులను దేశీయ ఈక్విటీల్లోపెట్టారు. అంతకుముందు జనవరిలో రూ.25,743 కోట్ల భారీ పెట్టుబడుల తర్వాత గత నెల ఫిబ్రవరిలో రూ.1,539 కోట్ల తక్కువ పెట్టు బడులు వచ్చాయి. మార్చిలో మళ్లీ ఎఫ్‌పిఐలు పెట్టు బడులు పెంచడం విశేషం. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ఈ యేడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పిఐలు రూ.13,893 కోట్లు ఈక్విటీల్లోకి, రూ.55,480 కోట్లను డెట్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేశారు. ఫిబ్రవరిలో మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకున్న ఎఫ్‌పిఐలు మార్చిలో తిరిగి కొనుగోళ్లకు సిద్ధమయ్యారు. భారత జిడిపి వృద్ధి, ఆర్‌బిఐ అంచనాలు, వచ్చే ఆర్థిక సంవత్సరం చివర్లో కీలక వడ్డీ రేట్లు 20-50 బేసిస్ పాయింట్ల మేర తగ్గవచ్చనే నిపుణుల అంచనాలతో విదేశీ ఇన్వెస్టర్లు సానుకూలంగా ఉన్నారని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్ మెంట్ రీసెర్చ్ ఇండియా మేనేజర్ రీసోర్చ్ అసోయే సియేట్ డైరెక్టర్ తెలిపారు.




## కీ చైన్‌తో పేమెంట్స్.. ఫెడరల్ బ్యాంకు నుంచి ఫ్లాష్ పే




**ముంబై, మార్చి 25:** ప్రైవేట్ రంగానికి చెందిన ఫెడరల్ బ్యాంకు ఫ్లాష్ పే పేరుతో రూపే స్మార్ట్ కీ చైన్‌ను తీసుకొచ్చింది. ఈ స్మార్ట్ కీ చైన్‌తో కాంటాక్ట్ లెస్ చెల్లింపులు చేయొచ్చు. ప్రస్తుతం క్రెడిట్/డెబిట్ కార్డుల్లో ఉన్న ట్యాప్ అండ్ పే ఫీచర్ తరహాలోనే ఇదీ పని చేస్తుంది. అంటే ఈ చిన్న కీ చైన్ మీ వెంట ఉంటే సులువుగా పేమెంట్స్ చేయొచ్చు. రూ.5వేల వరకు పిన్ ఎంటర్ చేయకుండానే కాంట్రాక్ట్ లెస్ పేమెంట్లు చేయొచ్చు. ఆపై మొత్తానికి పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. పిఓఎస్ మెషిన్ల వద్ద ఒక రోజు గరిష్టంగా రూ.లక్ష వరకు చెల్లింపు చేయొచ్చు. ఫ్లాష్ పే రూపే స్మార్ట్ కీ చైన్ ఉంటే బయటకు వెళ్లినప్పుడు క్రెడిట్, డెబిట్ కార్డు పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదని బ్యాంకు పేర్కొంది. ఎన్‌పిసిఐతో కలిసి దీన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది. ఫెడరల్ బ్యాంకు కస్టమర్లకు దీన్ని జారీచేస్తారు. సేవింగ్స్, కరెంట్ ఖాతా ఉన్నవారు నెట్ బ్యాంకింగ్‌లోకి వెళ్లి ఈ స్మార్ట్ కీ చైన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఫెడరల్ బ్యాంకు మొబైల్ యాప్, నెట్ బ్యాంకింగ్, ఐవిఆర్ కాలింగ్ ద్వారా పిన్ సెట్ చేసుకోవచ్చు. క్రెడిట్, డెబిట్ కార్డు తరహాలోనే ఏ క్షణంలోనైనా బ్లాక్ చేసుకోవచ్చు. అన్‌బ్లాక్ చేసుకోవచ్చు. ఈ స్మార్ట్ కీ చైన్ ధరను రూ.499గా బ్యాంకు నిర్ణయించింది. ఆ తర్వాత యేడాదికి 199 రూపాయల చొప్పున ఛార్జి చేస్తారు. పన్నులు అదనం.

## ఐపిఒకు రానున్న కంపెనీలు..

**ముంబై, మార్చి 25:** కరోనా కాలం నుంచి మొదలైన ఐపిఒల కోలాహలం నిరంతరాయంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగు తూనే ఉంది. దాదాపు ప్రతి నెల పదుల సంఖ్యలో కొత్త కంపెనీలు లిస్టింగ్ కోసం ఎక్చేంజీలకు వస్తూనే ఉన్నాయి. అయితే వీటిలో అధిక భాగం పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చడంతో బెట్టింగ్ వేసేవారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. ఈ వారం ప్రైమరీ మార్కెట్‌లో దాదాపు 13 కంపెనీల ఐపిఒలు సబ్‌స్క్రిప్షన్ కోసం క్యూలో ఉన్నాయి. ఈ జాబితాలో ఎస్ఆర్ఎం కాంట్రాక్టర్లు, ట్రస్ట్ ఫిన్‌టెక్, బ్లూ పెబుల్, వృద్ధి ఇంజినీరింగ్ వర్క్స్ కంపెనీలు ఉన్నాయి. దీనితో చాలా మంది రిటైల్ పెట్టుబడిదారులు బెట్టింగ్ వేసేందుకు డబ్బును సిద్ధంగా ఉంచుకున్నారు. మెయిన్‌బోర్డ్ నుంచి ఎస్ఆర్ఎం కాంట్రాక్టర్స్ కంపెనీ ఐపిఒ మార్చి 26 నుంచి మార్చి 28 వరకు తెరవబడుతోంది. దీని ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధర రూ.200-210గా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒలో 62 లక్షల షేర్ల తాజా ఇష్యూ ద్వారా రూ.130.2 కోట్లను సమీకరించాలని సంస్థ నిర్ణయించింది. ఇదే క్రమంలో ఎస్ఎంఇ విభాగంలో బ్లూ పెబుల్, ఆస్పైర్ అండ్ ఇన్నోవేటివ్ అడ్వర్టైజింగ్, ట్రస్ట్ ఫిన్‌టెక్, వృద్ధి ఇంజినీరింగ్ వర్క్స్, జికనెక్ట్ లాజిటెక్ అండ్ సప్లై చైన్ మార్చి 26న తెరవబడి మార్చి 28న ముగుస్తాయి. ఈ క్రమంలో మార్కెట్లోకి ప్రముఖ ఇన్వెస్టర్లు ఆశిష్ కచోలియా మద్దతుగల రేడియోవాలా నెట్‌వర్క్, విజయ్ కేడియా మద్దతుగల టిఎసి ఇన్ఫోసెక్ మార్చి 27న తెరవబడి ఏప్రిల్ 2 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉంటాయి. టిఎసి ఇన్ఫోసెక్ ఐపిఒ బుధవారం మార్చి 27న బిడ్డింగ్ కోసం తెరవబడుతుంది. కంపెనీ దానీ ప్రైస్ బ్యాండ్‌ని ఒక్కొక్కటి రూ.100-106గా నిర్ణయించింది. ఇదే సమయంలో రేడియోవాలా ఐపిఒ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.14.25 కోట్లను సేకరించాలని నిర్ణయించింది.




## మూడేళ్లలో 30 కొత్త కార్లు: నిస్సాన్


**ముంబై, మార్చి 25:** వచ్చే మూడేళ్లలో కొత్తగా 30 మోడళ్లను విడుదల చేయనున్నట్లు ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ సోమవారం ప్రకటనలో వెల్లడించింది. లాభదాయకతను మెరుగు పరిచేందుకు ఖర్చులను తగ్గించుకుంటూనే నిర్దేశిం చిన సమయానికి 10 లక్షల వాహనాల అమ్మకాల లక్ష్యాన్ని సాధించాలని భావిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. అలాగే గతేడాది అమ్మకాల్లో 55శాతం హైబ్రిడ్ వాహనాలే ఉండాలనే లక్ష్యాన్ని 60 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసు కుంది. భారత మార్కెట్లో ఎల క్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న పోటీని తట్టుకుని నిలబడేం దుకు ఇటీవల నిస్సాన్, హోండా మోటార్స్ కలిసి వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నా యి. ఈ భాగస్వామ్యం భారత్‌తో పాటు ఇతర దేశాల్లోఎగుమతులకు కూడా పనిచేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. రాబోయే మూడేళ్లలో నిస్సాన్ విడుదల చేయబోయే 30 కొత్త మోడళ్లలో 16 ఎలక్ట్రిక్ వాహనాలే ఉంటాయని నిస్సాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా నిస్సాన్ కొత్త ఎలక్ట్రిక్ వాహనాల ధరలను 30శాతం తగ్గించి 2023 నాటికి సాంప్రదాయ ఇంధన వాహనాల ధరల స్థాయికి తీసుకురానున్నట్లు వెల్లడించింది.




# వాణిజ్యం

## ఉద్యోగులను తొలగించనున్న ఆపిల్!

**వాషింగ్టన్, మార్చి 25:** ప్రపంచ నంబర్ వన్ కంపెనీ ఆపిల్ తయారుచేస్తున్న ఐఫోన్లు, వాచ్‌లకు ఉన్న క్రేజ్ తెలిసిందే. అలాంటి విలువైన కంపెనీలో ఉద్యోగం అంటే ఇక వేరే చెప్పనక్కర్లేదు. కానీ ఆపిల్ తన ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగుల ను తొలగిస్తోందని వార్తలొస్తున్నాయి. ఆపిల్ సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ను మూసేయాలని నిర్ణయానికి వచ్చినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మీడియా కథనాల ప్రకా రం, ఆపిల్ స్మార్ట్ వాచ్ డిస్‌ప్లే డిజైనింగ్ అండ్ డెవలపింగ్‌ప్రాజెక్టును మూసేయనుంది. దాంతో కంపెనీ ఆ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు లేఆఫ్‌లు ఇవ్వబోతుంది. కొంత కాలం క్రితమే మైక్రో ఎల్ఇడి టెక్నాలజీతో కూడిన స్క్రీన్ల తయారీ ని కంపెనీ నిలిపేసింది. మైక్రో ఎల్ఇడి టెక్నాలజీతో కూడిన స్క్రీన్లు, విజువల్స్ ఎంతో మెరుగ్గా ఉండ డంతో అందరూ 'ఆపిల్ వాచ్' కొనుగోలు చేస్తున్నా రు. అయితే డిప్‌స్లే తయారీ ఖర్చు ఎక్కువ కావడంతో ఆపిల్ తన డిస్ ప్లే ఇంజి నీరింగ్ టీంలో మార్పులు చేయనుందని తెలిసింది. ఈ నేపథ్యంలో అమెరికా, ఆసియా ఖండాల్లోని ఆపిల్ యూనిట్లలో డజన్ల కొద్దీ ఉద్యోగులను తొలగించనుంది. అయితే సరిగ్గా ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నారనే దాని పై కంపెనీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. డిస్‌ప్లే డెవలప్ మెంట్ ప్రాజెక్టును మూసేయడానికి ముందే ఉద్యో గులను ఇతర ప్రాజెక్టులు, కంపెనీల్లో తమకు వీలైన కొలువు వెతుక్కునేందుకు సంస్థ అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. కానీ అందరికీ ఆ అవకాశం ఉండదు. కాబట్టి మిగతా వారిని ఇంటికి సాగనంపేందుకు కంపెనీ సిద్ధమై నట్లు తెలిసింది. ఆపిల్ తన ప్రతిష్ఠాత్మకమైన కారు ప్రాజెక్టును ఎట్టకేలకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని ఇటీవలే కథనాలు వెలువడ్డాయి. అటానమస్ డ్రైవింగ్ సామర్థ్యం కలిగిన కారు విడుదల ప్రణాళికలను ఆపిల్ పక్కన పెట్టింది. ఈ మేరకు గత దశాబ్దకాలంగా 'టైటన్' పేరిట పనిచేస్తున్న రహస్యప్రాజెక్టుకు స్వస్తి పలికినట్లైంది. గతేడాది భారీగా లేఆఫ్స్ లు ప్రకటించిన టెక్ కంపెనీలు, 2024లో కూడా అదే పరంపర కొనసాగిస్తున్నాయి. ఈ యేడాదిలో ఇప్పటికే 50 వేల మంది ఉద్యోగులను తొలగిం చాయి. కంపెనీ పునర్వ్యవస్థీకరణ, ఖర్చుల తగ్గింపు, అప్‌డేటెడ్ టెక్నాలజీ వినియోగం, కొత్త వ్యాపారం లోకి ప్రవేశించడం వంటి కారణాలతో ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్, హెల్త్ రంగంలోని కంపెనీలు ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.